గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా

2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం

3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా

4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్

5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ

7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ

8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు

10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ

12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్

14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్

15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ

16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43

17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)

18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం

19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ

20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ

22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్

23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ

24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ

26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు

27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ

29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ

31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కరరెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు

34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు

35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు

36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)

37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976

39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్

40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500

41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ

42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటివి అని అన్న దార్శనికుడు, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వీ బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)

45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు

46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50

47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ

48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు


17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054



జయహో.. జానపదం

డప్పు, తప్పెటగుళ్ల మోతలు.. గరగలు, కావడి ఆరాధ్య నృత్యాలు.. గ్రామీణ సంస్కృతిని తెలియజెప్పే విన్యాసాలు.. బుట్టబొమ్మల తెలుగు కథాకేళి, శక్తి, భేతాళ వేషాలు ఒకటారెండా ఏకంగా 16 రకాల జానపద కళలు, 30 బృందాల నృత్య ప్రదర్శనలతో సంగీత కళాశాల ప్రాంగణం కళకళలాడింది. ఏపీ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ప్రపంచ జానపద దినోత్సవం మంగళవారం అంగరంగవైభవంగా జరిగింది.



7

- అలరించిన నృత్య ప్రదర్శనలు
- కిటకిటలాడిన సంగీత కళాశాల ప్రాంగణం
- ఇతర జిల్లాల నుంచి హాజరైన కళా బృందాలు
- వైభవంగా ప్రపంచ జానపద దినోత్సవం

ఆంధ్రజ్యోతి

అమరావతి గుంటూరు

బుధవారం 23 ఆగస్టు 2017 | 20 | 1, 2 ★



ఇక నిరంతర విద్యుత్

- పది రోజుల్లో స్కాడా అమల్లోకి
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కోతలకు చెక్
- సదరన్ డిస్కం పరిధిలో తొలిసారిగా గుంటూరులోనే
- విద్యుత్ భవన్‌లో కంట్రోల్ రూమ్

16



కంట్రోల్ రూమ్‌లో డిజిటల్ స్క్రీన్‌లు

అటకెక్కిన బయోమెట్రిక్



- సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో ఇదీ పరిస్థితి
- ఏడాది ప్రారంభం నుంచే సాంకేతిక సమస్యలు
- బోగస్ హాజరుకు మళ్లీ పునాదులు
- సంస్థ పేరుతో కాకుండా వార్డెన్ల ఖాతాల్లో నగదు
- ట్రెజరీల్లో మతలబులు...
- ఖజానాకు గండి

‘వసతిగృహాల్లో అక్రమాలను అరికట్టేందుకు అమలు చేసిన బయోమెట్రిక్ అటకెక్కింది. బయోమెట్రిక్ యంత్రాల్లో మాడ్యుల్స్ (సాఫ్ట్‌వేర్) మార్పు చేస్తున్నందున ఐదు నెలల నుంచి మాన్యువల్‌గానే హాజరు నమోదు చేస్తున్నారు. దీంతో ఆయా వసతిగృహాల సంక్షేమ అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు హాజరును నమోదు చేస్తున్నారు. ఆ ప్రకారం నిధులను స్వాహా చేస్తున్నారు. ట్రెజరీల్లో పెద్దమొత్తంలో చేతులు తడిపి తమ ఖాతాల్లో విద్యార్థుల సొమ్మును జమ చేయించుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.’

6లో..

గుంటూరులో కుండపోత

లోతట్టు ప్రాంతాలు జలమయం



16

రింగ్ రోడ్డులో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

వివాదాస్పద స్థలాల్లో వినాయక విగ్రహాలకు అనుమతి లేదు

- నేటి నుంచి ఈ - చలాన్
- అర్బన్ ఎస్పీ విజయరావు

3

రేపు ప్రైవేటు

విద్యా సంస్థల బంద్

18

వైద్య విద్యను బలోపేతం చేస్తాం

- పీజీ, యూజీ సీట్లను పెంచుతాం
- కేంద్రఆరోగ్య మంత్రి నడ్డా



8

ఆన్‌లైన్ రోగుల నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి నడ్డా

ఆవిష్కరణలు.. అభివృద్ధి సోపానాలు

● సృజనాత్మక ఆలోచనలతోనే వ్యాపారావకాశాలు
● మోదీ, చంద్రబాబు పథకాలు యువతకు వరం
● నైపుణ్యాభివృద్ధిని విద్యాసంస్థల కరికులంలో చేర్చాలి
● పీబీ సిద్ధార్థలో ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ జాతీయ సదస్సు

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్: యూజీసీ, స్క్విడ్ స్టార్టప్‌ల సౌజన్యంతో మంగళవారం నగరంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్, అభివృద్ధి సాధనకు వ్యూహాత్మక ముందడుగు' అంశంపై రెండురోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయస్థాయి సదస్సు ప్రారంభమైంది. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో డాక్టర్ వి.వల్లీకుమారి సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ లక్ష్యాలు, సన్‌రైజ్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లపై రెండు నిమిషాల సీడీని ప్రదర్శించి సభికుల్లో స్ఫూర్తిని నింపారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో కేవీ సత్యనారాయణ.. దేశాభివృద్ధి రేటు మిగిలిన ప్రపంచదేశాలతో పోలిస్తే అధికంగా ఉన్నా ఉపాధి కల్పనలో వెనుకబాటులో ఉండటం అందరూ ఆందోళన చెందాల్సిన పరిణామమంటూ చేసిన కీలకోపన్యాసం ఆలోచింపచేసింది. సిద్ధార్థ అకాడమి అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్టప్‌ల స్థాపన దిశగా ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని కోరారు. ప్రిన్సిపల్ మేకా రమేష్ మాట్లాడుతూ సెమినార్ నిర్వహించే అవకాశం తమ కళాశాలకు దక్కడం గర్వకారణమన్నారు. స్కిల్ డవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. కళాశాల డీన్, ఎంబీఏ విభాగం హెచ్‌వోడీ, సెమినార్ డైరెక్టర్ రాజేష్ సి.జంపాల సదస్సు లక్ష్యాలను వివరించారు. తొలిరోజు నిర్వహించిన టెక్నికల్ సెషన్స్‌లో హ్యాపీ మైండ్స్ సొల్యూషన్స్ స్టార్టప్ వ్యవస్థాపకుడు లీలాధరరావు, ఆల్‌కెమిస్ట్ ఫైనాన్షియల్ కన్సల్టెంట్స్ వ్యవస్థాపకుడు సీఏ బొప్పన రాజా, సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్, సాప్ మేనేజర్(జర్మనీ) మేదరమెట్ల శ్రీనివాసులు, పయోడ్‌సాఫ్ట్ కన్సల్టెంట్, పీసీఎస్ బిజినెస్ సెంటర్ వ్యవస్థాపకుడు బి.శ్రీచరణ్, 360 డిగ్రీస్ డిజిటల్ స్టూడియో సీఈవో చిట్నేని బాలకృష్ణ, ఇన్‌టీమాల్ ఇన్నోవేషన్స్ అండ్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థాపకుడు కోటగిరి విజయ్, సెంటోటెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు అంగిరేకుల సుదర్శన్‌లు వివిధ అంశాలపై ప్రసంగించారు. సంస్థల స్థాపన, నిర్వహణ, వినియోగదారులకు చేరువయ్యే క్రమంలో తమ అనుభవాలను సదస్సు ముందుంచారు. మొత్తం వివిధ కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమ వర్గాల నుంచి మొత్తం 64 మంది వివిధ అంశాలపై పత్రసమర్పణ చేశారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, పీవీపీ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ కొండపల్లి శివాజీబాబు, ప్రెస్ అండ్ మీడియా ఇన్‌చార్జి రెహమాన్, సెమినార్ కోఆర్డినేటర్లు డాక్టర్ బి.జయప్రకాష్, డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్.బి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ జె.దుర్గాప్రసాద్, పలు స్టార్టప్‌ల అధిపతులు, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ, స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్, స్క్విడ్ స్టార్టప్ ప్రతినిధులు, అధ్యాపకులు, పలు కళాశాలల అధ్యాపకులు, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. సదస్సులో భాగంగా ప్రసంగించిన వక్తలు ఇంకా ఏమన్నారంటే...



సదస్సు ప్రారంభిస్తున్న ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో డాక్టర్ వి.వల్లీకుమారి

ఐదో తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి

ఐదో తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఇప్పటికే శ్రీకారం చుట్టాం. ఎనిమిది నుంచి 12వ తరగతి విద్యార్థులకు 20 నుంచి 25 ట్రేడ్‌లలో నైపుణ్యం కల్పించి భారత ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం అందజేస్తాం. రాష్ట్రంలోని 450 కళాశాలల్లో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ సెంటర్లు నెలకొల్పాం.

- కేవీ సత్యనారాయణ, ఎండీ, సీఈవో, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

సమాజావసరాలకు తగినట్టు ఉండాలి

ఆలోచన కార్యరూపం దాల్చి స్టార్టప్‌గా మారి ప్రజలకు చేరువ కావాలంటే నాయకత్వ లక్షణాలు అవసరమవుతాయి. సాఫ్ట్ స్కిల్స్ పెంచుకుంటే ఈ దిశగా మార్పు వస్తుంది. నూటికి తొంభై స్టార్టప్స్ లక్ష్యాన్ని చేరడంలో విఫలమవడానికి కారణం ఇదే.

- డాక్టర్ వి.వల్లీకుమారి, సీఈవో, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ

విద్యార్థుల్లో సామాజిక స్పృహ

మన విద్యార్థుల్లో తెలివితేటలకు కొదవలేదు. సామాజిక స్పృహ కూడా అధికమే. కావాల్సిందల్లా పరిశ్రమలు స్థాపించడానికి, ఉపాధి సాధించడానికి అవసరమైన వాతావరణం అభివృద్ధి చేయాల్సి ఉంది.

- డాక్టర్ వేమూరు రవికుమార్, అధ్యక్షుడు, ఏపీ ఎన్ఆర్టీ, ప్రభుత్వ సలహాదారు

వైఫల్యాలు మంచిదే

కొత్త ఆవిష్కరణలు రాత్రికి రాత్రి పుట్టుకొచ్చేయవు. వైఫల్యం ఎదురైంది కదా అని నూతనంగా ఆలోచించడం మానేయకూడదు. లక్ష్యం దిశగా నిర్విరామంగా శ్రమించాలి.

- చామర్ల తిరుమలరావు, ఎలక్ట్రానిక్, ఐటీ ఏజెన్సీ, ఏపీ ప్రభుత్వసలహాదారు

కొత్త ఆవిష్కరణలు చేయాలి..

స్టార్టప్‌లు విజయవంతం కావడానికి అనుకూలమైన వాతావరణం మన వద్ద ఉంది. విదేశీ బహుళజాతి సంస్థలు మన వద్దకు రాకముందే మనం వాటి పరిష్కారం దిశగా కొత్త ఆవిష్కరణలు చేయాల్సి ఉంది.

- ప్రశాంత్ సురానా, వ్యవస్థాపకుడు, స్నాపర్ టెక్నాలజీస్ స్టార్టప్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్

స్టార్టప్‌లకు ఆర్థికలేమి అడ్డంకి కాదు

ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్‌లో తీసుకురావాల్సిన మార్పులపై చర్చించడానికి సదస్సు ఓ వేదిక అవుతుందని ఆశిస్తున్నా. ఆవిష్కరణలు విజయవంతం కావాలంటే సమర్థవంతమైన టీమ్ వర్క్, టార్గెట్‌ను ఖచ్చితంగా చేరువయ్యే మార్కెటింగ్ టెక్నిక్‌లు ప్రధాన భూమిక పోషిస్తాయి. ప్రస్తుత తరుణంలో స్టార్టప్‌లు స్థాపించడానికి ఆర్థిక లేమి అడ్డంకి కాదు.

- రాజేష్ సి.జంపాల, డైరెక్టర్, ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ నేషనల్ సెమినార్

120 ఎకరాలు జరీబు నమోదుకు నో

● జిల్లా స్థాయి కమిటీ నివేదికలు
● రైతులకు ఆర్డర్ కాపీలు

తుళ్లూరు: రాజధానిలో 125 ఎకరాలు జరీబు భూములుగా నమోదు చేసిన వాటిని జిల్లా స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికలు ఆధారంగా కలెక్టర్ పరిశీలించి వాటిని జరీబుగా ప్రకటించలేమని, మెట్టగానే పరిగణిస్తున్నామని తేల్చి చెప్పారు. వివరాల్లోకి వెళితే... లాండు పూలింగ్‌లో ప్రభుత్వం జరీబుకు, మెట్టకు వేర్వేరుగా ప్యాకేజీలు ప్రకటించింది. అప్పట్లో పరిశీలించి జరీబు వాటికి ఆ ప్యాకేజీని అమలు చేశారు. అయితే ఇంకా కొంత భూమిని జరీబుగా పరిగణించాల్సి ఉందని కొందరు రైతులు సీఆర్‌డీఏ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అప్పటి ఆర్డీవో భాస్కరనాయుడు ఆధ్వర్యంలో డివిజన్ కమిటీని నియమించి పరిశీలించారు. డివిజన్ కమిటీ పరిశీలించి వాటిని జరీబు ప్యాకేజీ కింద నమోదు చేశారు. అందులో మెట్టను కూడా జరీబుగా నమోదుచేసి కొంతమంది అమ్ముకున్నారని సీఆర్‌డీఏకి ఫిర్యాదులు అందాయి. వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళటంతో జిల్లాస్థాయి కమిటీని కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ ఫిర్యాదులపై జూలై మొదటివారంలో కమిటీ చైర్మన్ సీఆర్‌డీఏ భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు, అగ్రికల్చర్ హార్టికల్చర్, భూగర్భ జలాల అధికారులు పరిశీలించి కలెక్టర్‌కు సీల్డ్ కవర్‌లో నివేదికలు సమర్పించారు. ఆయా భూములలో 20 సంవత్సరాల క్రితం ఏయే పంటలు పండి ఉన్నాయో జిల్లా కమిటీ పరిశీలించి నివేదికలు తయారు చేసింది. వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ బోరుపాలెం, అబ్బరాజుపాలెం, రాయపూడి, కొండమరాజుపాలెం రెవెన్యూ పరిధిలోని 125 ఎకరాలను జరీబులుగా కాకుండా మెట్టగానే పరిగణిస్తున్నట్లు ఆర్డర్ కాపీలను పంపారు. మంగళవారం సీఆర్‌డీఏ డిప్యూటీ కలెక్టర్లు ఆర్డర్ కాపీలను సంబంధిత రైతులకు అందజేశారు.

అత్యాధునిక ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పనకు శ్రీకారం

● రూ.1,520కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచిన ఏడీసీ

ఆంధ్రజ్యోతి, అమరావతి: అభివృద్ధి చెందిన దేశాల్లో కానవచ్చే అత్యాధునిక మౌలిక వసతులను రాజధానిలోనూ ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ యోచనను ఆచరణలో పెట్టడంలో తొలి దశగా అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) తాజాగా పిలిచిన టెండర్లు నిలవబోతున్నాయి. అమరావతిలోని అత్యధిక ప్రాంతాలను పరస్పరం అనుసంధానించేందుకు ఉద్దేశించిన 10 ప్రాధాన్య రహదారుల పొడవునా ప్రపంచస్థాయి ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కల్పించేందుకు మొత్తం రూ.1520.28 కోట్ల అంచనా వ్యయంతో ఈ సంస్థ టెండర్లు ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఆయా రంగాల్లో పేరెన్నికగన్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఈ పనులను చేయించాలనుకుంటున్న ఏడీసీ అందుకుగాను ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో బిడ్లను కోరింది. చైనాకు చెందిన సుప్రసిద్ధ సంస్థ జీఐఐసీ ద్వారా అమరావతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాస్టర్ ప్లాన్‌ను ఏడీసీ రూపొందింపజేయగా, వివిధ మౌలిక వసతులకు సంబంధించి సమగ్రంగా ఉన్న సదరు బృహత్ ప్రణాళికకు ముఖ్యమంత్రి కొద్ది నెలల క్రితం ఆమోదముద్ర వేసిన విషయం విదితమే. ఆ మాస్టర్ ప్లాన్‌ను అనుసరించి, రాజధానిలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి పరచడంలో భాగంగా ఏడీసీ దానిని కొన్ని ప్యాకేజీలుగా విభజించి, దశలవారీగా అమలుకు ఉపక్రమించింది. తొలిగా.. పైన పేర్కొన్న టెండర్లను పిలిచింది. బిడ్ల స్వీకరణకు వచ్చే నెల 11వ తేదీ వరకూ గడువునిచ్చింది. వివరాలిలా ఉన్నాయి...

● ఈ-6, ఈ-8, ఈ-10, ఈ-12, ఈ-14, ఎన్-4, ఎన్-9, ఎన్-11, ఎన్-14, ఎన్-16 అనే 10 ప్రయారిటీ రోడ్ల వెంబడి అత్యాధునిక, స్మార్ట్ ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేసేందుకు ఈ బిడ్లను ఉద్దేశించారు. ఇందులో భాగంగా ఈ రహదారుల వెంట స్టార్మ్‌వాటర్ డ్రెయిన్లు, వాటర్‌సప్లై నెట్‌వర్క్, విద్యుత్తు మరియు ఐసీటీ వ్యవస్థల కోసం యుటిలిటీ డక్ట్‌లు, రీయూజ్ వాటర్ పైప్‌లైన్లు, వాకింగ్ మరియు సైక్లింగ్ ట్రాక్స్, అవెన్యూ ప్లాంటేషన్, స్ట్రీట్ ఫర్నిచర్ ఇత్యాది వాటి ఏర్పాటుకు సంబంధించిన డిజైన్ల రూపకల్పనతోపాటు నిర్మాణం జరపాల్సి ఉంటుంది.

● వీటిల్లోని మొదటి ప్యాకేజీలో ఈ-10 (ఐనవోలు- పెనుమాకల మధ్య), ఈ-14 (నీరుకొండ- మంగళగిరిల మధ్య), ఎన్-16 (నెక్కల్లు- దొండపాడుల మధ్య) ఉండగా, వీటికయ్యే వ్యయాన్ని రూ.435.20 కోట్లుగా పేర్కొన్నారు.

● 2వ ప్యాకేజీలో ఎన్-9 (ఉద్దండరాయునిపాలెం- నిడమర్రుల మధ్య), ఎన్-4 (నవులూరు- వెంకటపాలెం), ఎన్-14 (శాఖమూరు- అబ్బరాజుపాలెంల మధ్య) ఉండగా, వీటికి సంబంధించిన ఇన్‌ఫ్రా కల్పనకు రూ.570.80 కోట్లతో అంచనాలు రూపొందించారు.

● ఆఖరి ప్యాకేజీలోని ఈ-6 (మందడం- అనంతవరంల మధ్య), ఈ-8 (నెక్కల్లు- కృష్ణాయపాలెంల మధ్య), ఈ-12 (యర్రబాలెం- నీరుకొండ), ఎన్-11 (లింగాయపాలెం- ఐనవోలుల మధ్య) రోడ్లు ఉండగా, వీటి పనులకు రూ.514.28 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు.

సెక్రటేరియట్, హెచ్‌వోడీల భవనాలపై వర్క్‌షాప్



అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న షణ్మోహన్

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలో నిర్మించనున్న గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో సెక్రటేరియట్, హెచ్‌వోడీలకు అవసరమైన స్థలంపై వాటి ప్రతినిధులతో సీఆర్డీయే నిర్వహించిన వర్క్‌షాపులో విపులంగా చర్చించారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఇందులో 31 డిపార్ట్‌మెంట్లు, 98 హెచ్‌వోడీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని, తమ కార్యాలయాలకు ఎంతెంత విస్తీర్ణం కావాలో తెలియజేశారు. గవర్నమెంట్ కాంప్లెక్స్ మాస్టర్ ఆర్కిటెక్ట్ అయిన నార్మన్ ఫోస్టర్ ప్లస్ పార్ట్‌నర్స్, ఆ సంస్థతో కలసి పని చేస్తున్న (లోకల్ కొలాబొరేటింగ్ ఆర్కిటెక్ట్) జెనెసిస్ ప్రతినిధులు, సీఆర్డీయే అదనపు కమిషనర్ సగిలి షణ్మోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పరిపాలనా విభాగం నుంచి వివిధ శాఖలు, విభాగాలకు గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో అవసరమైన ఆఫీస్ స్పేస్‌కు సంబంధించిన వివరాలను సీఆర్డీయే ఇప్పటికే తెలుసుకుంది. ఆ సమాచారం ఆధారంగా ఆయా శాఖలవారీ అవసరాల గురించి వర్క్‌షాపులో సమగ్రంగా చర్చించారు. ఒక్కొక్కదానికి ఎన్ని ఛాంబర్స్ ఉండాలి, అవి ఎలా ఉండాలి, ఎన్ని భవనాలు అవసరమవుతాయి, అవి ఎన్ని అంతస్థుల్లో ఉండాలన్న విషయాలపై చర్చ సాగింది. మొత్తం సుమారు 30 లక్షల చదరపుటడుగుల విస్తీర్ణం ఉండేలా ఈ కార్యాలయాల భవనాల డిజైన్లను రూపొందించనున్నారు. ఈ వర్క్‌షాపులో చర్చించిన అంశాలను ప్రాతిపదికగా తీసుకుని, సచివాలయం, హెచ్‌వోడీల భవన సముదాయాల డిజైన్ ఏవిధంగా ఉండాలనే విషయంపై మాస్టర్ ఆర్కిటెక్ట్ సంస్థ ఒక అవగాహనకు వస్తుందని శ్రీధర్ తెలిపారు.

పెట్టుబడుల ఆకర్షణకు వ్యూహం

అమరావతి ఆర్థికాభ్యున్నతిపై సమావేశం

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానికి దేశ విదేశాల నుంచి పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సీఆర్డీయే, ఏపీఈడీబీ (ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి) ఉన్నతాధికారుల మధ్య మంగళవారం విస్తృతస్థాయిలో చర్చలు జరిగాయి. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్న విధంగా ఆర్థిక కార్యకలాపాలు స్వల్ప కాలంలోనే ఊపందుకుని, సంపద సృష్టి జరగాలంటే అనుసరించాల్సిన వ్యూహం, పాటించాల్సిన ప్రణాళికపై ఇందులో చర్చించారని తెలిసింది. అంతర్జాతీయస్థాయిలో అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను మరింతగా ఇనుమడింపజేస్తేనే వివిధ రంగాలకు చెందిన ప్రఖ్యాత సంస్థలు అందులో ఇబ్బడిముబ్బడిగా కొలువు తీరతాయని, అప్పుడే ఈ నగరం ప్రగతిపథంలో దూసుకుపోతుందని అభిప్రాయపడ్డారని సమాచారం. సింగపూర్ నిపుణులు సైతం పాల్గొన్న ఈ సమావేశంలో ఏపీఈడీబీ సీఈవో జాస్తి కృష్ణకిశోర్, సీఆర్డీయే ఎకనమిక్ డెవలప్‌మెంట్ విభాగపు డైరెక్టర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏడీపీకి ఇద్దరు డైరెక్టర్ల నియామకం


ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలోని 6.84 చదరపు కిలోమీటర్లలో సీడ్ క్యాపిటల్‌ను అభివృద్ధి పరచనున్న అమరావతి డెవలప్‌మెంట్ పార్ట్‌నర్ (ఏడీపీ) బోర్డులో ఇద్దరిని డైరెక్టర్లుగా నామినేట్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారంనాడు ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) సీఎండీ, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శులు డైరెక్టర్లుగా వ్యవహరిస్తారని పేర్కొంది.

ఆర్‌ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధతను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

- ఐఎంఎ డిమాండ్

తెనాలి రూరల్ : రాష్ట్రంలో ఆర్ ఎంపీ, పిఎంపీలకు చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి శాఖ అధ్యక్షుడు డాక్టర్ చందు సాంబశివుడు డిమాండ్ చేశారు. బోసు రోడ్డులోని ఐఎంఎ హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో డాక్టర్ సాంబశివుడు మా ట్లాడుతూ ఇంటర్‌లో బైపీపీ చదివి మెడికల్ ఎంట్రన్స్‌లో ఉన్న పోటీని తట్టుకుని ఎంబీబీఎస్‌లో సీటు సాధించి ఐదు ఏళ్ల కోర్సు పూర్తి ఆపై ఏడాది పాటు హౌస్ సర్జన్‌గా సేవలందిస్తే కానీ డాక్టర్‌గా గుర్తింపు రావడం లేదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. వైద్య రంగంలో రోజు రోజుకు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వైద్యం అం దిస్తుంటేనే కొన్ని సందర్భాలలలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఫిజియోథెరపిస్టులు, ఫార్మా, నర్సింగ్ కోర్సులు చేసే వారు నాలుగు ఏళ్లు విద్య నభ్యసించే వారికే వైద్యం చేసే అనుమతి లేనప్పుడు వీరికి ఏ విధంగా చట్ట బద్ధత కల్పిస్తారని ప్రశ్నించారు. ఐఎంఎ కార్యదర్శి అనీల్‌కుమార్ మాట్లాడుతూ సరైన వైద్యం అందక పోతే రోగుల ప్రాణాలకే ముప్పు వస్తుందని పేదలు, బడుగు, బలహీన వర్గాల వారే ఎక్కువ శాతం ఆర్‌ఎంపీ, పిఎంపీలను ఆశ్రయిస్తారని అన్నారు. వైద్య సేవల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు పెట్టాలని అన్నారు. ఐఎంఎ జాతీయ, రాష్ట్ర, పట్టణ శాఖలన్నింటి తరపున ఆర్‌ఎంపీ, పిఎంపీల చట్టబద్ధత విషయాన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఈఎస్‌కె ప్రసాద్, డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు..



- ● నాలుగు దశాబ్దాల కల సాకారం
- ● ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వ గుర్తింపుపై సర్వత్రా హర్షం
- ● జిల్లాలో 12 వేల మందికిపైగా లబ్ధి

నరసరావుపేట : నాలుగు దశాబ్దాల నుంచి ప్రభుత్వ గుర్తింపు కోసం ఆర్‌ఎంపీలు, పీఎంపీలు కలలు కంటున్నారు. ప్రభుత్వం వీరి కలకు సాకారం ఇచ్చింది. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం గుర్తింపు ఇస్తున్నట్టు ప్రకటించటంతో ఆయా వర్గాల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రభుత్వానికి ఆయావర్గాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స వైద్యంలో ఆర్‌ఎంపీలు, పీఎంపీలు కీలకపాత్ర పోషిస్తున్నారు. వీరికి గుర్తింపు లేకపోవటంతో ధైర్యంగా ప్రజలకు వైద్యం చేయలేకపోతున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇకనుంచి వీరు పల్లె ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు అవకాశం ఏర్పడింది. 2008, 2009 సంవ త్సరాల్లో అప్పటి ప్రభు త్వం ఆర్ ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు సర్టిఫికెట్లను జారీ చేస్తామని ప్రకటించింది. అలాగే జిల్లాలో సదరు అభ్యర్థులకు శిక్షణ తరగతులు నిర్వహిం చింది. నరసరా వుపేట, తెనాలి డివిజన్‌ల పరిధిలో 12 బ్యాచ్‌లుగా విభ జించి సుమారు మూడు వేల మందికి శిక్షణ ఇచ్చారు. మూడునెలల పాటు శిక్షణ అనంతరం వీరికి ప్రభుత్వం సర్టిఫికెట్లు జారీ చేసేందుకు పరీక్షలు నిర్వహించాల్సి వుంది. నాడు ఈ ప్రక్రియ నిలిచిపోయింది. అప్పటి నుంచి ప్రభుత్వ గుర్తింపుకోసం ఆర్‌ఎంపీలు, పీఎం పీలు పోరాటం చేస్తూనేవున్నారు. ఎట్టకేలకు ప్రభు త్వం వీరి వినతులపై సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వ పరంగా గుర్తింపు ఇస్తున్నట్టు ప్రకటించింది. వీరికి చట్ట బద్ధమైన హక్కులను ప్రభుత్వం కల్పించనున్నది. ఈ నేపథ్యంలో జిల్లాలో 12 వేల మందికి పైగా ఆర్‌ఎంపీలు, పీఎంపీలకు లబ్ధిచేకూరనున్నది. ప్రభుత్వ వైద్యశాలలో వీరికి శిక్షణ ఇచ్చి కొంత కాలం 108లో పనిచేసేలా ప్రభు త్వం చర్యలు తీసుకుంటున్నది. ఇందుకు సంబంధించిన వైద్య పుస్తకాలను కూడా ప్రభుత్వం అందజేయనున్నది. ఈ ప్రక్రియ అనంతరం ప్రభుత్వం పరీక్షల ద్వారా ఆర్‌ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు పత్రాలను జారీ చేయటంతో పాటు చట్టబద్ధమైన హక్కులను కల్పించనున్నది. ఈ ప్రక్రియ త్వరలో అమల్లోకి రానుంది.

ఆర్‌ఎంపీ, పీఎంపీలకు భద్రత కల్పిస్తుంది



ప్రభుత్వం ఆర్‌ఎంపీ, పీఎంపీలకు గుర్తింపుతో పాటు చట్టబద్ధమైన హక్కులను కల్పించనుండటం మాకు భద్రత కల్పించినట్లవుతుంది. ధైర్యంగా పల్లెల్లో వైద్యం చేయ గలుగుతాం. మెరుగైన వైద్యసేవలను ప్రజలకు అందించేందుకు అవకాశం వుంటుంది. ప్రభుత్వ నిర్ణయం ప్రజలకు మేలు చేసేదిగా వుంది.

- నారాయణం తాండవకృష్ణ, పీఎంపీ, రూపెనగుంట్ల

40 ఏళ్లుగా పోరాటం చేస్తున్నాం.



ఆర్‌ఎంపీ, పీఎంపీల సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం చట్టబద్ధమైన హక్కులను కల్పించాలని నిర్ణయం తీసుకోవటం హర్షణీయం. 40 ఏళ్లుగా హక్కుల కోసం పోరాటం చేస్తున్నాం.

- మామిడి జగన్నాథరావు, ఆర్‌ఎంపీ, సత్తెనపల్లి

ప్రభుత్వ నిర్ణయం ఆనందదాయకం



ప్రభుత్వం ఆర్‌ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధమైన హక్కులను కల్పి స్తుం డటం ఆనందంగా వుంది. గతంలో ధైర్యంగా పల్లెల్లో వైద్యం చేయలేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ప్రభుత్వ నిర్ణయంతో పల్లెల్లో వైద్యసేవలు అందించేందుకు కృషిచేస్తాం. ప్రాథమిక చికిత్సను ప్రజలకు చేరువచేసేందుకు ప్రభుత్వం నిర్ణయం దోహ దపడుతుంది. గతంలో శిక్షణ పొందాం. అయితే పరీక్షలు నిర్వహించలేదు. మళ్లీ శిక్షణ ఇచ్చి ప్రభుత్వం పరీక్షల ద్వారా గుర్తింపు ఇవ్వటం వల్ల వృత్తి నైపుణ్యత కూడా పెరుగుతుంది. దీని వల్ల మంచి వైద్యాన్ని ప్రజలకు అందించ గలుగుతాం.

- పొనుగుపాటి పూర్ణచంద్రరరావు, ఆర్‌ఎంపీ, నరసరావుపేట

ప్రజలకు మరింతగా సేవలు



ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు ప్రజలకు గ్రామాల్లో సేవలు అందించటం జరుగుతుంది. మా సేవలను గుర్తించిన ప్రభుత్వం చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని నిర్ణయం తీసుకోవటంపై సీఎం చంద్రబాబునాయుడు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ నిర్ణయం ద్వారా ప్రజలకు మరింతగా సేవలు అందిస్తాం.

- హనుమంతరావు, పీఎంపీ, సత్తెనపల్లి

మెరుగైన వైద్యసేవలందించగలం...



ఆర్‌ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధ హక్కులు కల్పించి గుర్తింపు తీసుకురావాలనే ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం. శిక్షణనిస్తే రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించగలం. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.

- ఎస్‌ఎన్.బాషా, ఆర్‌ఎంపీ, బాపట్ల

గుర్తింపునిస్తే ఎంతో మేలు



ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం గుర్తింపు నిచ్చి చట్టబద్ధత కల్పిస్తే ఎంతోమేలు చేకూరుతుంది. 45 సంవత్సరాలుగా ఆర్‌ఎంపీగా పనిచేస్తున్నా. ప్రభుత్వం చట్టబద్ధ హక్కులు కల్పించి గుర్తింపు తీసుకు రావటం వల్ల సేవలు మరింతగా విస్తరించే అవకాశం ఉంటుంది.

- షేక్ బాబూజి, ఆర్‌ఎంపీ, బాపట్ల



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 30 నుంచి నవంబర్ 3 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 21,22 తేదీలకు బుధ వారం జారీ చేస్తారు.

కాటేజీలు: అక్టోబర్ 5 నుంచి డిసెంబర్ 19 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



ఇక నిరంతర విద్యుత్

● మరో పది రోజుల్లో స్కాడా అమల్లోకి
● అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కోతలకు చెక్

గుంటూరు: కరెంట్ కోతలకు చెక్ పడనున్నది. అత్యాధునికి సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా ఎక్యుజేషన్(స్కాడా) అందుబాటులోకి రానున్నది. సదరన్ డిస్కం పరిధిలో గుంటూరు, నెల్లూరు, విజయవాడ నగరాలను ఎంపిక చేయగా తొలి సారిగా గుంటూరులోనే ఈ విధానాన్ని



స్కాడా కంట్రోల్ రూమ్

అమలు చేయనున్నారు. మరో పది రోజుల్లో నగరంలో స్కాడా అందుబాటులోకి రానున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. నగరంలో నిరంతర విద్యుత్ సరఫరాకు రంగం సిద్ధమైంది. సాంకేతిక లోపాలతో ఒక లైన్‌లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినా వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగేలా స్కాడాను రూపొందించారు. ఇప్పటి వరకు విద్యుత్ సరఫరా లోపా లతో పడుతున్న ఇబ్బందులకు స్కాడా అమలుతో చెక్ పడనున్నది. ప్రస్తుతం ఈ విధానం దాదాపు పూర్తి అయిందని ప్రయోగాత్మకంగా పరిశీలన జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరిజ్ఞానాన్ని అనుసరించి నగరంలోని అన్ని టాన్స్‌ఫార్మర్లకు మోడెమ్‌లను ఏర్పా టు చేశారు. ఆయా ఫీడర్ల నుంచి డేటా పొన్నూరు రోడ్డులోని విద్యు త్ భవన్‌లో ఏర్పాటు చేసిన స్కాడా కంట్రోల్ రూమ్‌కు అనుసం ధానం చేశారు. కంట్రోల్ రూమ్‌లో అతి పెద్ద డిజిటల్ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పోల్స్‌కు అత్యాధునిక మెకా నిజమ్‌ను ఏర్పాటు చేశారు. ఆయా లైన్‌లలో విద్యుత్ వోల్టేజ్ ఎంత ఉన్నది, విద్యుత్ సరఫరా ఉందా?, లేదా? అనే సమాచారం కంట్రోల్ రూమ్‌కు చేరుతుంది.

సమాచారం అంతా ఆన్‌లైన్‌లోనే....

నగరంలోని విద్యుత్ పరమైన సమాచారం అంతా ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయనున్నారు. నగరంలోని విద్యుత్ సరఫరా పరిస్థితిని నేరుగా సీఎం చంద్రబాబు కూడా వీక్షించేలా ఆన్‌లైన్‌కు అనుసంధానం చేశారు. సదరన్ డిస్కం కేంద్ర కార్యాలయంలో తిరుపతిలో కూడా పరిస్థితిని తెలుసుకునే అవకాశం ఉంది. కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం విద్యుత్ సరఫరా పరిస్థితిని అధికారులు పర్యవేక్షించనున్నారు.


నల్లచెరువు రోడ్డులో నిలిచిపోయిన వర్షపు నీరు


కంకరగుంట ఆర్‌యూబీలో నిలిచిన వర్షపు నీరు


నగరంలో కురుస్తున్న వర్షం

గుంటూరులో కుండపోత

నగరంలో మంగళవారం కుండపోతగా వర్షం కురిసింది. ఈ వర్షంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. నల్లచెరువు, కంకరగుంట, పండరీపురం, కలెక్టరేట్ రోడ్డు, కృష్ణనగర్, పండరీపురం తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవడం అందుకు నిదర్శనం. దీంతో మురుగు నీరు వర్షపు నీటితో కలిసి రోడ్లపైకి చేరింది. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఆంధ్రజ్యోతి-గుంటూరు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు : మన్నవ

ఆంధ్రజ్యోతి, గుంటూరు : అదనంగా కమీషన్ వసూలు చేసినా, మచ్చుకాయలు తీసినా వారిపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు మిర్చియార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన యార్డు కార్యాలయంలో కమీషన్ ఏజెంట్లు, కార్మిక సంఘ నాయకులతో సమావేశమయ్యారు. అధికంగా కమీషన్ వసూలు, మచ్చుకాయలు నియంత్రణ, కాటాల విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారిని వదిలేద న్నారు. కొంత మంది యార్డులో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని హెచ్చ రించారు. మచ్చుకాయల విషయంలో కార్మిక సంఘనా యకులు, కమీషన్ వ్యాపారులతో ఒడంబడిక చేసుకున్నామన్నారు. మచ్చుకాయల ఒప్పందాన్ని ఉల్లంఘించి కొంత మంది మచ్చు కాయలు తీసకెళ్లున్నారని వారిపై క్రిమినల్ కేసులు పెడతామ న్నారు. వారం రోజుల్లో యార్డులో తూనికలు- కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో కమీషన్ అసోసియేషన్ ప్రతినిధి సాంబిరెడ్డి, కార్మికసంఘ నాయకుడు శ్రీనివాసరెడ్డి, యార్డు కార్యదర్శి యం. దివాకర్, కమీషన్ వ్యాపారుల ప్రతినిధులు, కార్మిక సంఘ నాయకులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న యార్డు చైర్మన్ మన్నవ

ఆరో రోజూ అగ్రి కౌన్సెలింగ్

తాడికొండ : ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లాం ఫాం నందు బీఎస్సీ (ఆనర్స్) వ్యవసాయం, బీఎస్సీ (ఆనర్స్) హార్టికల్చర్, బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ), బీవీఎస్‌సీ, బీఎఫ్ఎస్‌సీ కోర్సులకు మంగళవారం కౌన్సెలింగ్ జరిగింది. బీసీసీ, బీసీడీ, బీసీఈ కేటగిరిలలో ఫార్మర్, నాన్ ఫార్మర్ కోటాలో అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, వెంకటరామన్నగూడెం, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం తిరుపతి వారు సంయుక్తంగా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ శివశంకర్ తెలిపారు.

చలపతిలో అవగాహన సదస్సు

తాడికొండ : ఎమర్జింగ్ టెక్నాలజీకి చెందిన బ్లాక్‌చైన్ టెక్నాలజీ అనేది చాలా అభివృద్ధి చెందుతుందని అల్కోస్ ఇన్నోవేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసరాజు తెలిపారు. మంగళవారం లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో బ్లాక్‌చైన్ టెక్నాలజీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐబీఎం, ఒరాకిల్ మొదలైన ప్రముఖ సంస్థలన్నీ బ్లాక్‌చైన్ టెక్నాలజీపై ఆధారపడుతుందని చెప్పారు. బ్లాక్‌చైన్ నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. విదేశాలలో కూడా మంచి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.పండరీనాథ్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాసరాజుకు జ్ఞాపికను బహూకరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

ఘనంగా రాయపాటి రంగారావు జన్మదిన వేడుకలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు : రాయపాటి రంగారావు రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టీడీపీ జిల్లా నేతలు ఆకాంక్షించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు రాయపాటి సాంబశివరావు కుమారుడు, టీడీపీ నేత రాయపాటి రంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ హిదాయత్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ వజీర్, కార్యాలయ సమన్వయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య, నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, సుఖవాసి శ్రీనివాసరావు, కనపర్తి శ్రీనివాసరావు, యర్రగోపు నాగేశ్వరరావు, నాయుడు ఓంకార్, మద్దిరాల మ్యాని, కొమ్మినేని రామచంద్రరావు, కసుకుర్తి హనుమంతరావు, బొబ్బిలి రామారావు, మన్నవ కోటేశ్వరరావు, బోతల సాయి, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పోతురాజు ఉమాదేవి, గేనుగుంట రాణి, పల్లపనేని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


జన్మదినం సందర్భంగా కారంపూడిలో రాయపాటి రంగబాబును సత్కరిస్తున్న కార్యకర్తలు

అధిష్ఠానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం

కారంపూడి: ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, అధిష్ఠానం ఆదేశిస్తే 2019లో జరిగే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని నర్సరావుపేట పార్లమెంట్ సభ్యుడు రాయపాటి సాంబశివరావు తనయుడు రంగబాబు వెల్లడించారు. తన 49వ జన్మదినం సందర్భంగా మంగళవారం కారంపూడిలోని పార్టీ కార్యాలయం, దివ్యసాయి పబ్లిక్ స్కూల్, వికలాంగుల పాఠశాలలో ఆయన కేక్ కట్ చేసి విద్యార్థులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు చప్పిడి రాము, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వున్నం లక్ష్మీనారాయణ, ఎంపీపీ రామావత్ నాగుల్‌నాయక్, జడ్పీటీసీ వలపా బాలస్వామి, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, మండల మాజీ అధ్యక్షుడు బొల్నేడి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చొప్పవరపు రత్తయ్య, ప్రధాన కార్యదర్శి వల్లెపు శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షుడు బొల్నేడి మల్లికార్జునరావు, ఉప ఎంపీపీ చావా వీరాంజనేయులు, సర్పంచ్ కాల్వ రత్తయ్య, తెలుగు యువత నాయకులు గోళ్ల సురేష్ యాదవ్, కోదాటి బాలయ్య, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముక్కపాటి లింగయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ మోదింసా, దివ్యసాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కొర్రపాటి ప్రసాద్, కాపు సంఘ నేత జక్కా వీరయ్య, జక్కా నరసింహారావు, మాజీ ఎంపీపీ జాస్తి గంగారావు తదితరులు పాల్గొన్నారు.



జన్మదినం సందర్భంగా గుంటూరులో కేక్ కట్ చేస్తున్న రాయపాటి రంగారావు

వివాదాస్పద స్థలాల్లో విగ్రహాలకు అనుమతి లేదు



బలవంతంగా చవితి విగ్రహాల ఏర్పాటుకి చందాలు వసూలు చేస్తే చర్యలు

విగ్రహాల వద్ద రాజకీయ ప్రసంగాలు, జెండాలు ఏర్పాటు చేయరాదు

అర్బన్ ఎస్పీ విజయరావు

గుంటూరు: వివాదాస్పద స్థలాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో, ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రదేశాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయరాదని అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయరావు తెలిపారు. మంగళవారం పోలీసు కార్యాలయంలో అర్బన్ పరిధిలో చవితి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించే ప్రదేశం వివరాలతో అనుమతి కోసం స్థానిక పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్‌నంబర్లు స్టేషన్‌లో అందించాలన్నారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, న్యాయస్థానాలకు 100 మీటర్ల పరిధిలో విగ్రహాలు ఏర్పాటు చేయరాదన్నారు. కమిటీ నిర్వాహకులు విగ్రహం ఎన్నిరోజులు కార్యక్రమాలు నిర్వహించాలనేది ముందుగా పోలీసులకు తెలియజేయాలనారు. 15 అడుగులకు మించితే ఆర్‌అండ్‌బీ నుంచి అనుమతి తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. మున్సిపల్, ట్రాన్స్‌కో అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నాకే విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని చందాలు వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మండపాల వద్ద మద్యం, జూదం, రికార్డింగ్ డ్యాన్సులు వివిధ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నా రు. రాజకీయ నాయకుల ఫొటోలు, జెండాలు, ప్రసంగాలు నినాదాలు చేయకుండా నిర్వాహకులు తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జన మార్గం, ప్రదేశం, తేదీ, సమయం, వాహనం తదితర వివరాలను ముందుగా పోలీసులకు అందజేయాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే డయల్ 100కు గాని కంట్రోల్‌రూమ్ 9491067826కాని, వాట్సాప్ 8333981178కు చెప్పాలన్నారు.

నేటి నుంచి అర్బన్‌లో ఈ - చలాన్

అర్బన్ జిల్లా పరిధిలో బుధవారం నుంచి ఈ - చలాన్‌ను ప్రారంభిస్తున్నట్లు అర్బన్ ఎస్పీ విజయరావు తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇక నుంచి అర్బన్ పరిధిలో జరిమానాలకు రశీదు పుస్తకాలు వాడరాదన్నారు.

బ్రాడీపేట నాలుగోలేన్‌లో సెంటర్ పార్కింగ్ ఎత్తివేత

బ్రాడీపేట నాలుగోలేన్‌లో సెంటర్ పార్కింగ్‌కు ఎత్తివేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. సెంటర్ పార్కింగ్ వల్ల తమకు ఇబ్బందిగా ఉందంటూ వ్యాపారులు అర్బన్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని అర్బన్ ఎస్పీ ట్రాఫిక్ డీఎస్పీ పాపారావును ఆదేశించారు. దీంతో మంగళవారం ట్రాఫిక్ డీఎస్పీ ఈ ప్రాంతాన్ని పరిశీలించి సెంటర్ పార్కింగ్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు. బ్రాడీపేట 4/1 నుంచి 14వ రోడ్డు వరకు ద్విచక్ర వాహనాలను ఆయా షాపుల ముందు పార్కింగ్ చేయాలన్నారు. 4వ లైనులో కార్లను ఎట్టి పరిస్థితుల్లో పార్కింగ్ చేయరాదని, 5వ లైనులో జైలు ప్రహరీ వద్ద పార్కింగ్ చేసుకోవాలన్నారు. కొద్ది రోజులు 4వ లైనులో ట్రాఫిక్‌ను పరిశీలించాక పరిష్కారానికి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. అవసరం అయితే రోజుకు ఒక వైపు పార్కింగ్ విధానాన్ని ప్రవేశపెడతామని డీఎస్పీ పాపారావు స్పష్టం చేశారు

పెనుమాక హత్యకేసులో నిందితుల అరెస్టు



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ రామాంజనేయులు

తాడేపల్లి: ఇటీవల తాడేపల్లి మండలం పెనుమాకలో జరిగిన మూగ వ్యక్తి బుల్లా రవి (35) హత్య కేసుకు సంబంధించి మిస్టరీ వీడింది. నిందితులైన హతుని భార్య, ఆమె ప్రియుడిని అరెస్టు చేసినట్లు మంగళగిరి డీఎస్పీ గోగినేని రామాంజనేయులు వెల్లడించారు. మంగళవారం తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ కృష్ణాయపాలెంకి చెందిన మృతుడు రవి భార్య రాణికి, తాడేపల్లి మండలం పెనుమాకకు చెందిన కిరణ్ అనే యువకుడికి మధ్య కొంతకాలంగా వివాహేతర సంబంధం నడుస్తుందని, ఈ నేపథ్యంలో రాణి ఎలాగైనా తన భర్తను వదిలించుకోవాలన్న ఆలోచనతో ప్రియుడు కిరణ్‌తో కలిసి పక్కాగా ప్లాన్ చేసినట్లు తెలిపారు. ఈ నెల 14న ఉదయం రాణి, రవి ఇద్దరూ పెనుమాకలోని పొలాలకు వెళ్లి పనిచేస్తున్నారని, అదే సమయంలో రాణి ప్రియుడు కిరణ్ అక్కడకు వచ్చి రవితో ఘర్షణ పడ్డాడని, రాణి, కిరణ్‌లు ఇద్దరూ రాయితో రవిని కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు డీఎస్పీ తెలిపారు. రాణి ఏమి తెలియనట్లు కృష్ణాయపాలెం వెళ్లి తన భర్తను హత్య చేశారంటూ కట్టుకథ అల్లిందని, పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి విషయాన్ని విచారించగా రాణి, కిరణ్‌ల మధ్య ఉన్న సంబంధం వెలుగు చూసినట్లు తెలిపారు. మంగళవారం రాణి, కిరణ్‌లను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ మధుసూదనరావు, ఎస్ఐ ప్రతాప్ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి..

ఇద్దరు విద్యార్థుల దుర్మరణం





మృతిచెందిన ఆదినారాయణ, అనిల్



మృతదేహాలను పరిశీలిస్తున్న సీఐ కోటేశ్వరరావు

అచ్చంపేట: ద్విచక్రవాహనం అదుపు తప్పి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇద్దరు దుర్మరణం చెందారు. మంగళవారం జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన మల్లాబత్తిన జీవరత్నం కుమారుడు అనిల్(16), బెల్లంకొండ మండలం యమ్మాజీగూడెంకు చెందిన మంద రంగారావు కుమారుడు ఆదినారాయణ(16) అచ్చంపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎంపీసీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఆదినారాయణ శెలవుపై ఇంటికి వెళ్లాడు. ఇంటివద్ద ఉన్న గ్లామర్ ద్విచక్రవాహనాన్ని తీసుకొని సరదాగా అచ్చంపేటలోని రెసిడెన్షియల్ పాఠశాలకు వచ్చాడు. వాహనంపై అనిల్‌ను కూడా ఎక్కించుకొని అచ్చంపేట నుంచి ఎమ్మాజీగూడెం వెళ్లేందుకు బయలుదేరారు. అచ్చంపేట, వేల్పూరు మధ్యగల ఈదుల వద్ద గల మలుపులో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గుంటలలో పడిపోయారు. తల, శరీరంపై తీవ్రగాయాలై సంఘటన స్థలంలోనే ఇద్దరూ మృతి చెందారు. సత్తెనపల్లి సీఐ బి కోటేశ్వరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నుంచి సమాచారం సేకరించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నంద్యాలలో విధులు నిర్వహిస్తూ..

ఏఆర్ కానిస్టేబుల్ మృతి



వినుకొండ: విధులు నిర్వహిస్తూ ఏఆర్ కానిస్టేబుల్ మృతి చెందాడు. వినుకొండకు చెందిన ముద్దపాటి ఉమామహేశ్వరరావు (35) గుంటూరులో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఎన్నికల విధుల నిమిత్తం నంద్యాలకు వెళ్లాడు. మంగళవారం విధి నిర్వాహణలో ఉండగా గుండెపోటుకు గురయ్యాడు. సహచరులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మంగళవారం సాయంత్రం మృతదేహాన్ని స్వగ్రామమైన వినుకొండకు తరలించారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

గుంటూరు(సంగడిగుంట): మండలం పొత్తూరు వద్ద మంగళవారం రాత్రి పడిన పిడుగు ప్రమాదానికి ఎద్దు మృతి చెందింది. తాడికొండ సాంబయ్య అనే రైతు పొలం దున్నుతుండగా ఒక ఎద్దుపై పిడుగుపడింది. ఎద్దు అక్కడికక్కడే మృతి చెందగా సాంబయ్యతో మరో ఎద్దు స్పృహ కోల్పోయింది. కొద్దిసేపటికి అతడు స్పృహలోకి వచ్చి చూడగా ఎద్దు మృతి చెంది ఉంది.

విశ్రాంత ఏఈపై హత్యాయత్నం



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగిరెడ్డి

మంగళగిరి టౌన్: పట్టపగలు అందరూ చూస్తుండగా నడిరోడ్డుపై ఓ వ్యక్తిని కత్తితో పొడిచి హతమార్చేందుకు ప్రయత్నించిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. మంగళగిరి పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఈ ఘటన జరగడం ఆందోళన కలిగించింది. అర్బన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విజయవాడకు చెందిన వణుకూరి నాగిరెడ్డి నీటి పారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజనీరుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ పలువురికి అప్పులు ఇచ్చాడు. బాకీదారులు ఇచ్చిన ప్రామిసరీ నోట్లపై కోర్టులో పలు కేసులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కోర్టు వాయిదాకు వచ్చిన నాగిరెడ్డి తిరిగి విజయవాడ వెళ్లేందుకు మంగళగిరి బస్టాండు వద్ద వేచివున్నాడు. ఇదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఓ గుర్తుతెలియని వ్యక్తి హఠాత్తుగా తన వద్ద వున్న కత్తితో నాగిరెడ్డి మెడపై పొడిచి అక్కడి నుంచి పరారయ్యాడు. గాయపడిన నాగిరెడ్డి కుప్పకూలిపోగా... పట్టణ పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని చినకాకాని ఎన్నారై ఆసుపత్రికి చికిత్స నిమిత్తమై తరలించారు. బాకీదారులతో వచ్చిన వివాదమే ఈ ఘటనకు దారితీసి ఉండవచ్చని భావిస్తున్నారు. నాగిరెడ్డికి ప్రాణాపాయం తప్పిందని ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్త అత్తమామలపై హత్యాయత్నం, వేధింపుల కేసు

గుంటూరు: అదిక కట్నం కోసం వేధిస్తున్న భర్త, అత్తమామలు, అతడి మేనమామలపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు అరండల్‌పేట పోలీసులు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కాండ్ర వెంకట శిరీషకు అరండల్‌పేట 1/4కు చెందిన మహేంద్రనాథ్‌తో 2006లో వివాహం జరిగింది. వివాహం అయినప్పటి నుంచి అధిక కట్నం కోసం అత్తింటి వారు వేధిస్తున్నారు. ఈ క్రమంలో సుమారు 20 రోజుల క్రితం కట్నం విషయంలో మరోసారి గొడవ జరిగింది. ఈ క్రమంలో బాధితురాలి ఫిర్యాదు మేరకు మామ నరసింహారావు, శిరీష గొంతుపై కాలేసి తొక్కాడు. ఆయనకు భార్య వెంకటరత్నం, భర్త మహేంద్రనాథ్, అత్త వెంకటరత్నం, భర్త మేనమామ దేవరవు వెంకటేశ్వర్లపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెంకట్రామ కాలనీలో 12 సవర్ల ఆభరణాల చోరీ

స్థానిక నగరంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకట్రామనగర్ కాలనీలో చోరీ జరిగింది. వెంకట్రామ కాలనీ 3/2లో ప్రభుత్వ ఉద్యోగి పాశం పూర్ణచంద్రరావు ఇంట్లో కుటుంబంతో ఇంట్లోని ఓ గదిలో నిద్రపోయారు. ఈ క్రమంలో దొంగలు కిటికీలో నుంచి కర్రసాయంతో తలుపు తెరిచి లోపలికి ప్రవేశించారు. మరో బెడ్‌రూమ్‌లో షెల్ఫ్‌లో ఉన్న 12 సవర్ల బంగారు ఆభరణాలను అపహరించుకుపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక కిడ్నాప్

- మాయ మాటలు చెప్పి తీసుకెళ్లిన పోకిరి
- పోలీసుల నిర్లక్ష్యం ...దర్యాప్తులో జాప్యం
- నిందితుడికి ఓ సీఐ మద్దతు
- కుమార్తెకు ప్రాణభయం ఉందని తల్లిదండ్రుల ఆందోళన

(ఆంధ్రజ్యోతి -గుంటూరు) పదెనిమిదేళ్ల కూడా నిండని బాలికను 25 ఏళ్లకు పైబడిన ఓ పోకిరి మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసిన ఉదంతం తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలిలా ఉన్నాయి. పొన్నెకల్లు గ్రామానికి చెందిన ఓ బాలిక ఇంటర్ పూర్తి చేసుకొని ఇటీవలే డిగ్రీలో చేరింది. గ్రామ సమీపంలోని లాంలో గల ఓ ప్రైవేట్ కళాశాలకు ప్రతి రోజు ఇంటి వద్ద నుంచి వెళ్లి వస్తుంటుంది. అదే గ్రామానికి చెందిన గోపీకృష్ణ అనే పోకిరి కొద్ది రోజులుగా ఆ బాలిక వెంటపడి వేధిస్తున్నాడు. ఇంట్లో తల్లిదండ్రులకు ఆ బాలిక ఈ విషయాన్ని చెప్పగా అతడిని మందలించారు. అయితే ఈ నెల 15న కళాశాలకు వెళ్లిన బాలిక తిరిగి రాకపోవటంతో తల్లిదండ్రులు కలవరపాటుకు గురయ్యారు. అన్నిచోట్ల వెతికినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. కళాశాల నుంచి వస్తున్న ఆ బాలికను గోపీకృష్ణ దారికాచి బలవంతంగా ఆటోలో తీసుకు వెళ్లిన విషయం అదే గ్రామానికి చెందిన మరో యువకుడికి ఫోన్‌లో తెలపటంతో అతడి ద్వారా విషయం కుటుంబీకులకు తెలిసింది. వెంటనే తాడికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ సిబ్బంది స్పందించకుండా సర్వర్ పని చేయటం లేదు.... రేపు రండి.. కేసు కడతాం అని పంపేశారు. మరుసటి రోజు బాలిక కుటుంబీకులు అర్బన్ ఎస్పీ దగ్గరకు వెళ్లి ఫిర్యాదు చేశారు. అప్పుడుగాని తాడికొండ పోలీసుల్లో కదలిక వచ్చింది. అప్పటికప్పుడు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే పోకిరి కుటుంబంతో సన్నిహితంగా ఉండే ఓ సీఐ ఒత్తిడి కారణంగానే దర్యాప్తు నత్తనడకన నడుస్తున్నదని కుటుంబీకులు వాపోతున్నారు. ఇప్పటికైనా దర్యాప్తు వేగవంతం చేసి తమ కుమార్తె ప్రాణాలు కాపాడాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోకిరి తన కుటుంబీకులతో ఇప్పటికీ వేరే ఫోన్లలో సంభాషిస్తున్నాడని, పోలీసులు నిజాయితీగా వ్యవహరిస్తే ఆచూకీ వెంటనే లభిస్తుందని భావిస్తున్నారు.

కాజా టోల్‌గేట్ వద్ద 'ఫేస్‌వాష్'

మంగళగిరి రూరల్ : మండలంలోని కాజ టోల్‌ప్లాజా వద్ద మంగళవారం తెల్లవారుజామున 2 గంటల నుంచి 3 గంటల సమయంలో మంగళగిరి రూరల్ పోలీసులు ఫేస్‌వాష్ కార్యక్రమం చేపట్టారు. దూర ప్రాంతాల నుంచి ప్రయాణం సాగించే డ్రైవర్లు అలసిపోయి ఉంటారని, ప్రతి గంటకు ఒకసారి డ్రైవర్ ముఖం కడుక్కుంటే నిద్రమత్తు నుంచి బయటపడవచ్చని రూరల్ ఎస్సైలు కె.వాసు, నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలతోపాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

● మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి ● కార్పొరేషన్ రుణ లబ్ధిదారులకు చెక్కుల అందజేత

మంగళగిరి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో యాభై శాతం రాయితీపై ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేస్తోందని మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. 2016-17 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంగళవారం చెక్కులు అందజేశారు. నలుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.రెండు లక్షల చొప్పున రుణాలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ రుణాలను సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా వ్యాపార యూనిట్లు పెట్టాలని, సకాలంలో వాయిదాలు చెల్లించి బ్యాంకులకు సహకరించాలని కోరారు. మున్సిపల్ కమిషనరు ఎన్‌వీ నాగేశ్వరరావు మాట్లాడుతూ రుణాలు పొందిన వారు కచ్చితంగా వ్యాపారం ప్రారంభించాలని, ప్రభుత్వం జియో ట్యాగింగ్ ద్వారా థర్డ్ పార్టీ వెరిఫికేషన్ చేస్తుందని, వ్యాపారం లేదని తేలితే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, డీఈ పంచుమర్తి ఏడుకొండలు, చైతన్య గోదావరి బ్యాంకు చీఫ్ మేనేజరు శివప్రసాద్, కౌన్సిలర్లు రంగిశెట్టి నరేంద్ర, వీసం జవహర్‌లాల్, మేరుగ మల్లి వెంకట రమణ, మున్సిపల్ సిబ్బంది విజయలక్ష్మి, మధుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న చైర్మన్ చిరంజీవి, అధికారులు

విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెక్కుల అందజేత



చెక్కులు అందుకుంటున్న బాధిత కుటుంబాలు

తాడేపల్లి టౌన్: పశ్చిమ గోదావరి జిల్లా జీలుగుమిల్లిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ కె.రవికిరణ్‌లు ప్రమాదవశాత్తూ ఈ ఏడాది జూన్ 5న విద్యుత్ షాక్‌తో మృతిచెందారు. ఇదే ప్రమాదంలో ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థి టి.వీర్రాజు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబులు ప్రభుత్వపరంగా స్పందించి చనిపోయిన విద్యార్థి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, చికిత్స పొందుతున్న విద్యార్థికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సదరు కుటుంబాల వారికి మంగళవారం ఏపీ గిరిజన సంక్షేమ గురుకులం ప్రధాన కార్యాలయం తాడేపల్లిలో ఏపీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ కె.నరహరిప్రసాద్, సంస్థ కార్యదర్శి దేవర వాసు చేతుల మీదుగా చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కమిషనర్, దాతలు

మంగళగిరి టౌన్: సీపీఐ నేత కోలా వీరాంజనేయులు సహాయ సహకారాలతో ఇందిరానగర్ మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉచితంగా నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎన్‌వీ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, కౌన్సిలర్లు నల్లగొర్ల శ్రీనివాసరావు, ఉయ్యాల సత్యనారాయణ, సీపీఐ నేత చిన్ని తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో సీఐటీయూ 'కార్మికుల సర్వే'



ఆత్మకూరులో కార్మికుల సర్వే నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

మంగళగిరి రూరల్ : మండలంలోని ఆత్మకూరులో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల నివాస ప్రాంతాలు, వృత్తి ప్రదేశాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు, మట్టి పని, హోటల్, గీత కార్మికులు, శ్రీకాకుళం నుంచి వలస వచ్చిన మహిళా కార్మికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేశ్వరరావు, డివిజన్ కమిటీ సభ్యులు మండల ప్రసాద్, జ్యోతిబస్సు తదితరులు పాల్గొన్నారు.

కాలువలు పరిశీలించిన స్థానిక నేతలు

మంగళగిరి రూరల్: ఎర్రబాలెం అంబటినగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగును, కాలువల పరిస్థితిని స్థానిక నేతలు మంగళవారం పరిశీలించారు. మురుగు సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని స్థానికులు చెప్పడంతో టీడీపీ నేతలు ఆకుల ఉమామహేశ్వరరావు, శివనాగేశ్వరరావు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.

సోషల్ ఆడిట్‌పై అభ్యంతరాలు

● రూ.76 రికవరీకి సిఫార్సు చేస్తామన్న అధికారులు ● ఆదేశాల ప్రకారమే చేశామన్న కార్యదర్శులు

తాడేపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన సోషల్ ఆడిట్ హియరింగ్ కార్యక్రమంలో అధికారులు పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. గ్రామాల్లో నాడెప్, వర్మీ కంపోస్టు, బయోగ్యాస్ పొయ్యిల ఏర్పాట్లకు సంబంధించి సోషల్ ఆడిట్ అధికారులు అభ్యంతరాలు లేవనెత్తారు. నిర్దేశించిన విధంగా పొయ్యిల పొడవు, వైశాల్యం లేవని, నిర్దేశిత కొలతల్లో లేవని, మరికొన్ని చోట్ల చెప్పిన చోటులో ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. రూ.72 వేలు రికవరీ చేయాల్సి ఉంటుందని, ఉన్నతాధికారులకు తెలియజేసి వారి ఆదేశానుసారం తదుపరి చర్యలు ఉంటాయన్నారు. సమావేశంలో గ్రామ కార్యదర్శులు, గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వం లక్ష్యాలు నిర్దేశించిందని, దీంతో కొన్నిచోట్ల అక్కడ పరిస్థితులకు అనుగుణంగా బయోగ్యాస్ పొయ్యిలు ఏర్పాటు చేశామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే చేశామని, పొడవు వెడల్పు చాల్లేదంటూ అభ్యంతరాలు వ్యక్తం చేయడం సరికాదని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి, ఎంపీపీ కత్తిక రాజ్యలక్ష్మి, ఈవోఆర్డీ కోయ శ్రీనివాస్, ఏపీడీవో రామారావు, కృష్ణప్రసాద్, సురేఖ, గుండిమెడ ఎంపీటీసీ కృష్ణమూర్తి, గ్రామ కార్యదర్శులు, ఎన్నార్జీఏస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అమిత్‌షాకు ఘన స్వాగతం పలకాలి

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి రామకృష్ణారెడ్డి

మంగళగిరి రూరల్ : ఈ నెల 28వ తేదీ నుంచి 3 రోజుల రాష్ట్ర పర్యటనకు విచ్చేస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి రామకృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని ఎర్రబాలెంలో మంగళవారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామకృష్ణారెడ్డి, మేడికుర్తి హరిబాబు మాట్లాడుతూ మంగళగిరి మండలం నుంచి 200 బైక్‌లతో ర్యాలీగా గన్నవరం వెళ్లి పార్టీ జాతీయ అధ్యక్షుడికి స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అమిత్‌షా 28వ తేదీ సాయంత్రం 3 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఓబీసీ సదస్సులో పాల్గొంటారని 29, 30 తేదీల్లో బీజేపీ వివిధ మోర్చాల కమిటీలతోనూ, రాష్ట్రంలోని విద్యావేత్తలతో సమావేశమౌతారని చెప్పారు. ఓబీసీ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుర్రె సుబ్బారెడ్డి, ఎస్‌సీఐ సభ్యులు, బీజేపీ నాయకులు కంకణాల శివ, మండల ప్రధాన కార్యదర్శి ఆలా సాంబయ్య, పి.పూర్ణచంద్రరావు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న అంబటి రామకృష్ణారెడ్డి

ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

మంగళగిరి రూరల్/మంగళగిరి : మండలంలోని ఆత్మకూరు గణపతినగర్‌లో రాజ్యసభ సభ్యుడు, పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. విద్యార్థులకు భోజన ప్లేట్లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. తాయి సుధీర్‌కుమార్, గని, ఇమ్రాన్, అబ్దుల్, మిరియాల త్రినాథ నాయుడు, తాయి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. వల్లంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యాన పాతమంగళగిరి శ్రీకృష్ణ చైతన్య వృద్ధాశ్రమంలో రామకృష్ణ నాయుడు జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.



విద్యార్థులకు ప్లేట్లు, పుస్తకాల పంపిణీ

సినిమా గైడ్

ఊర్వశి	ఆనందో బ్రహ్మ
గోపాలకృష్ణ	ఫిదా
వెంకటేశ్వర	నేనే రాజు.. నేనే మంత్రి
విజయ	జయజానకీ నాయక

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

ఫోన్ నెంబర్ : 9985411231

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

ఎమ్మెల్యే ఆర్కే	- 9866661247
మునిసిపల్ చైర్మన్ (గంజి చిరంజీవి)	- 9848098020
ఎంపీ (జయదేవ్)	- 9000666967
మునిసిపల్ కమిషనర్	- 9849905836
మంగళగిరి తహసీల్దార్	- 9949098614
మునిసిపల్ ఇంజనీరు	- 9849907303
శానిటరీ ఇన్‌స్పెక్టర్-1	- 9849907939
శానిటరీ ఇన్‌స్పెక్టర్-2	- 9849907305
బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్	- 9849908204
ఏపీఎస్పీ కమాండెంట్	- 9440796203
డీఎస్పీ	- 9440796205
అర్బన్ సీఐ	- 9491067814
రూరల్ సీఐ	- 9440796216
అర్బన్ ఎస్ఐ	- 9440050269
రూరల్ ఎస్ఐ	- 9440796270
ఎంపీడీవో (మంగళగిరి)	- 9849903372
ఏడీఏ(వ్యవసాయం)	- 9505518116
మంగళగిరి ఏవో	- 8096697116
పంచాయతీరాజ్ డీఈఈ	- 9700515142
ఎలక్ట్రికల్ ఏడీఈ	- 9440812270
డివిజన్ ఏఈ టౌన్-1	- 9490618854
డివిజన్ ఏఈ టౌన్-2	- 9440812297
ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ	- 9490618854
ఎక్సైజ్ సీఐ	- 9440902469
ఏపీఎస్ఆర్టీసీ డీఎం	- 9959225424

నేడు వైసీపీ మండల స్థాయి సమావేశం

అమరావతి: వైసీపీ మండల కార్యవర సమావేశం నేటి (బుధవారం) సాయంత్రం స్థానిక రాజాగారి కోటలో జరుగుతోందని పార్టీ మండల అధ్యక్షుడు మంగిశెట్టి శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి కే. మనోహరనాయుడు హాజరవుతారని పేర్కొన్నారు. మండల పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.



పిల్లల నుంచి సమాచారం సేకరిస్తున్న డాక్టర్ టి.శివయ్య

ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై తనిఖీలు

తాడికొండ : ఎంఆర్ వ్యాక్సిన్‌ను మండల స్థాయిలో సక్రమంగా పిల్లలకు వేశారో.. లేదోనని గుంటూరు ప్రభుత్వ అసోసియేట్ ప్రొఫెసర్ టి.శివయ్య మంగళవారం మండలంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో పాఠశాలల్లోనూ, అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ పరిశీలించారు. ప్రతి క్లాస్‌కూ ముగ్గురు విద్యార్థులు టీకాలు వేయలేదని గుర్తించారు. ఈ టీకాలు వేయని వారికి ఈనెల 31 తేదీ లోపు వ్యాక్సిన్ వేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రతి తల్లిదండ్రులూ 15 సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఆయన వెంట డాక్టర్, హెల్త్ సూపర్‌వైజర్ వైవీఆర్ ఉన్నారు.

చిరంజీవి జన్మదిన వేడుకలు

పెదకాకాని : మండలకేంద్రంలో సినీ నటుడు చిరంజీవి జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మెగా కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కొప్పురావూరు అడ్డరోడ్డులోని వృద్ధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంగవీటి నరేంద్ర మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు వెంకటరావు, కాపు సంఘం నాయకులు పల్లెంపాటి శ్రీనివాసరావు, సత్యనారాయణ (బుజ్జి), ఉదయ్ శంకర్, విజయ్ బాబు పాల్గొన్నారు.

వెనిగండ్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెదకాకాని : మండల పరిధిలోని వెనిగండ్లలో రూ. 7 లక్షలతో చేపట్టే ఎస్సీ కాలనీ సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఎంపీపీ బుల్లా చంద్రికారాణి, జడ్పీటీసీ తోటకూర శివ పార్వతి భూమి పూజను చేశారు. సదరు కాంట్రాక్టర్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసీ బాయి, ఉప సర్పంచ్ రామిరెడ్డి, నాయకులు సుక్కారావు పాల్గొన్నారు.

రాజధాని గ్రామాలకు సురక్షితమైన తాగునీరు

- ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్
- మందడంలో మినీ వాటర్ ప్లాంట్ ప్రారంభం

తుళ్లూరు: ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా రాజధాని గ్రామస్తులకు సురక్షితమైన తాగునీరు అందిస్తున్నట్లు తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మందడం స్టేట్ బ్యాంకు వద్ద గల సుజల పథకం మినీ వాటర్ ట్యాంకును ప్రారంభించి, మిరల్ వాటర్‌ను గ్రామస్తులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సురక్షితమైన తాగునీటిని అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్టీఆర్ సుజల పథకాన్ని రాజధానిలోని గ్రామగ్రామాన ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సురక్షితమైన తాగు నీరు అందిస్తోందన్నారు. కేవలం రెండు రూపాయలకే 20 లీటర్లు అందస్తున్నట్లు తెలిపారు. పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రభుత్వంలో అమలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం లోటులో ఉన్నప్పటికీ ఐదు రెట్లు పెంచి సామాజిక పింఛన్లు అందజేస్తున్న ఘనత ఒక్క ఈ ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు, ఎంపీపీ వడ్లమూడి పద్మలత, సర్పంచ్ ముప్పవరపు పద్మావతి, ఏఎంసీ ఛైర్మన్ బెల్లంకొండ నరసింహారావు, మాజీ జడ్పీటీసీ దామినేని శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పోతు రాజు శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, యార్డు డైరెక్టర్ తలతోటి సురేంద్ర, యం.కృష్ణారావు, అనుమోలు సత్యనారాయణ, పరిటాల రవి, మార్టిన్ పాల్గొన్నారు.



మందడంలో మినరల్ వాటర్ అందిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలి

ప్రతి ఒక్కరూ వ్యక్తిగ శుభ్రతను పాటించాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం మందడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చదవుతో పాటు ఆరోగ్య జాగ్రత్తలూ తీసుకోవాలన్నారు. దిన చర్యల్లో భాగంగా దంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉంటే నే చదువులలో రాణించగలరని చెప్పారు. విద్యార్థులే కాకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో గద్దె కోటేశ్వరావు పాల్గొన్నారు.

బేస్‌బాల్ జాతీయ పోటీలకు శ్రీరామకృష్ణ హిందూ విద్యార్థులు

అమరావతి: కడప జిల్లా జమ్మలమడుగులో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూసిన స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్ విద్యార్థులు సయ్యద్ జాస్మిన్, శృంగారపాటి వరప్రసాద్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పీఈటీ అనురాధ తెలిపారు. రాష్ట్రం తరపున ఈ విద్యార్థులు బేస్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. హైస్కూల్ కరస్పాండెంట్ మల్లెల శ్రీనాథ్ చౌదరి, హెచ్‌ఎం కే.లక్ష్మీనారాయణ, బోధనా సిబ్బంది అభినందనలు తెలిపారు.



గ్యాస్ సమాచారం

కామాక్షి గ్యాస్ ఏజెన్సీ, తాడికొండ

బుకింగ్ తేది	డెలివరీ తేది
23-8-2017	24-8-2017

సినిమా గైడ్

వీఎం (తాడికొండ)	నేనే రాజు, నేనే మంత్రి
సంధ్య (అమరావతి)	జయజానకినాయక
ఆనందమహల్ (లెమల్లె)	లై

తాడికొండ మండల అధికారుల ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7032983518
తహసీల్దార్	9949098624
ఈవో (పీఆర్అండ్ ఆర్‌డీ)	9701369081
డిప్యూటీ ఈఈ (హౌసింగ్)	7799721990
సీడీపీవో	9491051608
మెడికల్ ఆఫీసర్	8096020555
వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్	9849561951
వ్యవసాయాధికారి	8886614092
ఎంఈవో	9849383062
సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్	9440796267
ఏఈ (పీఆర్)	9948663355
ఏఈ (ఆర్ డబ్ల్యుఎస్)	9100121445
ఏఈ (హౌసింగ్)	7093930787
ఏఇ (ఆర్ అండ్ బీ)	9440818741
ఏఈ (ట్రాన్స్‌కో)	9440812294
ఏపీవో (ఎంజీఎన్ఆర్‌జీఎస్)	9701667349
ఏఎస్‌డబ్ల్యువో	9491511360
ఏపీఎం డ్వాక్రా	9676602777



కోడి పిల్లలను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎంపీపీ చిట్టెమ్మ తదితరులు

పెరటికోళ్ల పెంపకానికి ప్రోత్సాహం

అమరావతి: మహిళా సంఘాల సభ్యులు చిన్నపాటి కుటీర పరిశ్రమగా ఏర్పాటు చేసుకొని స్వయంసంవృద్ధిని సాధించుకునేందుకు పెరటికోళ్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఎంపీపీ నంబూరి చిట్టెమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధి గ్రామాలలో వెలుగు పథకం ద్వారా ఎంపిక చేసిన 120 మంది సభ్యులకు యూనిట్‌కు 25 కోడి పిల్లల చొప్పున 120 యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. అందుకు కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించి చూపించాలని అన్నారు. కార్యక్రమంలో ఎండీవో రాజగోపాల్, శివరామయ్య, శౌరయ్య, జానీ, ఏపీఎం రమాదేవి, సీసీలు పాల్గొన్నారు.

25 బస్తాల బియ్యం స్వాధీనం

పెదకాకాని : 25 బియ్యం బస్తాలను స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అందించిన సమాచారం మేరకు నంబూరు రైల్వే స్టేషన్ వద్ద వాటిని స్వాధీనం చేసుకున్నారు. తహశీల్దార్ ఆదేశాల మేరకు బియ్యాన్ని సివిల్ సప్లయిస్ గూడెంకు తరలించారు.

మహిళల ఆర్థికాభివృద్ధిపై శిక్షణ



మహిళలకు శిక్షణ ఇస్తున్న నళిని

అమరావతి: స్థానిక గుడ్‌షెపర్డ్ సిస్టర్స్ కాన్వెంట్‌లో మహిళల ఆర్థిక అభివృద్ధిపై నా, హక్కులపైనా రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం మంగళ వారంతో ముగిసింది. ఈ కార్య క్రమానికి రైజ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఈ. నళిని ముఖ్య అతిథిగా మాట్లాడారు. 1995 సంఘాల చట్టం గురించి వివరి ంచి, సంఘ అధ్యక్షుడు, కార్యదర్శి చేసే కార్యక్రమాలను వివరించా రు. సంఘాలు ప్రతి సంవత్సరం చేపట్టాల్సిన విధుల ను తెలిపారు. ఏపీఎస్పీ స్వచ్ఛ ంద సంస్థ డైరెక్టర్ జి.రాజ శేఖర్ మాట్లాడుతూ పశుపోషణ, పాల దిగుబడి, అమ్మకాలు తదితర గురించి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు. కార్యక్ర మంలో ప్రాజెక్టు డైరెక్టర్ టి.లక్ష్మణ్, జాన్ అరుల్‌దాసు, సురేష్, పాములు, శాంతి, లీలాదవతి పాల్గొన్నారు.

రైతుల భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

● వడ్డేశ్వరంలో 'రైతు సేవలో రెవెన్యూ శాఖ'

తాడేపల్లి: రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే రైతు సేవలో రెవెన్యూ శాఖ పేరుతో గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నామని, రైతాంగం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తహసీల్దార్ పద్మనాభుడు సూచించారు. మండలంలోని వడ్డేశ్వరంలో మంగళవారం జరిగిన రెవెన్యూ శాఖ సదస్సులో ఆయన ప్రసంగించారు. అడంగల్‌లో పేర్ల నమోదు, ఆధార్ నమోదు వంటి సమస్యలుంటే పరిష్కరించుకోవాలని కోరారు. ఎంపీపీ కత్తిక రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అధికారులు గ్రామాలకు విచ్చేస్తున్నారని, భూ సమస్యలను ఈ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్మార్ట్ విలేజ్ పార్టనర్ కత్తిక మల్లికార్జునరావు, గుండిమెడ ఎంపీటీసీ కృష్ణమూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో ప్రసంగిస్తున్న తహసీల్దార్ పద్మనాభుడు

చలో విజయవాడకు తరలిన మున్సిపల్ కార్మికులు



చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

తాడేపల్లి టౌన్: మున్సిపల్ కార్మికుల పొట్టలు కొట్టే 279 జీవోను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరుతూ విజయవాడలో చేపట్టిన ధర్నాకు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్మికులు తరలివెళ్లారు. పనులు చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించాలంటూ నినదించారు. కార్యక్రమంలో కార్మికులు పి.సంతోషం, ఇసుకపల్లి రమేష్, నాగమణి, గురువరాజు, వెంగమ్మ, కామాక్షి, సీమోను, సతీష్, నాగేశ్వరరావు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఘన, వ్యర్థాల నిర్వహణ కేంద్రాల సందర్శన

మంగళగిరి రూరల్ : మండలంలోని కాజ, పెదవడ్లపూడి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలను తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ పాటంశెట్టి సూర్యచంద్ర బృందం మంగళవారం సందర్శించింది. షెడ్ల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై కాజ, పెదవడ్లపూడి పంచాయతీల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, విస్తరణాధికారి పి.రవికుమార్‌తో బృంద సభ్యులు చర్చించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలలో కాజ గ్రామం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందని కొనియడారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రవికుమార్ కాజ, పెదవడ్లపూడి సర్పంచ్‌లు కట్టెపోగు వెంకయ్య, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, కార్యదర్శులు రమేష్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా వ్యాసం



అజయ్‌కుమార్‌ను అభినందిస్తున్న బీజేపీ నాయకులు

మంగళగిరి: బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షునిగా 24వ వార్డుకు చందిన వ్యాసం అజయ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు మిద్దె సెంటరులోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పంచుమర్తి ప్రసాద్ నియామక ఉత్తర్వులు అందజేశారు. రాబోయే రోజుల్లో బీజేపీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అజయ్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి రామకృష్ణారెడ్డి, మేడికుర్తి హరి, జగ్గారపు రామమోహనరావు, మునగపాటి వెంకటేశ్వరరావు, జగ్గారపు శ్రీనివాసరావు, ఆకురాతి నాగేంద్రం, నక్కా శివశంకర్, జగ్గారపు సాంబశివరావు, బిట్రా శ్రీనివాసరావు, మాచర్ల శ్రీనివాసరావు, గోలి రాము తదితరులు అజయ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మంగళగిరికి చెందిన కె.రాకేష్‌జీ నియమితులయ్యారు. మంగళవారం ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు జెల్లి మధుసూదన్ చేతుల మీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు.

జాతీయ త్రోబాల్ పోటీలకు అరవింద విద్యార్థులు

మంగళగిరి టౌన్: అఖిల భారత జూనియర్ (అండర్-19) జాతీయ త్రోబాల్ పోటీలకు మంగళగిరి అరవింద మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన ఎంపిక పోటీలలో అరవింద విద్యార్థులు ఎ.పూజిత, ఆర్.సాయిత్రినాథ్‌లు అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా జట్టు తరపున ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 24వ తేదీ నుంచి 28 వ తేదీ వరకు కర్ణాటకలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పాఠశాల డైరెక్టర్ బి.ఇంద్రాణి తెలిపారు.

జాతీయ త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ శివకుమార్, హెచ్‌ఎం ద్వారకాలక్ష్మి, పీఈటీలు సూర్య, సుజాత, అధ్యాపకులు ఈ సందర్భంగా అభినందించారు.

'అంగన్‌వాడీ'లకు వంట సామగ్రి పంపిణీ



అంగన్‌వాడీలకు వంటపాత్రలు అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

తాడేపల్లి: అన్న అమతహస్తం పథకంలో భాగంగా మండలంలోని పెనుమాక పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళవారం వంటపాత్రలు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ నిధులు రూ.40 వేలతో 8 అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక్కొక్క కేంద్రానికి రూ.5 వేల విలువైన వంట పాత్రలు పంపిణీ చేశారు. వంట పాత్రల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ కత్తిక రాజ్యలక్ష్మి, ఎంపీడీవో పద్మావతి, సర్పంచ్ కళ్లం పానకాలరెడ్డి, ఉపసర్పంచ్ పఠాన్ జానీఖాన్, ఎంపీటీసీలు బొక్కా స్వర్ణకుమారి, అన్నూరి దేవి, కార్యదర్శి అన్నపరెడ్డి రాధాకృష్ణకుమారి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో బాపూజీ విద్యార్థులకు పతకాలు

మంగళగిరి రూరల్: మండలంలోని ఆత్మకూరు బాపూజీ విద్యాలయం విద్యార్థులు కరాటే పోటీలలో పలు పతకాలను సాధించారు. ఆంధ్రప్రదేశ్‌లోని జపాన్, షిటో, కరాటే స్కూళ్లు నిర్వహించిన పోటీలలో షబ్బీర్, నితీష్ నారాయణ, బంగారు, రజత పతకాలను సాధించారు. ధనుష్, అనూప్, రాహుల్ కాంస్య పతకాలు గెలుపొందారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ నరసింహారావు, కరెస్పాండెంట్ శివారెడ్డి, ప్రిన్సిపాల్ ఆనందరావు, హెచ్‌ఎం శ్రీనివాసరావులు అభినందించారు.

సాహితిభారతి కవితల పోటీల విజేతలు..

● 29న బహుమతి ప్రదానం

● సాహితిభారతి అధ్యక్షుడు రావూరి

బాపట్ల టౌన్ : సాహితిభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కవితల పోటీల విజేతల వివరాలను ఆ సంస్థ అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ, ఉపాధ్యక్షుడు ఎం.మాల్యాద్రిరావు మంగళవారం స్థానిక రామానుజకూటమిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. విజయవాడకు చెందిన ఓరుగంటి శ్రీదేవి రచించిన మూగరోధన కవితకు ప్రథమ బహుమతి, గుంటూరుకు చెందిన సి.హెచ్. రాజ్యలక్ష్మి రచించిన 'సెకి'కి ద్వితీయ, కొల్లిపరకు చెందిన పుల్లగూర జీవన్‌బాబు రచించిన 'తల్లిదండ్రులు బహుపరాక్' తృతీయ బహుమతులకు ఎంపికయ్యాయన్నారు. ప్రత్యేక బహుమతులు పొందినవారిలో గుంటూరుకు చెందిన పింగళి భాగ్యలక్ష్మి, రత్నాకరం రుక్మిణిదేవి, వై.లక్ష్మీలు, మంచికంటి వెంకటరెడ్డి (దమ్మాలపాడు), విజయవాడకు చెందిన ఇనగంటి వెంకటరామాచార్యులు, కలివియోగేష్ తదితరులున్నారన్నారు. తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని ఈ నెల 29న జరిగే సాహితిభారతి సభలో విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు. సమావేశంలో కార్యదర్శి కస్తూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'అక్షయపాత్ర' బూట్లు పంపిణీ



విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న ఎంఈవో జ్యోతికిరణ్

తాడేపల్లి: అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మెల్లెంపూడి ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు మంగళవారం బూట్లు పంపిణీ చేశారు. దాతల సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో జ్యోతికిరణ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పరాణి, ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్: 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

30న జిల్లాస్థాయి బాలల అథ్లెటిక్ పోటీలు

గుంటూరు (క్రీడలు): జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న స్థానిక బీఆర్ స్టేడియంలో జిల్లా అండర్- 10, 12, 14 బాల బాలికల విభాగాల్లో జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి.శేషయ్య తెలిపారు. అండర్-10 బాలబాలికల విభాగంలో 50 మీటర్లు, 100 మీటర్లు, 150 మీటర్లు పరుగు, లాంగ్ జంప్, అండర్ -12 విభాగంలో 60 మీటర్లు, 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, 4 వేల మీటర్ల రిలే పరుగు, అండర్ -14 విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్, 4 వేల మీటర్ల రిలే పరుగు పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ ఎంట్రీలను ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5గంటల లోపు బీఆర్ స్టేడియంలోని అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు మార్కెట్ కమిటీల చైర్మన్లతో కమిషనర్ భేటీ

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలోని వివిధ వ్యవసాయ, మార్కెట్ కమిటీల చైర్మన్‌లతో మార్కెటింగ్‌శాఖ రాష్ట్ర కమిషనర్ బుధవారం సమావేశం కానున్నారు. గుంటూరు మిర్చియార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు చొరవ తీసుకొని ఉదయం 10గంటలకు యార్డులో ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. సమావేశంలో ప్రధానంగా మార్కెట్ ఫీజు వసూళ్లు, లింకురోడ్లకు నిధులు, మార్కెట్ కమిటీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, మిర్చికి మద్దతుధర పథకం అమలుకు సంబంధించి ఇంకా చెల్లించాల్సిన బిల్లులపై చర్చిస్తారు. జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. యార్డు పాలకవర్గం తరుపున కమిషనర్‌కు సన్మాన కార్యక్రమం కూడా ఏర్పాటుచేసినట్లు చైర్మన్ మన్నవ తెలిపారు.

నవోదయలో 21 మంది విద్యార్థులకు ప్రవేశ అర్హత

చిలకలూరిపేట : చిలకలూరిపేట మండలంలోని మద్దిరాలలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2017-18 సంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశానికి వెయిటింగ్ లిస్టులో ఉన్న 21 మంది విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కె బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఎ 00537, ఎ 00653, ఎ 00666, ఎ 03117, బి 00739, బి 05140, ఇ 00607, ఇ 00608, ఇ 02515, జి 02590, ఐ 02611, ఐ 04337, జె 02917, జె 05030, ఎల్ 05344, ఎమ్ 00226, ఎమ్ 01198, ఎన్ 00954, ఎన్ 04164, కె 02636, ఎల్ 03676 హాల్ టిక్కెట్టు నంబరు విద్యార్థులు బుధవారం లోగా విద్యాలయంలో సంప్రదించి దరఖాస్తులు పూర్తిచేసి ఇవ్వాలని తెలిపారు.

రేపు ప్రైవేటు విద్యాసంస్థల బంద్

అపుస్మా రాష్ట్ర నాయకులు ధన్, రాము

గుంటూరు(విద్య): విద్యార్థి సంఘాల ముసుగులో ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలపై దౌర్జన్యాలకు దిగడం శోచనీయమని, కర్నూలులో జరిగిన సంఘటనకు నిరసనగా ఈనెల 24న ప్రైవేటు స్కూల్స్ బంద్ పాటిస్తున్నట్లు ఏపీ ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల సంఘం (అపుస్మా) రాష్ట్ర నాయకులు పీజీఎన్ ధన్, ఆర్.రాము పేర్కొన్నారు. స్థానిక అరండల్‌పేటలోని కెనడీ స్కూల్‌లో మంగళవారం ఏర్పాటు విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. కుటుంబ కారణాల వల్ల ఒక విద్యార్థిని కర్నూలులో మరణించిందని, దీనికి స్కూల్ యాజమాని బాధ్యుడంటూ విద్యార్థిసంఘాల ముసుగులో దాడిచేశారని ఆరోపించారు. సమాజహితం కోసం వ్యయప్రయాసల కోర్చి పాఠశాలలు నిర్వహిస్తున్నామని అకారణంగా దాడులుచేస్తే పాఠశాలలు నిర్వహించలేమని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తమకు రక్షణ కల్పించాలని కోరారు. స్కూల్ కరస్పాండెంట్‌పై దాడికి నిరసనగా ఈనెల 24న పాఠశాలల బంద్ పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారు తులసి విష్ణుప్రసాద్, సంఘ నాయకులు కె.శ్రీకాంత్‌బాబు, ఎండీ మున్ను, చక్రనాగ్, కాటూరి వెంకటేశ్వరరావు, నరేష్, సాయిబాబు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	92.00,102.00,113.00
చికెన్ విత్ స్కిన్	182.00
చికెన్ స్కిన్‌లెస్	192.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	88.00
రిటైల్ లైవ్	103.00
విత్‌స్కిన్	144.00
స్కిన్‌లెస్	170.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు : జిల్లాలో బుధవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 35 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 26 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 33-25, తెనాలి 35-26, మాచర్ల 33-25, బాపట్ల 35-27, నరసరావుపేట 35-26 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్టీఆర్ బస్టాండ్ నుంచి బుధవారం రాత్రి బయలుదేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ - గరుడ (ఏసీ)- 41, రాత్రి 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ - అమరావతి (ఏసీ)- 30, రాత్రి 10.15 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 31, రాత్రి 9.45 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 0, రాత్రి 8.30 - గుంటూరు- చెన్నై- సూపర్‌లగ్జరీ - 34 అని ఆర్ఎం తెలిపారు.

సాగర్‌లో 500.20 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం మంగళవారం నాటికి 500.20 అడుగులు ఉంది. ఇది 115.62 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 362 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 509 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 509 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 781.90 అడుగులు ఉంది. ఇది 21.09 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్టు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 3.70 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో మంగళవారం 3.70 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి నీటి ప్రవాహం నిలిచిపోయిందన్నారు. పులిచింతల వద్ద స్లూయిజ్‌లను మూసివేసి దిగువ కృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 6,512 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశంబ్యారేజీ నుంచి 6512 క్యూసెక్కుల నీటిని మంగళవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద 11.8అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 300 క్యూసెక్కుల నీరు, తూర్పు కాల్వకు 594 క్యూసెక్కుల నీరు, పశ్చిమకాల్వకు 285 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 494 క్యూసెక్కుల నీరు, రేపల్లెకాల్వకు 1500 క్యూసెక్కుల నీరు, కొమ్మమూరు కాల్వకు 2980 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

285 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో 285 బస్తాల పసుపును మంగళవారం ఈ-నామ్ ద్వారా రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.5500, గరిష్ఠ ధర రూ. 6812, మోడల్ ధర రూ. 6812 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ. 2300, గరిష్ఠ ధర రూ. 7000, మోడల్ ధర రూ. 6850 పలికింది.

68,841 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, ఆంధ్రజ్యోతి: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి మంగళవారం 68,502 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం.దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 68,841 టిక్కీల విక్రయం జరగగా, ఇంకా 25,298 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో మంగళవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్ఠంగా రూ. 1,800, గరిష్ఠంగా రూ. 7,300, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 3,000, రూ. 10,000, తెల్లకాయలు రూ. 700, రూ. 4,700, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,700, రూ. 8,300, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,000, రూ. 8,300, ఏసీ తెల్లకాయలు రూ. 1,700, రూ. 6,500 ధర లభించినట్లు తెలిపారు.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో మంగళవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ. 1500 నుంచి రూ.1800 . పండుకాయ, సన్న రకం రూ.1000 నుంచి రూ. 1400 ధరలు పలికాయి.

అవినీతి లేకుండా పాలన

● రెండేళ్లలో ఎయిమ్స్ పూర్తి చేస్తాం ● సంకల్పసిద్ధి సభలో కేంద్ర మంత్రి నడ్డా

గుంటూరు(సంగడిగుంట): మోదీ మూడున్నరే ళ్ల పాలనలో ఒక్క అవినీతి మరక కూడా లేకుండా పరిపాలించారని, దీనిని చూసి ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కేంద్ర మంత్రులు చేపట్టిన సంకల్ప సిద్ధి, నవ నిర్మాణ దీక్షా కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు హిందూ ఫార్మసి కళాశాల ఆవరణలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరిందన్నారు. దేశంలో 2.5 కోట్ల మందికి కొత్తగా గ్యాస్ కనెక్షన్లు అందించామన్నారు. 18 వేల గ్రామాలకు ఈ మూడున్నారేళ్లలో విద్యుదీకరణ చేశామన్నారు. ఒకప్పుడు విద్యుత్ కొరతతో రాష్ట్రాలు సతమతం అయ్యేవని, ఇప్పుడు మిగులు విద్యుత్ ఉన్న దేశంగా గుర్తింపు పొందామన్నారు. వ్యాక్సినేషన్‌లో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. త్వరలో దేశ వ్యాప్తంగా 30 ఏళ్లు ఉన్న ప్రతి వ్యక్తికి బీపీ, షుగర్, మహిళలకు సర్వికల్, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎయిమ్స్‌లో వచ్చే ఏడాది తరగతులు ప్రారంభిస్తామని, రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దేశ వ్యాప్తంగా డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తుందన్నారు.

పార్టీకే తొలి ప్రాధాన్యం: మంత్రి కామినేని

ప్రభుత్వ కార్యక్రమాలు ఎన్ని ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాలకే తొలి ప్రాధాన్యం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. జిల్లాకు వచ్చినప్పుడు పార్టీకి సమాచారం ఇవ్వడం లేదని అర్బన్ బీజేపీ అధ్యక్షుడు అమ్మిశెట్టి ఆంజనేయులు ఫిర్యాదు చేశారు. దీనికి మంత్రి పైవిధంగా స్పందించారు. ఒకప్పుడు వైద్య కళాశాలల్లో మంత్రి పర్యటించడం అంటే ఐదేళ్లకు సాధ్యమయ్యేది కాదని, కాని ప్రస్తుతం 29 మెడికల్ కళాశాలల్లో పది సార్లకుపైగా పర్యటించానన్నారు. దీని ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. కేంద్రం నుంచి ఇప్పటి వరకు ఏ ఆరోగ్య శాఖ మంత్రికి లభించని సహకారం తనకు లభిస్తుందన్నారు.

బీజేపీ ఎమ్మెల్యేలంతా నీతిపరులే : విష్ణుకుమార్‌రాజు

బీజేపీ ఎమ్మెల్యేలంతా నీతిపరులే ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తెలిపారు. విశాఖ పట్నం భూ కుంభకోణాలు తన వల్లే వెలుగులోకి వచ్చాయన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అవినీతి రహితంగా పరిపాలన అందించాలని ప్రయత్నిస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో సఫలీకృతులు కాలేకపోతున్నారన్నారు. రాజమండ్రి ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ మనకు తెలిసినవే అయిన స్వచ్ఛ భారత్, బేటీ పడావో వంటి వాటిని మోదీ ఆచరింప చేస్తున్నారన్నారు. నోట్ల రద్దు వంటి సాహసోపేతమైన నిర్ణయానికి ప్రజల సహకారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు అమ్మిశెట్టి ఆంజనేయులు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ లక్ష్మీపతి, జిల్లా అధ్యక్షుడు నలబోతు వెంకటరావు, సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, ఆలూరి కోటేశ్వరరావు, హైమావతి, జమ్ముల శ్యామ్‌కిషోర్, యడ్లపాటి స్వరూపారాణి, హిందూ ఫార్మసి కళాశాల చైర్మన్ డాక్టర్ మన్నవ రాధా కృష్ణమూర్తి, పాండురంగ విఠల్, కేవీ సుబ్బారావు, తిరుపతయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి నడ్డాను సన్మానిస్తున్న హిందూ ఫార్మసీ కళాశాల యాజమాన్యం

ప్రధాన పర్యాటక కేంద్రంగా కోటప్పకొండ

శాసన సభాపతి డాక్టర్ కోడెల



కోటప్పకొండ పర్యాటక కేంద్రంలో అటవీ శాఖ చేపట్టిన పనులను పర్యవేక్షిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల

నరసరావుపేట: రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక కేంద్రంగా కోటప్పకొండను తీర్చిదిద్దుతున్నామని శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. పర్యాటక కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రగతి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ భక్తి, ఆనందం, ఆరోగ్యం, ఆహ్లాదకరంగా కోటప్పకొండను పర్యాటక, పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పర్యాటక కేంద్రంలోని జింకలపార్కులో జంతువులకు, ప్రాంతాలకు కామధేను, కల్పతరువు, దీవెన ఇలా వివిధ పేర్లతో డోనర్లను ఆకర్షించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అభివృద్ధికి విరాళాలు అందజేసిన దాతల పేర్లను ఆయా వస్తువులకు పెట్టాలని సూచించారు. కొండ ప్రాంతంలో పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జంతువుల సంరక్షణకు ఒక డాక్టర్‌ని నియమించాలని సూచించారు. ఫుడ్‌కోర్టు, వ్యూ పాయింట్, లీప్రూఫ్ సిమెంట్ రేకులతో అక్వేరియం అభివృద్ధి, సీసీ కెమేరాల ఏర్పాటు, సీతాకోకచిలకల పార్కు అభివృద్ధిని వెంటనే చేపట్టాలని కోడెల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కడియాల రమేష్ బాబు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛంద’ సహకారంతో విపత్తుల నిర్వహణ

● రాష్ట విపత్తుల నిర్వహణ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట్ల శివశంకరరావు

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాల్లో విపత్తుల నిర్వహణ సమయంలో మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయడానికి స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట్ల శివశంకరరావు కోరారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ యూనిసెఫ్ సంయుక్తంగా మహిళలు, పిల్లలు విపత్తులను ఎదుర్కోవడంలో ప్రత్యేక ప్రణాళికలపై మంగళవారం కుంచనపల్లిలోని రాష్ట్ర విపత్తుల శాఖ నిర్వహణ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు ప్రమాద స్థాయి తగ్గించడానికి స్వచ్ఛంద సంస్థలతో కలసి పనిచేస్తామన్నారు. కోస్తాంధ్రలో తుపాను షెల్టర్స్ సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి విపత్తుల శాఖ కమిషనర్ ఎంవీ శేషగిరిబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ అధికారి మహేంద్ర రాజారామ్, పరిపాలనాధికారి వి.నాన్ రాజు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రతినిధులు

నిరుపయోగ బోరుబావులను పూడ్చేయండి

● వారం రోజుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ ప్రారంభం
● బోరుబావులు పూడ్చని వారిపై చర్యలు
● రూరల్ ఎస్పీ వెంకటఅప్పలనాయుడు



గుంటూరు: రూరల్ జిల్లా పరిధిలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను తక్షణమే పూడ్చివేయాలని జిల్లా రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పల నాయుడు ఆదేశించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న బావుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టంచేశారు. తల్లిదండ్రులు, రైతులు, యజమానులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నీరులేని బోరు బావులను వెంటనే పూడ్చకపోతే అనేక సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బోరుబావులు ఎంత ప్రమాదమో వినుకొండ మండలం ఉమ్మడివరంలో జరిగిన సంఘటనే ఒక ఉదాహరణ అని తెలిపారు. ఈ ఘటనలో బాలుడు బోరుబావిలో పడి 15 అడుగుల్లోనే ఉన్నా రక్షించేందుకు సుమారు 11 గంటల సమయం పట్టిందని, అన్ని శాఖల సమన్వయంతో బాబును రక్షించగలిగామని ఆయన తెలిపారు. అదృష్టవశాత్తు బాబు బతికి బయటపడ్డాడని అన్ని సమయాల్లో ఇలా జరగదని, అందువల్ల తల్లిదండ్రులు, రైతులు, యజమానులు ఉపయోగం లేకుండా ఉన్న బోరుబావులను పూడ్చివేయాలని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన తరువాత బాధపడేకంటే ముందుగానే నిరుపయోగ బోరుబావులను శాశ్వతంగా మూసివేసేలా ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు చిన్నారుల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. వారు ఆడుకునే సమయంలో ఒక కంట కనిపెట్టుకుని ఉండాలని సూచించారు.

బోరుబావులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ వారంరోజుల తరువాత ప్రారంభించనున్నట్లు రూరల్ జిల్లా ఎస్పీ అప్పలనాయుడు స్పష్టం చేశారు. ఈలోగా పూడ్చివేయాలన్నారు. పూడ్చివేయకుండా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చినా లేదా బోరు బావుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోకపోయినా అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వెంటనే నిరుపయోగంగా ఉన్న బోరుబావులను పూడ్చివేయాలని ప్రజలకు రూరల్ జిల్లా ఎస్పీ విజ్ఞప్తిచేశారు.

ముందస్తు చర్యలతో గులాబి పురుగు నివారణ

వీసీ వి.దామోదర్‌నాయుడు



సమావేశంలో ప్రసంగిస్తున్న వీసీ దామోదర్ నాయుడు

ఆంధ్రజ్యోతి, గుంటూరు : పత్తిలో గులాబి రంగు పురుగు నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ వి.దామోదర్‌నాయుడు సూచించారు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, కేంద్రీయ పత్తి పరిశోధనా సంస్థ, వ్యవసాయశాఖ సంయుక్తంగా మంగళవారం గుంటూరులోని కాటన్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణలోని ప్రత్తి పరిశోధనా శాస్త్రవేత్తలు, ఏపీ వ్యవసాయ విద్యాలయంలోని ఏరువాక, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి పైరులో 20-60రోజుల దశలో ఉందన్నారు. ఇప్పటివరకు గులాబి రంగు పురుగు ఉనికి పెద్దగా లేదన్నారు. కానీ పక్క రాష్ట్రాలలో ముందస్తుగా వేసి పత్తిలో ఈ పురుగు ఉంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, వివిధ కంపెనీలు సబ్సిడీపై లింగాకర్షక బుట్టలను అందించడానికి సిద్ధమన్నారు. సమావేశంలో అగ్రికల్చర డీన్ డాక్టర్ రమేష్‌బాబు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎహెచ్ ప్రకాష్, జేడీఏ వీ శ్రీదర్, పత్తి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.రత్నకుమారి, డాక్టర్ సుదర్శన్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ దుర్గాప్రసాద్, పరిశోధనా సహా సంచాలకులు డాక్టర్ పి.రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అటకెక్కిన బయోమెట్రిక్

- సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో ఇదీ పరిస్థితి
- ఏడాది ప్రారంభం నుంచే సాంకేతిక సమస్యలు
- బోగస్ హాజరుకు మళ్లీ పునాదులు
- సంస్థ పేరుతో కాకుండా వార్డెన్ల ఖాతాల్లో నగదు
- ట్రెజరీల్లో మతలబులు... ఖజానాకు గండి

గుంటూరు (విద్య): జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో బయోమెట్రిక్ హాజరు అటకెక్కింది. బయెమెట్రిక్ యంత్రాల్లో మాడ్యుల్స్ (సాఫ్ట్‌వేర్) మార్పు చేస్తున్నందున మ్యానువల్‌గానే హాజరు తీసుకుంటున్నారు. దాదాపు ఐదు నెలల నుంచి మ్యానువల్‌గానే హాస్టళ్లలో హాజరు నమోదు చేస్తున్నారు. ఫలితంగా హాజరును నమోదు రికార్డుల్లో ఇష్టారాజ్యం చూపుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికితోడు నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసిన బిల్లుల చెల్లింపులు నేరుగా వార్డెన్ల ఖాతాల్లోనే జమవుతున్నాయి. ట్రెజరీలో వార్డెన్లు ఇందుకోసం భారీ మొత్తం చెల్లించి నగదు తమ ఖాతాల్లో జమయ్యేలా ప్రణాళికలు సిద్ధంచేసుకున్నారు. ఫలితంగా నెలకు లక్షలాది రూపాయలు వార్డెన్ల ఖాతాల్లోకి మళ్లుతున్నాయి.

జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 63 హాస్టళ్లు ఉన్నాయి. ఆయా హాస్టళ్లలో దాదాపు 6 వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఒక్కొక్క విద్యార్థికి రూ. 750 వంతున నెలకు ప్రభుత్వం కేటాయిస్తుంది. అదే విధంగా 30 ప్రత్యేక హాస్టళ్లు (8, 9, 10 విద్యార్థుల కోసం) ఉన్నాయి. వీటిలో 2,500 మంది ఉన్నారు. వీరికి నెలకు రూ. 850 వంతున చెల్లిస్తారు. ఇక కళాశాల హాస్టళ్లు 34 ఉన్నాయి. ఆయా హాస్టళ్లలో కూడా 3 వేల మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి నెలకు రూ. 1050 మెస్‌చార్జీల కింద ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇలా నెలకు ఆయా హాస్టళ్లకు రూ.78 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇందులో కనీసం 30 శాతం బోగస్ ఎన్‌రోల్‌మెంట్‌తో వార్డెన్లు స్వాహా చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

బోగస్ ఎన్‌రోల్‌మెంట్ జరిగేదిలా...

ఒక హాస్టల్‌లో సగటున 100 మంది విద్యార్థులకు అడ్మిషన్ ఇస్తారు. ఇందులో కనీసం 15 నుంచి 20 మంది విద్యార్థులు వివిధ కారణాలతో గైర్హాజరవుతారు. బయోమెట్రిక్ ఉన్న సమయంలో ఉన్న విద్యార్థుల సంఖ్యను ఏరోజుకారోజు కచ్చితంగా చూపాల్సివచ్చేది. అయితే ప్రస్తుతం బయోమెట్రిక్ లేకపోవడంతో వార్డెన్లు నమోదు చేసిందే హాజరు అన్న చందంగా తయారైంది. ఇటీవల వరుసగా వారం రోజుల పాటు సెలవులు వచ్చాయి. దాదాపు 75 శాతం మంది విద్యార్థులకు ఇళ్లకు వెళ్లారు. అయితే అనేక హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల సంఖ్యను 10 శాతం మాత్రమే తగ్గించి చూపారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఆరోపణలు రావడంతో కమిషనరేట్ నుంచి విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. హాస్టళ్లలో ఏఎస్‌డబ్ల్యూవోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

వార్డెన్ల ఖాతాల్లో నిత్యావసర వస్తువుల బిల్లుల డబ్బు

జిల్లాలో అనేక హాస్టళ్లలో వార్డెన్ల ఖాతాల్లోకి నిత్యావసర వస్తువుల కొనుగోలుకు సంబంధించిన డబ్బు జమవుతోందనే ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా హాస్టళ్లకు అవసరమైన నిత్యావసర వస్తువులు కిరాణాషాపుల వద్ద కొనుగోలుచేసి వారు ఇచ్చే బిల్లులు (థర్డ్ పార్టీ అకౌంట్) ట్రెజరీలో జమచేస్తారు. నేరుగా నిత్యావసర వస్తువులు సరఫరాచేసిన కిరాణా షాపు యాజమానులు లేదా డీలర్ ఖాతాలో నగదు జమవుతుంది. కొద్దిరోజులుగా ఇందుకు భిన్నంగా నేరుగా హాస్టల్ వార్డెన్ల వ్యక్తిగత ఖాతాల్లో నగదు జమ జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ట్రెజరీలో ఇలా చెల్లింపులు చేసేలా ప్రత్యేక ఏర్పాట్లను కొంతమంది వార్డెన్లు చేసుకున్నారని సమాచారం. దీనికిగాను ట్రెజరీ సిబ్బంది తమ వంతు సహకారం అందిస్తున్నారనే ఆరో పణలు ఉన్నాయి. కళాశాల స్థాయి హాస్టళ్లలో ఇటు వంటి సంఘటనలు జరుగుతున్నాయని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. బోగస్ ఎన్‌రోల్‌మెం ట్ కూడా ఇక్కడే భారీగా ఉందనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు స్పందించి బోగస్ ఎన్‌రోల్‌మెంట్‌కు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి.

ఇద్దరు సీఎస్‌డీటీల సస్పెన్షన్

ఎంఎల్‌ఎస్ పాయింట్లలో సరుకుల నిల్వల్లో తేడాపై జేసీ చర్యలు .. పౌరసరఫరాల శాఖ వర్గాల్లో కలకలం

ఆంధ్రజ్యోతి, గుంటూరు : పౌరసరఫరాల సంస్థలో ఉప తహసీల్దార్లుగా పని చేస్తోన్న ఇద్దరు అధికారులను సస్పెన్షన్ చేస్తూ జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల చర్యలు తీసుకొన్నారు. ఇటీవల జిల్లా సరఫరాల శాఖ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో గుంటూరు, పిడుగురాళ్ల ఎంఎల్‌ఎస్ పాయింట్లలో ఉండాల్సిన సరుకు కంటే తక్కువగా నిల్వలు ఉండటంతో వారిపై చర్యలకు సిఫార్సు చేశారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించిన జాయింట్ కలెక్టర్ బియ్యం, పంచదార, గోధుమపిండి నిల్వల్లో వ్యత్యాసాన్ని నిర్ధారించుకొని మంగళవారం సస్పెన్షన్ ఉత్తర్వులను వెలువరించారు. వారి స్థానంలో వేరొక అధికారులకు బాధ్యతలు కేటాయించారు. జేసీ తీసుకొన్న చర్య ఆ శాఖ ఉద్యోగుల్లో దడ పుట్టిస్తోంది.

గుంటూరు, పిడుగురాళ్ల ఎంఎల్‌ఎస్ పాయింట్లపై జాయింట్ కలెక్టర్‌కు ఇటీవలకాలంలో తరచుగా ఫిర్యాదులందాయి. దీంతో ఆమె గుంటూరు ఏఎస్‌వో విలియమ్స్ ఆధ్వర్యంలో తనిఖీలకు ఆదేశించారు. జేసీ ఆదేశాల మేరకు తొలుత గుంటూరు ఎంఎల్‌ఎస్ పాయింట్‌ని తనిఖీ చేయగా అక్కడ 50 క్వింటాళ్లకు పైగా బియ్యం స్టాక్‌లో తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీనిపై సమగ్ర నివేదికను ఆ రోజునే జిల్లా సరఫరాల అధికారి ఈ చిట్టిబాబు ద్వారా జేసీకి నివేదించారు. ఆ తర్వాత పిడుగురాళ్ల ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో మాచవరం మండలానికి సంబంధించి రెండు వేల కేజీల గోధుమపిండి వ్యత్యాసం కనిపించింది. ఈ రెండిటిపై డీఎస్‌వో పూర్తి వివరాలతో జేసీకి నివేదిక సమర్పించారు. రెండు నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కృతిక మంగళవారం సాయంత్రం గుంటూరు ఎంఎల్‌ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ త్రినాథ్ స్వామి, పిడుగురాళ్ల ఎంఎల్‌ఎస్ పాయింట్ డీటీ నాగూల్‌ని విధుల నుంచి తొలగించారు. గుంటూరు ఎంఎల్‌ఎస్ పాయింట్‌కు ఇన్‌చార్జ్‌గా పులిచింతల డిప్యూటీ తహసీల్దార్ పద్మని నియమించారు. పిడుగురాళ్లకు వేరొక అధికారిని నియమించారు. ఒకే రోజున ఇద్దరు సీఎస్‌డీటీలను సస్పెన్షన్ చేస్తూ జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు వెలువరించడం ఆ శాఖలో చర్చనీయాంశంగా మారింది.

కూరగాయల అమ్మకాలలో దళారుల హవా..!

- రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: కూరగాయల అమ్మకాలలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న దళారుల హవా కొనసాగుతోంది. కష్టించి పండించిన రైతు వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి, మార్కెట్లో వ్యాపారులకు ఎక్కువ ధరకు అమ్మే దళారి(కమీషన్) వ్యవస్థను ప్రభుత్వం నియంత్రించలేక పోతోంది. దీనికి సంబంధించి ఆంధ్రజ్యోతి జిల్లా సంచికలో 'దళారుల దగా' పేరుతో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కూరగాయల మార్కెట్లో కొనుగోల్లు, అమ్మకాల వివరాలను విజిలెన్స్ అధికారులు సేకరించారు. జిల్లాలో దళారులు సుమారు 400 మంది ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యాపారులు ఏటా ఒక్కొక్కరు సుమారు రూ.కోటి వరకు లావాదేవీలు కొనసాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మార్కెటింగ్ శాఖ హోల్ సేల్ వ్యాపారులను గుర్తించి లైసెన్స్‌లు ఇవ్వలేదు. హోల్ సేల్ వ్యాపారుల నుంచి మార్కెటింగ్ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చుట్టుగుంట సెంటర్‌లోని మార్కెటింగ్ శాఖ రాష్ట్ర కార్యాలయంలోని విజిలెన్స్ విభాగం కాని, రైతు బజారుల రాష్ట్రస్థాయి అధికారులు కాని దళారి వ్యవస్థను అదుపు చేయలేక పోతున్నారు. దళారులు లైసెన్సులు లేకుండా జీరో వ్యాపారం చేస్తున్నారు. దీంతో మార్కెటింగ్ శాఖ సుమారు రూ.5 కోట్లు ఆదాయం కోల్పోతుంది. జిల్లాలో కురగాయలు పండే కొల్లూరు, పెదవడ్లపూడి, తెనాలి, భట్టిప్రోలు, నారాకోడూరు, బాపట్ల, పిడుగురాళ్ల తదితర ప్రాంతాలలో రైతుల నుంచి, కూరగాయలు కొనే హోల్‌సేల్ వ్యాపారుల వివరాలను సేకరిస్తున్నారు. ఎక్కువ ధరకు కూరగాయలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నత అధికారులు ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో కూరగాయల మార్కెటింగ్ వ్యాపారులతో మార్కెటింగ్ శాఖ అధికారులు సమావేశం కాబోతున్నట్లు సమాచారం



నగరంపాలెం ఎస్‌బీఐ వద్ద ప్లకార్డులతో ఉద్యోగులు ఆందోళన

ఉద్యోగుల సమ్మెతో బ్యాంకుల మూత

గుంటూరు(విద్య): బ్యాంకు ప్రైవేటీకరణను నిరసనగా ఉద్యోగుల సమైక్య పిలుపు మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు మూత పడ్డాయి. గుంటూరు నగరంలోని ఎస్‌బీఐ వద్ద పెద్ద ఎత్తున ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. బ్యాంకు ఉద్యోగుల సంఘా కార్యదర్శి కిషోర్‌కుమార్, పీవీ రావు, శ్రీనివాసాచార్యులు, ఎ సలామ్, పీఎస్‌బీ వెంకటేశ్వరబాబు, మేడిద బాబురావు, స్టాఫ్ యూనియన్ డిప్యూటీ కార్యదర్శి పగడాల ప్రసాద్ తదితరులు ఆందోళనల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం బ్యాంకుల్ని క్రమంగా ప్రైవేటీకరణవైపు మళ్ళే విధంగా చర్యలు తీసుకుంటున్నదని ఆరోపించారు. తక్కువ వేతనాలతో ప్రైవేటు బ్యాంకుల ద్వారా శ్రమదోపిడి చేస్తున్నారని తెలిపారు. సామాజిక బ్యాంకింగ్, కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా బ్యాంకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఎగవేతదారులకు ఇచ్చే రాయితీలను ఖాతాదారులపై సర్వీస్ ట్యాక్స్ రూపంలో వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇటువంటి చర్యల వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకులు మూత పడుతున్నాయని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాంతీయ కార్యదర్శి సత్యనారాయణరావు మాట్లాడుతూ కోట్లు రుణాలు తీసుకుని చెల్లింపులు చేయడం లేదన్నారు. ఇందులో బడాపారిశ్రామిక వేత్తలు ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆఫీసర్స్ అసోసియేషన్ డీజీఎస్ కిషోర్‌కుమార్ ప్రసంగిస్తూ ప్రభుత్వమే ఏక పక్షంగా రుణాలు రద్దు చేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థల కోసమేబ్యాంకులు ఉన్నట్లు ప్రభుత్వం వ్యవహారిస్తోందని మరో నాయకుడు ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చేనెల 15న ఢిల్లీలో పెద్దఎత్తున ఆందోళన చేసి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్ళాలని భావిస్తున్నట్లు నాయకులు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా బ్యాంకులు మూత పడడంతో కోట్ల లావాదేవీలు నిలిచిపోయాయి. బ్యాంకులు మూత పడిన అనేక మంది ఆన్‌లైన్ చెల్లింపులకు మొగ్గు చూపారు. అనేక చోట్ల ఏటీఎంలు పనిచేయలేదు.


ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఉద్యోగుల ఆందోళన



పొన్నూరులో మంగళవారం చందన అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన ఏకశిల శ్రీ వీరాంజనేయస్వామి



చిలకలూరిపేటలో చవితి ఉత్సవాలకు కొలువుదీరిన గణనాథుడు



సత్తెనపల్లిలోని కొత్తపేటలో గణేష్ యువసేన ఆధ్వర్యంలో థర్మాకోల్ బబుల్స్‌తో ఏర్పాటుచేసిన వినాయకుని ప్రతిమ

ఏకాగ్రత, నిబద్ధతతో లక్ష్యసాధన

- యువత ఎందులోనూ తక్కువకాదు
- స్టాన్‌ఫర్డ్ ప్రొఫెసర్, బాలకుటీర్ పూర్వ విద్యార్థి డాక్టర్ కార్తీక్



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కార్తీక్

గుంటూరు (విద్య): విద్యార్థి దశలోనే ఇష్టమైన రంగాన్ని లక్ష్యంగా పెట్టుకుని, దానిని సాధించేందుకు ఏకాగ్రత, నిబద్ధతతో అడుగులు వేసినప్పుడే కచ్చితంగా విజయం వరిస్తుందని ప్రతిష్టాత్మక స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఎంపికైన, బాలకుటీర్ పూర్వ విద్యార్థి డాక్టర్ మిక్కినేని కార్తీక్ అన్నారు. గుంటూరులోని బాలకుటీర్ (బ్రాడీపేట)లో మంగళవారం ఆయన విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. చేసే ఏ పని అయినా ఇష్టంతో హృదయపూర్వకంగా చేస్తే గుర్తింపు తప్పకుండా వస్తుందన్నారు. తనకు ఎదురైన అనేక ఆటంకాలను అధిగమించి అవకాశాలను అందిపుచ్చుకున్నట్లు తెలిపారు. విద్యార్థి దశలో సృజనాత్మకత అంతర్లీనంగా ఉంటుందని దానిని గుర్తించి ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఇంట గెలిచి రచ్చగెలవాలనే పెద్దల సూక్తిని తానెప్పుడూ పాటిస్తానని చెప్పారు. మంచి మార్గనిర్దేశం, క్రమశిక్షణ, మనవతా విలువలు, వృత్తి పట్ల అంకిత భావం.. ఏ రంగంలో ఉన్నవారికైనా కచ్చితంగా అవసరమని చెప్పారు. నేటి యువత ఎందులోనూ తక్కువ కాదని, ప్రత్యేకించి భారతదేశ యువతకు ప్రపంచం గుర్తించే నైపుణ్యాలు ఉన్నాయని చెప్పారు. వాటిని ఇక్కడ ఉపయోగించి దేశాన్ని ముందుకు నడిపించాలన్నారు. తనకు విదేశీ యూనివర్సిటీ నుంచి అవకాశం వచ్చినా మూడేళ్లు మాత్రమే అక్కడ పనిచేస్తానని తరువాత దేశం తిరిగి వచ్చి ప్రభుత్వ సహకారంతో నవ్యాంధ్ర అభివృద్ధిలో భాగస్వామిగా మారతానని చెప్పారు. యువతలో కష్టించేతత్వం ఉంటే అమెరికాలో కంటే దేశంలోనే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. వైద్యవృత్తినే తీసుకుంటే మన జనాభాకు సరిపడా వైద్యులు ఇక్కడ లేరు. ఆ దిశగా అనేక అవకాశాలు యువత అందిపుచ్చుకోవచ్చన్నారు.

జీవితం ఎంతో విలువైనది

'ఇటీవల కాలంలో యువత, చిన్న పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధిస్తోంది. జీవితం ఎంతో విలువైనది, అందమైన జీవితాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకుని మరింత అద్భుతంగా జీవనయానం సాగించాలి. మనల్ని మనం ప్రేమించడంతోపాటు తల్లిదండ్రుల్ని, ప్రకృతిని, సమాజాన్ని ప్రేమించడం నేర్చుకోవాలి. అప్పుడు ఏ యువత ఇటువంటి దుస్సాహసానికి ఒడిగట్టదు' అని డాక్టర్ కార్తీక్ పేర్కొన్నారు.

బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎన్.మంగాదేవి మాట్లాడుతూ డాక్టర్ కార్తీక్ విజయం తల్లిదండులకేకాక, అమ్మ లాంటి బాలకుటీర్‌కు, ఉపాధ్యాయులకు, దేశానికి గర్వకారణమన్నారు. నేటి వ్యవస్థలో బాలలు ఎదుర్కొంటున్న మాసిక సంక్షోభానికి మహత్తరమైన మందును ఒక డాక్టర్‌గా కార్తీక్ కనిపెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్‌ను బాలకుటీర్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు జయశ్రీ, చేతన నిర్వాహకులు మరుద్వతి, ప్రణయజ, జి.రాజేశ్వరి పాల్గొన్నారు.

ఉచితంగా వైద్యం అభినందనీయం

- మంత్రి నక్కా ఆనందబాబు
- రాయపాటి రంగారావుకు అభినందనలు



రాయపాటి రంగారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి ఆనందబాబు, ఎమ్మెల్యే మోదుగుల, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ తదితరులు



రాయపాటి రంగారావుకు గజమాల వేస్తున్న ఎమ్మెల్సీ మాణిక్యవరప్రసాద్, కనపర్తి శ్రీనివాసరావు తదితరులు

గుంటూరు(పాతగుంటూరు): పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యసేవలను అందించడం అభినందనీయమని మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. రాయపాటి రంగారావు జన్మదినం సందర్భంగా గుంటూరు చుట్టుగుంట సెంటర్‌లోని పోలేరమ్మ దేవాలయం ప్రాంగణంలో తల్లి లీలావతి జ్ఞాపకార్థం రాయపాటి చారిటబుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనేక రకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యసేవలు అందక పేదలు సతమతమవుతున్న తరుణంలో రమేష్ హాస్పటల్ సౌజన్యంతో కార్పొరేట్ వైద్య సేవలను ఉచితంగా అందించడం ఆనందనీయమన్నారు. రంగారావు తన తండ్రిలాగా సేవా కార్యక్రమాలు చేసి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. పశ్చిమ శాసనభ్యుడు వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ గుంటూరులో మొట్టమొదటిగా ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించిన ఘనత రాయపాటికే దక్కుతుందన్నారు. రాయపాటి రంగారావు మాట్లాడుతూ ఆరోగ్యం బాగుంటే ఆలోచనలు బాగుంటాయని, ఆలోచనలు బాగుంటే సమాజం బాగుంటుందన్నారు. పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించమని తల్లి తనకు ఎప్పుడూ చెప్పేవారని, తన తల్లి బోధనల మేరకే తాను వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎనిమిది మంది వైద్యులు, 30 మంది పారా మెడికల్ సిబ్బందితో 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎండీ హిదాయత్, టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దాళి గిరిధర్, నగర అధ్యక్షుడు చందు సాంబశివరావు, చిట్టాబత్తుని చిట్టిబాబు, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే ఇంప్లాంట్ ధరల తగ్గింపు

- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా

గుంటూరు (మెడికల్): ఆధునిక వైద్యసేవలు సైతం పేదల దరిచేర్చాలనే ధ్యేయంతోనే మోకీళ్ల మార్పిడి ఆపరేషన్లలో వాడే నీ ఇంప్లాంట్ల ధరలు తగ్గించినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. అమరావతి రోడ్‌లోని హిందూ ఫార్మసీ కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బీఎంఆర్ హాస్పిటల్ ఎండీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి రూపొందించిన పోస్టర్‌ను ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌తో కలసి ఆయన ఆవిష్కరించారు. మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు జరిగిన మోకీలు మార్పిడి ఆపరేషన్‌లో డాక్టర్ నరేంద్రరెడ్డి కీలక వైద్యుడిగా పాల్గొన్నారని, గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో పేద రోగులకు పలు నీ ఇంప్లాంట్లను ఉచితంగా అందజేసినట్లు జేపీ నడ్డాకు వివరించారు. డాక్టర్ నరేంద్రరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ధరల తగ్గుదల నిర్ణయంతో మోకీలు ఆపరేషన్‌లపై రూ.25 వేలు నుంచి రూలక్ష వరకు ఖర్చు రోగులకు తగ్గినట్లు తెలిపారు. కాగా ఇంప్లాంట్ల ధరల తగ్గింపుపై రోగులకు సులువుగా అర్థమయ్యే రీతిలో పోస్టర్‌ను రూపొందించిన డాక్టర్ నరేంద్రరెడ్డిని, కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రులు జేపీ నడ్డా, కామినేని శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ ఎ మ్మెల్యేలు ఆకుల సత్యన్నారాయణ (రాజమండ్రి), విష్ణుకుమార్ రాజు (విశాఖ), ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఆర్ లక్ష్మీపతి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి రంగరాజు, డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 7 రాజధాని











కర్నాటి లక్ష్మీనరసయ్యకు సత్కారం

జయహో.. జానపదం

● అలరించిన నృత్య ప్రదర్శనలు ● అంగరంగ వైభవంగా ప్రపంచ జానపద దినోత్సవం

విజయవాడ కల్చరల్ : రసవర్ణ వేదం...రస రమ్య నాదం... సరసమయ వేషాలతో కళాకారులు పదం పదం కలిపి జనరంజకమైన జానపదాలను ఆవిష్కరించారు. డప్పు, తప్పెటగుళ్ల మోతలు.. గరగలు, కావడి వంటి ఆరాధ్య నృత్యాలు.. గ్రామీణ సంస్కృతిని తెలియజెప్పే విన్యాసాలు.. బుట్టబొమ్మలు తెలుగు కథాకేళి, శక్తి, భేతాళ వేషాలు ఒకటారెండా ఏకంగా 16 రకాల జానపద కళలు, 30 బృందాల నృత్య ప్రదర్శనలతో సంగీత కళాశాల ప్రాంగణం కళకళలాడింది. జయహో జానపదం అనేలా తెలుగు జానపదాలు ప్రేక్షకులను రంజిల్లజేశాయి. ఏపీ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సత్యనారాయణ పురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ప్రపంచ జానపద దినోత్సవం మంగళవారం అంగరంగవైభవంగా జరిగింది. వైజాగ్ నుంచి బాబ్జీ బృందం నెమలి నృత్యాలు ప్రదర్శించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన శంకరబృందం తప్పెటగుళ్లఓ అలరించగా ముదినేపల్లికి చెందిన సీహెచ్.రాంబాబు బృందం డప్పులతో విన్యాసాలు చేశారు. నగరానికి చెందిన గోపి బృందం పులివేషాలు, కడపకు చెందిన ఓబులేష్ బృందం చెక్క భజనలతో సంకీర్తనా గానాలకు చిందువేశారు. వైజాగ్‌కు చెందిన భాషా షాహిమ్ బృందం బుట్టబొమ్మల వేషాలు, గౌరయ్య బృంద బేతాళ, శక్తివేషాల ఆహ్లాదపరిచే నృత్యాలతో కనువిందు చేశారు. కడపకు చెందిన బండారు ఆంజనేయుల బృందం పిచ్చుగుంట్ల కథ ఆకట్టుకుంది. 'గల్ గల్ సప్పుల్ల గాజుల్ తెస్తానే.. రంగూరంగూల రైకల్ తెత్తానే.. మంజులా మనసు పడితినే..' అంటూ సాగిన తెలుగు జానపదాల బాణీలకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ముచ్చటగొల్పాయి. సాంస్కృతిక రాయబారి జె.అంబికా ప్రదర్శించిన 'పల్లె ఉత్సవాల' నృత్యం అదరహో అనిపించింది. యల్లా జోష్యుల అనురాధ బృందం - గల్ గల్ గల్ గజ్జెల చప్పుళ్ల అంటూ జానపదం, తయ్యోం తత్తయం అంటూ గిరిజన సంప్రదాయ నృత్యంతో అలరించారు. పల్లె పల్లెను చూడు మా పల్లెనుచూడు అంటూ శైలశ్రీ బృందం, ఆరాధ్య నృత్యాలు కరగాలు, కావడి నృత్యాలతో మావులూరి త్రినాధాచారి, పిళ్లా ఉమామహేశ్వర పాత్రుడు చేసిన నృత్యాలు నేత్రపర్వంగా సాగాయి. నాట్యాచార్యుడు ఘంటసాల పవన్‌కుమార్ జాలరి వేషంతో అభినయంతో ముగ్ధుల్ని చేశారు. పద్మశ్రీ హేమంత్ బృందం కోటికోటిదండాలు కొండ దేవరా అంటూ గిరిజన ఆరాధన ఉత్సవాన్ని ప్రదర్శించగా యువనర్తకి లేఖ్యాభరణి, సెసైభారత్ లేరా వీరా అంటూ జానపద దేశభక్తి గీతానికి నర్తించి అలరించారు. ధూపాటి శ్రీదేవి బృంద కోలాటం ఆకట్టుకుంది. బిఆర్ టిఎస్ రోడ్డులో జానపద కళాకారులు ఘంటసాల కళాశాల వరకు శోభాయాత్ర నిర్వహించారు.

ప్రముఖ జానపద కళాకారులు, ప్రజానటుడు కర్నాటి లక్ష్మినరసయ్యను రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖపు రాతన సంచాలకుడు డాక్టర్ డి.విజయభాస్కర్ సత్కరించారు. ఈ సందర్భంగా సంచాలకుడు డాక్టర్ డి.విజయభాస్కర్ మాట్లాడుతూ కూచిపూడితో పాటు జానపదాన్ని మరింత ఆదరించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్ష అన్నారు. కర్నాటి మాట్లాడుతూ ప్రేక్షక చప్పట్లే జానపద కళాకారుల గుండె చప్పుళ్లు అన్నారు. జానపదం ప్రపంచానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో నాట్యాచార్యుడు కేవీ సత్యనారాయణ పాల్గొన్నారు. నాట్యాచార్యుడు సురేంద్ర నాథ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



ఉప రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు

● 2.25 లక్షల ఇళ్లకు పునాదిరాయి వేయనున్న వెంకయ్యనాయుడు

● పైలాన్ ఆవిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం

● పరిశీలించిన మంత్రి కామినేని

ఆంధ్రజ్యోతి, గుంటూరు/తుళ్లూరు : ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) పథకం కింద రాష్ట్రానికి మంజూరైన 2.25 లక్షల పట్టణ ప్రాంతాల ఇళ్లకు ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పునాదిరాయి వేయనున్నారు. ఈ నెల 26న వెలగపూడి సచివాలయంలో ఆయన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించనుంది. ఆ కార్యక్రమానికి కంటే ముందుగా అక్కడే ఇళ్ల పథకం పైలాన్‌ను ఆయన ఆవిష్కరిస్తారు. ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా యంత్రాంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆదేశాలు అందాయి. ఆ మేరకు కలెక్టర్ కోన శశిధర్ నిత్యం అధికారులతో మాట్లాడుతూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వెంకయ్యనాయుడు రాష్ట్రానికి భారీ సంఖ్యలో ఇళ్లను మంజూరు చేశారు. దీంతో లబ్ధిదారులకు గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడి రూపంలో రూ.250 లక్షల నగదు చేతికందుతోంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇళ్ల నిర్మాణాలు బాగా ఊపందుకొన్నాయి. నివేశన స్థలాలు లేని వారి కోసం జీ+3 భవనాలను నిర్మిస్తున్నారు. వీటికి కూడా సబ్సిడీని అందజేస్తున్నారు. వెంకయ్యనాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నపుడు రాష్ట్రానికి పీఎంఏవై కింద 2.25 లక్షల ఇళ్లను మంజూరు చేస్తూ ఫైలుపై సంతకం చేశారు. ఆ ఇళ్లకు శనివారం ఆయన చేతుల మీదగానే పునాదిరాయి వేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించారు. వెలగపూడిలో నిర్మించిన హెలిప్యాడ్‌కు సమీపంలోనే పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి కామినేని , కలెక్టర్ శశిధర్

తెనాలిలో ఆలపాటి వెంకట్రామయ్య విగ్రహావిష్కరణ

ఉప రాష్ట్రపతి శనివారం మధ్యాహ్నం వెలగపూడిలో తన పర్యటనను ముగించుకొని మూడు గంటలకు బయలుదేరి హెలికాప్టర్‌లో తెనాలికి చేరుకొంటారు. అక్కడ ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా వెంకట్రామయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. చావాస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు పర్యటన ముగించుకొని విజయవాడకు తిరుగు ప్రయాణమౌతారు. వెలగపూడి సచివాలయం వద్ద వేదిక నిర్మించనున్న ప్రాంతాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కోన శశిధర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, సీఆర్‌డీయే కమిషనర్ చెరుకూరి శ్రీధర్, లాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవ రావు, తహసీల్దార్ సుధీర్‌బాబు, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు పరిశీలించారు.

వైద్య విద్యను బలోపేతం చేస్తాం

- పీజీ, యూజీ సీట్లను పెంచుతాం
- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్లడి
- గుంటూరులో యూపీహెచ్‌సీ సందర్శన

గుంటూరు (మెడికల్): వైద్య విద్యను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్రంలో మోదీ సర్కార్ చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్లడించారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో మంగళవారం వైద్య బోధన సిబ్బంది, విద్యార్థులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ (అడ్మినిస్ట్రేషన్) డాక్టర్ ఎం పర్నీకుమార్ అధ్యక్షత వహించారు. పీజీ స్థాయిలో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంచేందుకు భారత వైద్య మండలితో చర్చిస్తున్నట్లు నడ్డా తెలిపారు. మూడేళ్ల కాలంలో ఐదు వేల పీజీ సీట్లు పెంచినట్లు వివరించారు. స్టెంట్, నీ ఇంప్లాంట్ ధరలు తగ్గించినట్లు చెప్పారు. 270 రకాల అత్యవసర, నిత్యవసర మందుల ధరలపై నియంత్రణ విధించినట్లు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని రాష్ట్రాల్లో ఎయిమ్స్ నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కూ ఎయిమ్స్ మంజూరైందన్నారు. పీఎం డయాలసిస్ యోజన పథకం కింద దేశంలో 400 డయాలసిస్ యూనిట్లను ప్రారంభించినట్లు తెలిపారు.



కేంద్ర మంత్రి జేపీ నడ్డాను సత్కరిస్తున్న డీఎంఈ సుబ్బారావు, ప్రిన్సిపాల్ సుబ్బారావు

వినతుల వెల్లువ

వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎన్.సుబ్బారావు ప్రసంగిస్తూ మూడేళ్లల్లో ఏపీకి కొత్తగా నాలుగు వైద్య కళాశాలలు, 500 పీజీ సీట్లు, 800 ఎంబీబీఎస్ సీట్లు పెరిగినట్లు తెలిపారు. జీఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ జీ సుబ్బారావు మాట్లాడుతూ ఎంసీఐ నిబంధనల ప్రకారం జీఎంసీకి సెంట్రల్ రీసెర్చ్ ల్యాబ్‌ను మంజూరు చేయాలని కోరారు. వైరాలజీ ల్యాబ్, స్కిల్ ట్రైనింగ్ సెంటర్, రీజనల్ కంటి వైద్యశాల, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం ఏర్పాటుకు సహకరించాలన్నారు. కొత్తగా 44 పీజీ సీట్లు మంజూరుకు ఆమోదం లభించేలా కృషి చేయాలని కోరారు. విశాఖపట్నం బీజేపీ శాసనసభ్యుడు విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ విశాఖలోని కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో పెద్ద సంఖ్యలో డాక్టర్లు, స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అనంతరం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, వైద్య విద్యార్థులు, బోధన సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడారు. వైద్య బోధన రంగంలో ఉన్న డాక్టర్లకు యూజీసీ పేస్కేల్ అమలు చేయాలని, పీజీ సీట్లు, ఎంబీబీఎస్ సీట్లు పెంచాలని, ప్రివెంటివ్ క్లినిక్స్ ప్రారంభించాలని పలువురు వైద్యనిపుణులు చేసిన సూచనను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా ఆలకించారు. అనంతరం నడ్డాను ప్రిన్సిపల్ సుబ్బారావు, జీజీహెచ్ సూపరింటెంట్ డీఎస్ రాజునాయుడు, ప్రభుత్వ వైద్యుల సంఘం తరపున అధ్యక్ష, కార్యదర్శులు కె శాంతయ్య, డీఎస్ఎస్ శ్రీనివాస ప్రసాద్ సత్కరించారు. అనంతరం గుంటూరు వైద్య కళాశాలలో వైద్య బోధన సిబ్బంది, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

యహా సబ్‌తో ఠీక్ హైనా!

ఆప్ కా థందరుస్తి కైసే హై...యహా సబ్‌తో ఠీక్ హైనా.. అంటూ కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా రోగులను ఆప్యాయంగా పలుకరించారు. శ్రీనివాస రావుతోటలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాన్ని (ఎలక్ట్రానిక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్)ను మంగళవారం ఆయన సందర్శించారు. కేంద్రంలో చిన్నారుల టీకాల కోసం వచ్చిన తల్లులతో ఆయన మాట్లాడారు. తొలుత రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ అరుణకుమారి, ఆ శాఖ కమిషనర్ సుజాత శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టీ రమేష్, నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ, అపోలో సంస్థ ప్రతినిధులు, కేంద్ర మంత్రి నడ్డాకు స్వాగతం పలికారు. కేంద్రంలో అందిస్తున్న సేవలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ సుజాత శర్మ మాట్లాడుతూ ఆన్‌లైన్ పేషెంట్ రిజిస్ట్రేషన్, టెలి మెడిసిన్, ఉచిత వైద్యపరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ వంటిని చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో వేచి ఉన్న రోగులతో కేంద్ర మంత్రి నడ్డా సంభాషించారు. అనంతరం నడ్డా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు లభిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరపున ఏపీకి అందాల్సిన అన్ని రకాల సాయం అందిస్తామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ కె బాబ్జీ (అకడమిక్), టీడీపీ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి, ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ ఆర్.లక్ష్మీపతి, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఏపీ/తెలంగాణ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, డాక్టర్ ఎంఎస్ రాజు, డాక్టర్ నల్లూరి మురళీకృష్ణ, డాక్టర్ ఐ బాబ్జీ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ వాసుదేవ, అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, వైద్యాధికారి సరోజిని, డెమో అధికారి రాజేశ్వరి, డిప్యూటీ డెమో జీ రామచంద్రుడు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో నూతన వైద్య భవనాలు ప్రారంభం

తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన నూతన వైద్య భవనాలను ప్రజలు వినియోగించుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. తాడికొండలో నూతనంగా రూ.నాలుగు కోట్లతో నిర్మించిన ఓపీ బిల్డింగ్ మెడికల్ ఆఫీసర్స్ క్వార్టర్స్, వైద్య విద్యార్థుల డార్మెటరీ రూమ్‌లను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య విద్యార్థులు ఇక్కడే ఉండి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడానికి ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫాతిమా కళాశాలకు సంబంధించిన విషయం కోర్టులో ఉన్నది కనుక కోర్టు ఎటువంటి తీర్పు ఇస్తుందోదాని ప్రకారం ప్రభుత్వం నడుచుకుంటామని తెలిపారు. ఈ విషయంపై కేంద్రమంత్రితో మాట్లాడానని త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. వైద్య విద్యార్థుల పట్ల ప్రభుత్వం వ్యతిరేకం కాదన్నారు. వారికి న్యాయం చేస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యామ్‌కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ ఆర్.లక్ష్మీకాంతం, కలెక్టర్ కోన శశిదర్, జడ్పీ వైస్ ఛైర్మన్ వడ్లమూడి పూర్ణచంద్రరావు, రాయపాటి శ్రీనివాసరావు, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో ఇన్‌చార్జి డాక్టర్ రమేష్, గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ జి.సుబ్బారావు, ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ, బండ్లమూడి సాంబశివరావు, కోట సాంబశివరావు, సర్పంచ్ నూతక్కి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా, రాష్ట మంత్రి కామినేని, చిత్రంలో కలెక్టర్ శశిధర్

జీవో 279 రద్దు చేయాల్సిందే..!





ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సంఘీభావం తెలుపుతున్న వివిధ సంఘాల జేఏసీ నేతలు

- కదం తొక్కిన పారిశుధ్య కార్మికులు
- ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ భారీ ర్యాలీ
- సంఘీభావం తెలిపిన సంఘాల నేతలు

విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 279 కార్మికుల భవిష్యత్‌ను దెబ్బతీసే విధంగా ఉందంటూ పారిశుధ్య కార్మికులు రోడ్డెక్కారు. సీఐటీయూ అనుబంధ సంఘాలు, మున్సిపల్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) నేతృత్వంలో చలో విజయవాడ ర్యాలీ, ప్రదర్శనకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా కార్మికులు తరలి వచ్చారు. వివాదాస్పద జీఓ 279 అమలును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రైల్వేస్టేషన్ నుంచి గాంధీనగర్ ధర్నాచౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాలతో పాటు వివిధ మున్సిపల్ అనుబంధ కార్మిక సంఘాల జేఏసీ నేతలు ర్యాలీలో పాల్గొని కార్మికులకు పూర్తి మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఐటీయూ జనరల్ సెక్రటరీ ఎంఏ గఫూర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం కట్టు బానిసలుగా చూస్తోందన్నారు. సమాన పనికి సమాన వేతనం, 279 జీఓ రద్దు వంటి ప్రధాన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని చెప్పారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేష్ మాట్లాడుతూ జీఓ రద్దు కోరుతూ కార్మికులు సమ్మెచేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చలో విజయవాడ ర్యాలీ, ప్రదర్శనకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర నాయకుడు సీహెచ్ బాబురావు మాట్లాడుతూ కార్మికుల పక్షపాతినని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పచ్చి కార్మిక వ్యతిరేకవాది అన్నారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలతో విసుగు చెందిన కార్మికులు కడుపుమండి రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చిందని తెలిపారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని జేఏసీ నేతలు ఈ సందర్భంగా హెచ్చరించారు. ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నసుమారు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటుచేశారు. ర్యాలీ, ప్రదర్శనలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు సామ్రాజ్యం, ఏఐటీయూసీ నేతలు, మున్సిపల్ జేఏసీ నేతలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగుల విధివిధానాలపై శిక్షణ



మాట్లాడుతున్న ఆలిండియా లాయర్స్ యూనియన్ సెక్రటరి ఎన్.శ్రీనివాసరావు

బాపట్ల : ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల సంస్థలో ఉద్యోగుల విధివిధానాలపై రెండురోజుల శిక్షణా తరగతులను నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన శిక్షణకు ఆలిండియా లాయర్స్ యూనియన్ సెక్రటరి ఎన్.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగుల బాధ్యతలు గురించి తెలియజేశారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు విషయ పరిజ్ఞానం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని వివిధ హోదాలలో ఉన్న పలువురు ఉన్నతస్థాయి వ్యక్తుల ద్వారా శిక్షణ ఇప్పించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బాధ్యతలు, ప్రత్యేకతలు, క్రమశిక్షణా చర్యలు, భారతారాజ్యాంగంలోని అధికరణం 311, విచారణాధికారికి గల విస్తృతాధికారులు, బాధ్యతలు, అవినీతి నిరోధకశాఖ కేసులు గురించి పలువురు తెలిపారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి అధ్యక్షత వహించగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ అధికారి కె.శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ కె.కృష్ణారావు, న్యాయవాదులు ఎం.ఉపేంద్ర, సార్వభౌమరావు, కాకినాడ రాజీవ్‌గాంధీ లా ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ పివి.త్రినాధ్, మేడపాటి రామిరెడ్డి తదితరులు పాల్గొని శిక్షణనిచ్చారు.

అధ్యయనంతోనే మనుగడ సాధ్యం



డిజిటల్ టెక్నాలజీపై సదస్సులో మాట్లాడుతున్న టీసీఎస్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం

గుంటూరు(విద్య): నిరంతర అధ్యయనంతోనే సాంకేతిక విద్యార్థులు మనుగడ సాగించగలరని టీసీఎస్ ప్రతినిధి ఎ.సుబ్రహ్మణ్యం అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో మంగళవారం డిజిటల్ టెక్నాలజీపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కృత్రిమ మేధస్సు కారణంగా రానున్న రోజుల్లో ఉద్యోగాలకు కోత పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రోబో టెక్నాలజీ, ఐవోటి, క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్‌డేటా వంటి అంశాల్లో విద్యార్థులు నైపుణ్యం సాధించాలన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. మరో ప్రతినిధి సీహెచ్ రిచర్డ్ కింగ్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత అంశాల్లో ప్రత్యేకత చాటుకోవాల్సి ఉందన్నారు. అలాంటి వారికి మాత్రమే కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని విశ్లేషించారు. సామర్థ్యం, భావోద్వేగ మేధస్సు, సంప్రదింపులు సాగించే శక్తి యువతకు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ వి.మధుసూదనరావు, ఐటీ సర్వీసెస్ డీన్ డాక్టర్ కేవీవీ కృష్ణకిషోర్, ఆంగ్ల మాధ్యమ అధ్యాపకులు ఎ.శారద పాల్గొన్నారు.

ర్యాగింగ్ రహిత వర్సిటీగా నిలుపుదాం

- ర్యాగింగ్‌కు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు
- వైస్‌చాన్సలర్ ఆచార్య రాజేంద్రప్రసాద్

ఏఎన్‌యూ : విద్యార్థులు స్నేహభావంతో ఉండి సీనియర్, జూనియర్ విద్యార్థులు ఐకమత్యంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో ఏఎన్‌యూని ర్యాగింగ్ రహిత వర్సిటీగా నిలుపుదామని వైస్‌చాన్సలర్ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో యాంటి ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి ఆచార్య రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ర్యాగింగ్‌ను ప్రోత్సహించినా, పాల్పడినా వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, వారినిక ఎవరూ రక్షించలేరని తెలిపారు. తల్లి దండ్రులు విద్యార్థులపై పెట్టుకున్న ఆశలను వమ్ము కానీయవద్దని అన్నారు. వర్సిటీలో పరిశోధన, క్రీడావసతి సదుపాయాలు మెండుగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్సిటీలో ర్యాగింగ్ కేసు నమోదు అయితే యూజీసీ నిధులు తగ్గిపోతాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతోపాటు వర్సిటీ భవిష్యత్తు కూడా దెబ్బతింటుందన్నారు. ర్యాగింగ్ అనే పదానికి సుదీర్ఘమైన అర్థం అవుందన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ మాట్లాడుతూ యాంటి ర్యాగింగ్‌పై తరగతులు నిర్వహించడం దురదృష్టకరంగా భావించాలన్నారు. జూనియర్ విద్యార్థులను సోదర భావంతో సీనియర్ విద్యార్థులు అభిమానించాలని, స్నేహభావం కలిగి ఉండాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో చదవడం అదృష్టంగా భావించాలని కోరారు. గుంటూరు రూరల్ డీసీఆర్‌బీ డీఎస్పీ లక్ష్మయ్య మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశాదీపాలుగా విద్యార్థులు ఉండాలన్నారు. చదువుతోపాటు సాంఘిక అంశాలపై దృష్టి సారించాలన్నారు. చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలన్నారు. విలువలు కలిగిన జీవితాలతో నవ జీవన మార్గంలో విద్యార్థులు నడవాలన్నారు. జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి ఎల్.తేజోవతి, సైకియాట్రిస్టు డాక్టర్ డి.ఫణిభూషణ్, సైకాలజిస్టులు డాక్టర్ కె.సురేష్‌కుమార్, డాక్టర్ విమల, ఓఎస్‌డీ ఆచార్య కె.రోశయ్య, ఇంజనీర్ డీన్ ఆచార్య సిద్ధయ్య మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా ర్యాగింగ్ చేయబోమని, పాల్పడబోమని విద్యార్థుల చేత ప్రిన్సిపల్ ఆచార్య డి.శ్రీనివాసరెడ్డి ప్రమాణం చేయించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వీసీ రాజేంద్రప్రసాద్, అతిథులు



ఉద్యోగావకాశాలు

- **టీం లీడర్స్ (5)** స్త్రీ/పు కావలెను. జీవితంలో బాగా డబ్బు సంపాదించి స్థిరపడాలనే లక్ష్యం బలంగా ఉన్నవారు మాత్రమే. ఫోన్ : 7207247457, 7901515379
AJG-387030

- **ప్రముఖ ఫైనాన్స్** కంపెనీలో పనిచేయుటకు ఆసక్తి గల యువతీ/ యువకులు కావలెను. Qul : Inter, Degree, P.G. Sal : above 10K. సంప్రః ఫోన్ : 8885385960
AJG-400684

- **గుంటూరు, ఆటోనగర్‌లోని** పెట్రోలు బంకు నందు పని చేయుటకు అకౌంటెంట్ (M/F), పంప్ బాయ్స్ / గర్ల్స్ మరియు క్లీనింగ్ కొరకు (M/F) కావలెను. ఫోన్ : 8074546302, 8686308734
AJG-400682

- **గుంటూరులోని** నిరుద్యోగులకు, ఉద్యోగులకు మా Wellness Solutions నందు 42 మందికి P/T, F/T అవకాశాలు. సంప్రః 9492057627, 9705258014.
AJG-400662

- **WANTED SALES** MEN FOR SMART LIFE SHOWROOM (BSA HERCULES) 13TH LANE, 2ND CROSS ROAD, ARUNDALPET, GUNTUR. CONT : 9849250250
AA-137

- **WANTED GYM** TRAINER (MALE/ FEMALE) RECEPTIONIST FOR SMART LIFE GYM MAIN ROAD, BRUNDAVAN GARDENS, GUNTUR. CONT : 9849250250
AA-138

- **Required Delivery** Riders for online food delivery (ordering) company. Part time/ Full time. Ph : 9603411717, 0863-2232322
MA-1135

- **Wanted Computer** Hardware Engineers-2, Printer Engineers-2, Female call co-ordinators-2 & Marketing Executives-2 No's to work in DIGITAL WORLD at Guntur. Cont : 8179293513
NAM-339

- **అభినందన అవెన్యూస్** ప్రైవేట్ (లి) నందు S.O, D.O, DMగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ/యువకులు కావలెను. వయోపరిమితి లేదు. జీతం+కమీషన్‌లో అధిక ఆదాయం. ఇంటర్వ్యూ : 2/9/2017, లక్ష్మీపురం మెయిన్‌రోడ్, HDFC బ్యాంక్ ఎదురు, గుంటూరు. సెల్ : 9347675141
AJG-400433

- **శ్రీరామ్ సిటీ** యూనియన్ ఫైనాన్స్(లి) తెనాలి బ్రాంచి నందు పనిచేయుటకు యువతీ / యువకులు కావలెను. 27సంః లోపు Q: డిగ్రీ, S: 12 వేలు. TA+DA+అలవెన్స్‌లు. ఇంటర్వ్యూలు జరుగుచున్నవి. ఫోన్ : 9000883264
AJG-400426

- **కేవలం 90 రోజుల** IIBF వారి DBF ట్రైనింగ్ ప్రోగ్రామ్‌తో డిగ్రీ, బి.టెక్ విద్యార్థులకు ఖచ్చితమైన బ్యాంకు ఉద్యోగాలు కల్పించబడును. Ph : 9059607205, 9030290111
AJG-400669

- **B.Tech, M.Tech,** M.B.A, డిగ్రీ వారికి వెల్‌నెస్ సొల్యూషన్ కంపెనీలో P/T, F/T అవకాశాలు కలవు. స్పాట్ జాయినింగ్. సంప్రః 9121345970, 8008879920
MA-1126

- **ప్రముఖ కాల్ సెంటర్‌లో పనిచేయుటకు** స్త్రీ / పు 90 మంది కావలెను. అర్హత 10th - PG జీతం : 9000/- (P.M.) సంప్ర : Dial Institutions Cell: 94941 78611
AJB-0014

- **APSP(R)** సంస్థ కంపెనీలో కొత్త ఆఫీస్‌ల్లో గుంటూర్, తెనాలి, మాచర్ల, రేపల్లె, NS పేట, సత్తెనపల్లి మండలాల్లో TM,AM,BM గా జాబ్ చేయుటకు 7-డిగ్రీ, ITI P/F 18-24 సంః లోపు యువకులు కావలెను. నోఫీ, రూంఫ్రీ. సంప్ర: 8074005538, 9676126200
AJW-5948

- **ప్రూఫ్‌రీడర్స్/కాపీరైటర్స్** కావలెను. MA ఇంగ్లీష్/తెలుగు, తెలుగు టూ ఇంగ్లీష్, ఇంగ్లీష్ టూ తెలుగు ట్రాన్స్‌లేషన్ చేయగల సామర్థ్యం. సంప్రః ఇండస్ కమ్యూనికేషన్స్, 5/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 98499 83695
KC-985

రియల్ ఎస్టేట్

- **A.P. మొట్టమొదటిగా** వినుకొండ మునిసిపాలిటీ గవర్నమెంటు నిర్ణయించిన ధరకే కేవలం గజం-999 రూ.లకే స్పాట్ పేమెంటు కట్టినవారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు కావలెను. ఫోన్ : 9642509986
AJG-400284

PLOTS FOR SALE

- **చిలకలూరిపేటకు 8 కి.మీ.,** మార్టూరుకు 3 కి.మీ. NH 16(Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/వాయిదాల సౌకర్యం కలదు. ఫోన్ : 9949911691, 7382081040
AJG-400681

అద్దెకు

- **గుంటూరు సిటీ నందు** చేబ్రోలు హనుమయ్య కంపెనీ వెనుక విజ్ఞాన్ స్కూల్ దగ్గర 2BHK అన్ని సౌకర్యాలు కల్గిన ఇండిపెండెంట్ House అద్దెకు కలదు. సంప్రః 9704068863, 0863-2333666
AJG-400665

కమర్షియల్

- **గుంటూరులో అత్యంత** రద్దీ అయిన అమరావతిరోడ్డు నందు కమర్షియల్ కాంప్లెక్స్, రామబిల్డింగ్ పక్క సందులో 40x60 కొలతలతో బ్యాంకులు, రియల్‌ఎస్టేట్ ఆఫీసులకు, సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, రెస్టారెంట్లకు అద్దెకు ఇవ్వబడును. సంప్రః 9848357471, 9948918952
AJG-400701

లోన్స్

- **DHPPL NBFC** Company registered by RBI .Provides Agriculture, Business, Project, Personal, Education, Mortgage Loans, Contact : 7087000606
AJH-281

గోల్డ్ ఫైనాన్స్

- **బంగారం బ్యాంకులలో** ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి, మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. ఫోన్ : 7093920022
AJG-400676

- **బంగారం బ్యాంకులలో,** ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517
AJB-398653

- **బంగారం బ్యాంకులలో** ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777
AJB-392174

మీ సర్టిఫికెట్స్ పోయినవా

- **మీరు పోగొట్టుకున్నా/ కాలిన/** చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ మొః సర్టిఫికేట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్. స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 9849185616,
AJG-400685

రిపేర్స్

- **LED, LCD, ఫ్రిజ్జులు, AC లు** అన్ని కంపెనీలు సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCD లు. సోని ఎలక్ట్రానిక్స్. సెల్ : 74163 46036
AJB-398706

పోయినవి

- **పాస్‌పోర్ట్ పోయినది.** షేక్ అలి S/o షేక్ చాంద్ సాహెబ్ అనువారికి చెందిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం J0251311 తెనాలి మారిస్‌పేట నుండి పినపాడులో ఇంటి దగ్గరకు వెళ్ళే దారిలో పోయినది. దొరికినచో ఈ నెంబరుకు తెలుపగలరు. షేక్ అలి, సెల్ : 9177760410
AJG-400434

CHANGE OF NAME

- **I,** LIAQUAT ALI MOHAMMAD S/o MOHAMMAD SHARIEFF, Qualification : B.Com., Occupation : Business, shall henceforth be known as MOHAMMAD LIYAKHAT ALI. Ph : 9848418718
AJG-387031

ఎడ్యుకేషన్

- **సెప్టెంబరు 3న** జరిగే ఒకే సంః 2 1/2 సంఃలలో B.Sc, BA, B.Com, B.Tech, MBA, D.Ed, (16-18) ఇంటర్, 10th లను పాస్ గ్యారంటీతో పొందుటకు 28-8-17లోగా సంప్రః 9346446079
AJG-400345

- **Inter / Degree** One Sitting, Direct 10th., B.E., B.Tech., MCA., M.B.A., B.Ed., M.Ed B.A.,Bcom., Diplom&P.G. Cont: 8184804474, 9573886603
AJN-75

సెల్‌ఫోన్ శిక్షణ

- **సొంతంగా షాపు పెట్టుకునే** విధంగా సెల్‌ఫోన్ రిపేరు 2, 3 నెలల్లో తెలుగులో నేర్పబడును. సచిన్ సెల్ టెక్నాలజీ, 3/1, బ్రాడీపేట, గుంటూరు. 9849807659.
AJG-400409

ఆయుర్వేద వైద్యం

- **మోకాళ్ళ నొప్పులకు** కీళ్ళు మార్పిడి ఆపరేషన్ లేకుండా కీళ్ళు వంగకపోయిన శబ్దంవస్తున్న వేదాంతం వారి మదుర మూలిక ఆయిల్‌తో 7 రోజులలో నివారణ. సెల్ : 9533148671
AJG-400432

- **అంగస్థంబన లేకపోవడం,** సెక్సులో ఎక్కువ సేపు చేయలేక పోవడం, అంగం లావుగా, ధృడంగా, బలంగా ఉండుటకు అద్భుతమైన వనమూలికా ఔషదం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును. సెల్: 84650 56299
AJB-398702

జ్యోతిష్యం

- **శ్రీ లక్ష్మిప్రభ జ్యోతిష్యాలయం వాస్తు,** జాతకం, జ్యోతిష్యం, విద్యా, వివాహం, విదేశీ ఉద్యోగం, ఆర్థిక, మానసిక, వ్యాపారం, కోర్టు, ఇంటి సమస్యలకు రెమిడిస్ గొర్లె సృతనారాయణ సిద్ధాంతి, గుంటూరు. 9492533437.
AJG-400333

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

సూక్తి

మనకోసం చేసే పని మనతోనే అంతరించిపోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.


జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పదాలు కనుక్కోండి



ASTER
CROCUS
DAFFODIL
DAISY
GERANIUM
HONEYSUCKLE
LAVENDER
LILAC
IVY
MARIGOLD
ORCHID
PANSY
SUNFLOWER
TULIP
VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'దుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల బారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

జంతర్‌మంతర్

1. షృభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరత్స ▸ ....

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసా హారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్!
టీచర్ : !!!!!!!!


జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం

చెప్పగలరా? :
సున్నా

బొమ్మ గీయండి



రంగులు అద్దండి



నీట్ కౌన్సెలింగ్‌లో ఏపీ విద్యార్థులకు అన్యాయం

కేంద్ర మంత్రి నడ్డాకు మెడికోల ఫిర్యాదు

గుంటూరు (మెడికల్): జాతీయ స్థాయిలో జరుగుతున్న నీట్ కౌన్సెలింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైద్య విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, తమకు న్యాయం చేయాలని గుంటూరు వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం జింకానా ఆడిటోరియంలో మెడికోలు ఈ మేరకు కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. నీట్ కౌన్సెలింగ్‌లో జాతీయ స్థాయి వైద్య సంస్థల్లో, డీమ్డ్ మెడికల్ యూనివర్శిటీల్లో ప్రవేశం కల్పించకుండా ఏపీ వైద్య విద్యార్థులపై అనర్హత విధించినట్లు వారు వివరించారు. దీని వల్ల ఇప్పటికే ముగిసిన తొలి విడత కౌన్సెలింగ్‌లో ఏపీకి చెందిన 70 మంది ప్రతిభ గల వైద్య విద్యార్థులు నష్టపోయినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 371 డీ ప్రకారం ప్రతిభ గల విద్యార్థులకు దేశంలో ఏ వైద్య సంస్థలోనైనా ప్రవేశం పొందే అధికారం ఉందని, దీనికి విరుద్ధంగా నీట్ కౌన్సెలింగ్‌లో మాత్రం ఏపీ విద్యార్థులపై అనర్హత వేటు వేస్తున్నట్లు వారు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తానని కేంద్ర మంత్రి నడ్డా విద్యార్థులకు హామీ ఇచ్చారు.



కేంద్ర మంత్రి నడ్డాకు వినతిపత్రం అందజేస్తున్న వైద్య విద్యార్థులు

సృజనకు స్వాగతం!

● డాక్టర్ అబ్దుల్ కలాం ఇగ్నైట్- 2017 అవార్డుల పోటీ
● ఆన్‌లైన్‌లో ఎంట్రీల సమర్పణకు ఈ నెల 31 ఆఖరు తేదీ
● బాలలూ సిద్ధంకండి





చిలకలూరిపేట అర్బన్ : విద్యార్థులు, బాలలు తమ సృజనాత్మక సాంకేతిక ఆలోచనలను ఆవిష్కరించేందుకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) అవకాశం కల్పిస్తోంది. దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్-2017 పేరిట జాతీయస్థాయి అవార్డులు అందించనున్నారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ అనేది కేంద్ర సాంకేతిక శాఖకు చెందిన స్వయం ప్రతిపత్తి సంస్థ. ఇది హనీబీ నెట్‌వర్క్, ఎస్ఆర్ఐఎస్టీ, సీబీఎస్సీ సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. 2008 నుంచి ఈ పోటీలను ఈ సంస్థ పర్యవేక్షిస్తోంది. తొమ్మిదేళ్ల కాలంలో 201 అవార్డులను ప్రదానం చేశారు. ఈ కాలంలో 1,54,500 ప్రవేశ దరఖాస్తులు వచ్చినట్టు వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు.

కలాం జయంతిని పురస్కరించుకుని...

ప్రతియేటా అక్టోబర్ 15న అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని పిల్లల సృజనాత్మక, వినూత్న ఆవిష్కరణల దినోత్సవంగా కేంద్రప్రభుత్వం నిర్వహిస్తోంది. ఆ రోజు ఈ అవార్డుల విజేతలను ప్రకటిస్తారు. అవార్డు పొందిన ప్రాజెక్టులు, ఆలోచనలు, ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుంది.

ఈ అవార్డుల లక్ష్యం...

ప్రతి విద్యార్థిలో సృజనాత్మకత దాగి ఉంటుంది. దీంతో వారు మౌలిక ప్రశ్నలు వేయడాన్ని ఎందుకు ఆపాలి? పాత ప్రాజెక్టుల ఆలోచనల్లో ఎందుకు ఉండాలి. వారిలో దాగి ఉన్న సృజనాత్మకను పెంచి సామాజిక నాయకులుగా ఎదిగేలా చేయాలి. వారి కుటుంబాలు, ఇరుగుపొరుగు, అలాగే సామాజికంగా వెనుకబడిన వారి సమస్యలను, నిత్యజీవిత సమస్యలను పరిష్కరించే ఆలోచనలను అభివృద్ధిచేయాలి. సంప్రదాయక విజ్ఞానాన్ని నేర్చుకునేందుకు ప్రోత్సాహం ఇవ్వాలి. ఈ లక్ష్యాలతోనే పోటీలు నిర్వహిస్తున్నారు.

సమాజంలో వివిధ వృత్తులవారు, ఇతరులు, తమ వినూ త్న యంత్రాలు, పరికరాలతో లేదా సృజనాత్మకతో రోజువారీ సమస్యలను ఎలా పరిష్కరిస్తారో విద్యార్థులు పరిశీలించేలా ప్రోత్సాహిస్తారు. నిత్యజీవితానికి సంబంధించి ఏ సమస్యనైనా సొంత ఆలోచన, ఆవిష్కరణ ద్వారా పరిష్కరించేలా వారిని సన్నద్ధం చేస్తారు.

పోటీలో పాల్గొనేందుకు అర్హులు

పోటీల్లో 12వ తరగతి విద్యాస్థాయి వరకు లేదా 17 ఏళ్ల వయసు గల బడిలోని విద్యార్థులు లేదా బడి వెలుపల పిల్లలు పాల్గొనే అవకాశం ఉంది. సైన్సు విద్యార్థులే కాకుండా అందరూ పాల్గొనవచ్చు. విద్యార్థులు వారి సొంత సృజనాత్మక ఆలోచనలను, ఆవిష్కరణలను పంపాలి. ఎంట్రీలను ఈ నెలాఖరులోగా అందజేయాలి. అన్ని విద్యాసంస్థల్లోని విద్యార్థులు పాల్గొనవచ్చు. ఒకరు ఎన్ని ఆలోచనలు, ఆవిష్కరణలనైనా పంపవచ్చు. బృందాలుగా కూడా సమర్పించవచ్చు. ఈ నెల 31వ తేదీలోపు గడువు పంపాలి. తర్వాత వచ్చే ఇంట్రీలను వచ్చే సంవత్సర పోటీలకు పరిగణనలోకి తీసుకుంటారు.

ఆన్‌లైన్ ఎంట్రీలు ఇలా...

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ ఎన్ఐఎఫ్.ఓఆర్‌జి.ఐఎన్ అనే వైబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి. కనిపించే ము ఖచిత్రంలో కిందభాగంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైట్ కాంపిటేషన్స్ అనే కాలం క్లిక్ చేయాలి. కనిపించే విండోలో సబ్‌మిట్ బటన్ క్లిక్ చేస్తే అక్కడ ఇగ్నైట్/ఇన్‌స్పైర్ మానక్ అనే ట్యాగ్‌ల్లో ఇగ్నైట్ క్లిక్ చేయాలి. అక్కడ వివరాలు, ఐడియా నమోదు చేయాలి. మీ ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాలు అప్‌లోడ్ చేయాలి. పక్కనే ఉన్న క్యాప్చా కోడ్ నమోదు చేసి సబ్‌మిట్ క్లిక్ చేయాలి. మరిన్ని వివ రాలకు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. 2008 నుంచి 2016 వరకూ అవార్డులు పొందిన వారి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు. దీని ద్వారా పోటీల్లో పాల్గొనే వారికి ఓ అవగాహన ఉంటుంది.



వైబ్‌సైట్ ముఖచిత్రం

ఏకోదంతుడికే.. జై

● పర్యావరణ పరిరక్షణ పాటిద్దాం ● ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో ముప్పు

ప్రత్యేకం చట్టం చేయాలంటున్న పర్యావరణవేత్తలు



తెనాలిలో ముస్తాబవుతున్న మహా గణపతి

గణేష్ చవతి సమీపిస్తుంది. ఇప్పటికే ఉత్సవ కమిటీల ఏర్పాటవుతున్నాయి.. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మనమందరం మట్టి గణేష్ విగ్రహాలనే ఉపయోగించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో అటు పర్యావరణానికి.. ఇటు జీవకోటి ఆరోగ్యాలకు హాని కలుగుతుంది. అందువల్ల 'ఏకో'దంతుడి పూజతోనే సకల ప్రాణులకు రక్షణ ఉంటుందని గుర్తించాలి. రంగుల, రసాయనాల హంగులు పక్కనపెట్టి ప్రకృతి హితమైన సహజ విగ్రహాలకే జై కొట్టాలి. మట్టి విగ్రహాలకే మొగ్గు చూపుదాం.. ఆ మేరకు కట్టుబడదాం.

గుంటూరు: ఏటా గణేష్ నవరాత్రి మహోత్సవాల సమయంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పీవోపీ) విగ్రహాలను వీడి ఏకో గణేష్‌లను పూజించండి అంటూ అధికార యంత్రాంగం మొక్కుబడి ప్రచారం చేస్తోంది. వాస్తవానికి గణేష్ నవరాత్రి మహోత్సవాలకు నెల రోజుల ముందే నిర్వాహక మండళ్లకు ఎకో గణేష్‌లను ఏర్పాటు చేయాలని అవగాహన కల్పించాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా అధికార యంత్రాంగం చేస్తున్న చర్యలు దాదాపుగా లేవని చెప్పక తప్పదు. రెవెన్యూ, పోలీసు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, దేవాదాయ శాఖలది ఇందులో కీలక పాత్ర కాగా, కనీసం ఆ శాఖల అధికారులు సైతం ఇటువంటి ప్రయత్నాలకు ఏ మాత్రం చొరవ తీసుకోకపోవడం వారికి వాతావరణ పరిరక్షణపై ఉన్న చిత్తశుద్ధిని చెప్పకనే చెబుతోంది.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో సమస్యలెన్నో

ప్రధానంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో నీటి కాలుష్యం చోటు చేసుకుంటోంది. ఈ విగ్రహాలను వాడే పై పొరల వల్ల నీటి కాలుష్యం చోటు చేసుకుంటుందని పర్యావరణ వేత్తలు వాపోతున్నారు. దీని వల్ల నదిలోని జల చరాలు తీవ్ర విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.

ప్రమాదకరం..

విఘ్నాలు తొలుగుతాయంటూ సంప్రదాయ పద్ధతిలో గణనాధులను కొలవడం మన ఆచారం. రంగులతో కూడిన విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేయడం వల్ల భక్తుని ఆనందంకోసం ఇతర జీవులకు హానికల్గించడం ఎంత వరకు సమంజసం. పర్యావరణ పరి రక్షణ భావితరాలకు వరం. మట్టి గణపతి విగ్రహాలు ప్రతిష్ఠించి పూజించడం వల్ల ప్రకృతి సహజత్వాన్ని కాపాడినవారిమవుతాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పీవోపీ), రంగులు వాడటం శ్రేయస్కరం కాదు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, పలురకాల రంగులతో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల జల కాలుష్యం ఏర్పడుతుంది. నీటిలో ఉండే కప్పలు, తాబేళ్లు, చేపలు, ఇతరత్రా జలచరాలకు ప్రాణహాని కల్గుతుంది. మంచి నీరు కూడ కలుషితం అవుతాయి. మట్టి విగ్రహాలు వాడటం వల్ల నీరు శుద్ధి జరుగుతుంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ , రంగులతో తయారైన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటిని శుద్ధి చేసే ప్లాంక్టన్ జీవులకు హానికల్గిస్తాయి. నీటిలో ఆక్సిజన్ శాతం తక్కువై జల చరాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. రంగుల్లో వాడే జిప్సం నీటిలో కరగని మలినాలను సృష్టిస్తుంది. ఐరన్ వల్ల నీటి ఆమ్లజనిలో మార్పులు వస్తాయి. అన్నిటికంటే మట్టి విగ్రహలే శ్రేయస్కరం.



తెలంగాణకు ఎగుమతవుతున్న మట్టి విగ్రహాలు



మట్టి విగ్రహాల తయారీలో తెనాలి ఐతానగర్ కళాకారులు

చట్టం చేస్తేనే రక్షణ...

పీవోపీని వినియోగించవద్దంటూ ప్రభుత్వం చట్టం చేస్తేనే పూర్తి స్థాయిలో విగ్రహాల తయారీని అడ్డుకునేందుకు వీలుంటుందని పలువురు పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు. కేవలం మౌఖిక ఆదేశాలతో ఈ చర్యలను పూర్తిస్థాయిలో అడ్డుకోవడం సాధ్యం కాదంటున్నారు. చట్టంను రూపొందిస్తే అమలు చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుంది కాబట్టి పీవోపీ విగ్రహాలకు చెక్ పెట్టేందుకు వీలుంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే తమిళనాడు, కర్ణాటక, గోవా రాష్ట్రాలు ఇదే బాటలో సాగుతున్నాయి.

- రంగు విగ్రహాల కంటే రేగడి మట్టితో చేసిన విగ్రహాలు చెరువుల్లో, నదుల్లో , కాలువల్లో నిమజ్జనం చేయడం వల్ల జీవకోటికి ఎలాంటి ముప్పు ఉండదు.
- ప్రకృతిపరంగా లభించే పువ్వులు, పత్రాలతో పూజలు చేయడం, మట్టి విగ్రహాలు నిమజ్జనం చేయడం జలావరణానికి ఎలాంటి నష్టం ఉండదు. అంతే కాదు క్రిమి కీటకాల సంహారణకు తోడ్పడుతుంది.
- ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలకు ఉపయోగించే రంగుల్లో జిప్సం, ఐరన్, హైడ్రోకార్బన్, సీసం, పాదరసం, జింకు, కాడ్మీయం వంటి రసాయనాలు స్వల్ప మోతాదులో ఉంటాయి.
- హైడ్రో కార్బన్ వల్ల జలచరాలకు హాని కల్గడమే కాకుండా ఆ నీటిని తాగిన వారికి కన్ను, చెవి, ముక్కు, గొంతు భాగాల్లో ప్రకోపాన్ని(ఇరిటేషన్) కల్గించడమే కాకుండా శ్వాస అవయాలకు క్యాన్సర్ సోకే అవకాశాలు లేకపోలేదు.
- కాడ్మీయం వల్ల మూత్రపిండాల్లో, కాలేయంలో సంచితమవుతుంది. ఫలితంగా మూత్రపిండాలు దెబ్బతినడం, రక్తపోటు రావడం జరుగుతుంది.
- సీసం సంబంధించిన లెడ్ క్లోరైడ్, బ్రోమైడ్ వల్ల ఎర్ర రక్తకణాలకు హాని చేసి రక్తహీనతకు కారణమవుతుంది.
- పాదరసం వల్ల నాడీమండలం దెబ్బతినడం, కళ్లు, కాలేయానికి హాని కల్గుతుంది.
- రంగులు ఎక్కువ ఆమ్లజని స్వభావం కల్గి నీటిలో కలవడం వల్ల చేపలు, ఇతర జీవులు చనిపోయే అవకాశం ఉంది.
- నూనెలు, ఫినాల్స్, ప్లాస్టిక్ వస్తువులు, లోహసంబంధమైన కాలుష్యాలు విచ్ఛిన్నం కాకుండా నీటిలో పేరుకు పోతాయి.
- విషపూరిత రంగులు నీటిలో కలవడం ద్వార జలజీవుల్లో చర్మ, ఇతరాత్ర వ్యాధులతో పాటు ఆ నీరు తాగిన వారికి క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధి సోకే అవకాశం ఉంది.



రాజస్థాన్‌లో విలేజ్‌మాల్‌గా మారిన రేషన్ షాపు

ఇక విలేజ్ మాల్స్!

● రేషన్‌షాపుల మార్పునకు సన్నాహాలు
● షాపు కొలతలు కోరిన జిల్లా యంత్రాంగం
● దసరా నుంచి అమలు చేసే అవకాశం
● నిత్యావసర సరుకులు అందుబాటులోకి...

రాజస్థాన్ రాష్ట్రంలో విజయవంతంగా నడుస్తున్న విలేజ్ మాల్స్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలుచేసేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద రేషన్‌షాపులను విలేజ్‌మాల్స్‌గా మారుస్తారు. అక్కడ అన్ని రకాల నిత్యావసర సరుకులు ప్రజలకు లభ్యమయ్యేలా చూస్తారు. రిటైల్ మార్కెట్‌లో కంటే చవకగానే సరుకులు అందుబాటులో ఉంచడం ద్వారా ఇవి ప్రజలకు చేరవయ్యేలా చే స్తారు. జిల్లావ్యాప్తంగా షాపుల కొలతల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఒక నమూనా రూపంలో నివేదించాలని తహసీల్దార్లకు జిల్లా యంత్రాంగం నుంచి ఆదేశాలు అందాయి. దసరా పర్వదినం రోజు నుంచే విలేజ్ మాల్ స్కీం అమలులోకి రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి, గుంటూరు: రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసే సరుకుల సంఖ్య వేర్వేరు కారణాలతో తగ్గిపోయింది. గతంలో బియ్యం, పంచదార, కందిపప్పు, గోధుమలు, గోధుమ పిండి, పామాయిల్ వంటి సరుకులు పంపిణీచేసేవారు. ఇటీవల కాలంలో ఆయా సరుకుల పంపిణీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలిపేశాయి. ప్రస్తుతం బియ్యం మాత్రమే రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నారు. అంత్యోదయ అన్నయోజన కార్డుదారులకు మాత్రం బియ్యంతో పాటు పంచదార సరఫరా చేస్తున్నారు. జిల్లాలో 14.57 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయి. వీరికి 2,741 రేషన్‌షాపుల ద్వారా బియ్యం సరఫరా చేస్తున్నారు.

గతంలో పలు రకాల సరుకులు పంపిణీ చేయడం వల్ల రేషన్ డీలర్లకు ఒక మోస్తరుగా ఆదాయం సమకూరేది. సరుకులు తగ్గిపోవడంతో ఆదాయం పూర్తిగా పడిపోయింది. క్వింటాల్ బియ్యం పంపిణీ చేస్తే డీలర్‌కు రూ. 70 కమీషన్ ముడుతుంది. గరిష్ఠంగా 100 క్వింటాళ్లకు మించి డీలర్లు పంపిణీచేయలేని పరిస్థితి. దీని వల్ల వారికి నెలకు రూ. 7 వేలకు మించి ఆదాయం రావడం లేదు. రేషన్ షాపు అద్దె, విద్యుత్ బిల్లులకు రూ. 4 వేలకు పైగా ఖర్చు అవుతోందని, తామెలా బతకాలంటూ రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం డీలర్ల ఆదాయాన్ని పెంచేందుకు రేషన్ షాపులను విలేజ్‌మాల్స్‌గా మార్పుచేయాలని నిర్ణయించింది. ప్రజలు నిత్యావసరంగా వినియోగించే పామాయిల్, కందిపప్పు, ఉప్పు, కారం, సబ్బులు, గోధుమ పిండి, పేస్టులు, షాంపూలు, సర్ఫుపౌడర్ వంటివి సప్లయర్ల ద్వారా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ సమకూర్చుకొని వాటిని డీలర్లకు అందజేస్తుంది. వాటిని విక్రయించడం ద్వారా డీలర్ల ఆదాయం పెరుగుతుంది. అంతేకాకుండా వేకువజామున మొదలుకొని రాత్రి వరకు రేషన్‌షాపు తెరిచే ఉంటుంది. దీని వల్ల తాము సరుకులకు వెళ్లిన సమయంలో షాపు మూసి ఉంది అన్న సమస్య ఉత్పన్నం కాదు. విలేజ్ మాల్స్ కార్యక్రమంపై జిల్లా సరఫరాల అధికారి ఈ.చిట్టిబా బును వివరణ కోరగా నిత్యావసర సరుకులను కార్పొరేషన్‌కు సర ఫరా చేసేందుకు సప్లయర్ల ఎంపిక జరుగుతోందని తెలిపారు. రాజస్థాన్‌లో అమలవుతున్న ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే ప్రజాప్రతి నిధులు, అధికారులు అధ్యయనం చేశారు. ఈ నేపథ్యంలో విజయదశమి నుంచి జిల్లాలో అమలు చేయొచ్చని వెల్లడించారు.




ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయురాలు

రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

గుంటూరు(విద్య): ప్రాథమిక స్థాయినుంచే విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని విజ్ఞాన్ లిటిల్స్ ప్రిన్సిపల్ సి.నిర్మల అన్నారు. బృందావన్‌గార్డెన్స్‌లోని పాఠశాలలో మంగళవారం ట్రాఫిక్ నిబంధనలపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ట్రాఫిక్‌రూల్స్ తెలుసుకుంటే రోడ్డుప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. విద్యార్థి దశలోనే ఆయా విషయాలు తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రదర్శనలో విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్, సూచీల గురించి ఉపాధ్యాయులు వివరించారు.

రైతు సమస్యలపై అధ్యయనం చేయాలి

● రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచిలి

బ్రాడీపేట: రైతుల సమస్యలపై ఆర్థికవేత్తలు అధ్యయనం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజీ అన్నారు. అవగాహన కార్యాలయంలో సంస్థ నిర్వహించిన సభలో ఆర్థిక వేత్తలు డాక్టర్ ఎ.రాజశేఖర్, డాక్టర్ జి.సుధాకర్‌కు పదవీ విరమణ అభినందన సభ జరిగింది. సంస్థ కార్యదర్శి శివరామిరెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు విశ్రాంత అర్థశాస్త్ర శాఖోపన్యాసకులు డాక్టర్ ప్రసాద్ అధ్యక్షత వహించగా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ కెఎస్ లక్ష్మణరావు, విజ్ఞాన్ వర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.లీలామోహన్, ఏఎన్‌యూ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సి.సుబ్బారాయుడు, అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శివశంకర్, డాక్టర్ కోటేశ్వరరావు, శివరామకృష్ణయ్య, సుబ్బారెడ్డి ప్రసంగించారు. అనంతరం డాక్టర్‌రాజశేఖర్, సుధాకర్‌లను ఘనంగా సత్కరించారు.


పదవీ విరమణ చేసిన డాక్టర్ ఎ.రాజశేఖర్, డాక్టర్ జి.సుధాకర్‌ను సన్మానిస్తున్న అవగాహన సంస్థ సభ్యులు


ఎల్‌వీఆర్ అండ్ సన్స్ క్లబ్ కార్యదర్శిగా ఎన్నికైన టీడీపీ సీనియర్ నాయకుడు కోవెలమూడి రవీంద్రకు పుష్పగుచ్ఛాలు అందజేసి పార్టీ నాయకులు సుకవాసి శ్రీనివాస్, కసుకుర్తి హన్మంతరావు, మన్నవ కోటేశ్వరరావు, చింతకాయల రామారావు తదితరులు అభినందనలు తెలిపారు.

- గుంటూరు

స్ట్రీట్ వెండర్స్ సర్వే పూర్తి చేయాలి

అధికారులకు కమిషనర్ అనురాధ ఆదేశం

గుంటూరు (కార్పొరేషన్): స్ట్రీట్ వెండర్స్ సర్వే గతంలో పూర్తి చేశామని, అయితే కొంతమందికి ఐడి కార్డులు మంజూరు చేశామని గత సర్వే ఆధారంగా పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలని కన్సల్టెంట్ ప్రతినిధులను కమిషనర్ చల్లా అనురాధ ఆదేశించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశ మందిరంలో మంగళవారం వెండింగ్ కమిటీ మెంబర్స్, రెడ్డి ఫౌండేషన్ టీం, కార్డ్స్ సంస్థ మెంబర్స్, పట్టణ ప్రణాళికాధికారులు, పోలీస్, మెప్మా సిబ్బంది, సీవోలతో వీధి వ్యాపారులపై సర్వేపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డాక్టర్ రెడ్డి ఫౌండేషన్, స్ట్రీట్ వెండర్స్ ప్రెసిడెంట్, కమిటీ మెంబర్స్, కార్డ్స్ సంస్థ ప్రతినిధుల నుంచి సర్వేపై వారి అభిప్రాయాలను, వారి సూచనలను అడిగి తెలుసుకున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, జోన్స్‌ను ఫైనల్ చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. స్ట్రీట్ వెండర్ కమిటీ ప్రెసిడెంట్ నరసింహరావు మాట్లాడుతూ గతంలో సర్వే సక్రమంగా జరగలేదని, స్ట్రీట్ వెండర్స్ సర్వే వలన ఎటువంటి ప్రయోజనంకలగలేదని కావున సర్వే పక్కాగా మరలా నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ రామచంద్రారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఎం.ఏసుదాసు, డాక్టర్స్ రెడ్డి ఫౌండేషన్ టీం లీడర్ మధుసూదనరావు, టీంమెంబర్స్, టౌన్ వెండింగ్ కమిటీ సెక్రటరీ ఎస్కే బాబు, టూటౌన్ ట్రాఫిక్ పోలీస్ కృష్ణయ్య, డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ సురేఖ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈమని హనుమంతరావు

స.హ. చట్టంపై అవగాహన అవసరం

గుంటూరు(విద్య): పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కుచట్టం ఉపయోగపడుతుందని ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షుడు ఈమని హనుమంతరావు అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో సమాచార హక్కుచట్టంపై విద్యార్థినులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనేక వివక్షలకు గురిఅవుతున్న మహిళలు దీనిని సమర్థంగా ఉపయోగించుకుని ప్రభుత్వం తమకు కల్పిస్తున్న హక్కుల గురించి తెలుసుకోవచ్చునని తెలిపారు. ఏ శాఖలో జరిగే కార్యకలాపాలపైన అయినా సమాచారం తెలుసుకోవచ్చునన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, వాటిలోనిలోపాలు ఈ చట్టం ద్వారా వెలికితీయవచ్చునని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ శశిబాల మాట్లాడుతూ పారదర్శకత పాలన కోసం ప్రతి ఒక్కరూ దానిని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టీఐ గౌరవ అధ్యక్షులు వాకా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కారంపూడి ఆనంద్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పుల్లారెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

గుంటూరు: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం నగరంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అరండల్‌పేటలోని వేద సీడ్స్ కార్యాలయంలో హెచ్‌ఆర్ మేనేజర్ తోట రంగారావు ఆ సంస్థ సిబ్బందితో కలిసి కేక్‌ను కట్ చేశారు. చిరంజీవిని ఆదర్శంగా తీసుకొని యువత కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఇక్కుర్తి వెంకటేష్, దొడ్డి మురళీ, ఆళ్ళ భాస్కరరావు, జాగు కృష్ణకిషోర్, రఫి, ధర్మ, భవాని, రవితేజ తదితరులున్నారు.

● బాజీ బాషా మిత్ర మండలి ఆధ్వర్యంలో టీజేపీఎస్ కళాశాల ఎదుట చిరంజీవి జన్మదిన వేడుకలు జరిగాయి.


వేద సీడ్స్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తోన్న రంగారావు తదితరులు

పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త సవరం రోహిత్ హాజరై కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

కేంద్ర మంత్రి నడ్డాను కలిసిన కాటూరి

గుంటూరు (సాంస్కృతికం): అతిథి గృహంలో మంగళశారం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీనడ్డాను గుంటూరు జిల్లా సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కాటూరి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

ఆరోగ్య యజ్ఞానికి అందరూ సహకరించాలి

ఆంధ్రజ్యోతి - గుంటూరు: వివిధ హెల్త్‌స్కీంల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేస్తోన్న ఆరోగ్య యజ్ఞానికి జిల్లాలో ప్రతీ ఒక్కరు సహకరించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజామాష్టారు తెలిపారు. టీడీపీ 113వ బ్యాచ్ నాయకత్వ శిక్షణ శిబిరంలో మంగళవారం ప్రకాశం జిల్లా కందుకూరులో గుంటూరు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజామాష్టారు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ వైద్య సేవ ద్వారా దాదాపు 1,040కి పైగా చికిత్సలను అందిస్తున్నదని తెలిపారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ గెలుపు తథ్యం

గుంటూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించటం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిలారి వెంకట రోశయ్య తెలిపారు. అరండల్‌పేటలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తెలుగుదేశం పార్టీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేశారన్నారు. గత ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ప్రజల్ని మోసగించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఉప ఎన్నికల్లోనూ ప్రజల్ని మభ్య పెట్టేందుకు ప్రయత్నం చేయడం దారుణమన్నారు. నంద్యాల ఎన్నికల్లో టీడీపీకి బీజేపీ మద్దతు పలకకపోవటం టీడీపీ సిగ్గుమాలిన రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బోండా ఉమా మహిళా ఎమ్మెల్యే రోజాను దూషిస్తూ మాట్లాడటం హేయమన్నారు. నంద్యాలలో వైసీపీని గెలిపించి ప్రజలు టీడీపీ అధికార మదానికి గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జడ్పీటీసీ కోటేశ్వరరావు, నాయకులు అంగడి శ్రీనివాసరావు, అశోక్ తదితరులున్నారు.

మట్టి విగ్రహాలనే వాడదాం

గుంటూరు: వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పని సరిగా మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలనే వాడాలని పారిశ్రామికవేత్త మాణిక్యవేల్ తెలిపారు. మంగళవారం బ్రాడీపేటలోని మాజేటి గురవయ్య స్కూల్‌లో మట్టి గణపతి ప్రతిమలను విద్యార్థులకు జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా, నగర అధ్యక్షులు ఈడే మురళీకృష్ణ, కన్నా మాస్టారు, కుమ్మర క్రాంతికుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ -	కార్యాలయం
బ్రాడీపేట	9440812287	- 2221760
గుజ్జనగుండ్ల	9440812288	- 2231151
కృష్ణనగర్	9440812291	- 2256506
గోరంట్ల	9440812290	- 2331200
వికాస్‌నగర్	8330938792	- 2221151
నగరంపాలెం	9440812289	- 2235447
చుట్టుగుంట	7382623147	- 2254065
నల్లచెరువు	9440812283	- 2324708

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	: 98854 98345
ఎన్టీఆర్ ట్రస్ట్	: 2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	: 92464 48899
లయన్స్ విజన్	: 98859 09188
సెయింట్ జోసఫ్స్	: 2322700
పద్మావతిహాస్పిటల్	: 93941 10333

రైల్వే సమాచారం

● ఎంక్వైరీ : 139
టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

ఫైర్ స్టేషన్

● పశ్చిమ:
వినయ్‌కుమార్(ఎస్‌ఐ) - 9963731643
తూర్పు:
రామకృష్ణ (ఎస్‌ఐ) - 9963731857

సినీ రంగంలో చెరగని ముద్ర 'చిరంజీవి'

● పాతగుంటూరులో ఘనంగా జన్మదిన వేడుకలు



బర్త్‌డే కేక్ కట్ చేస్తోన్న ఆంజనేయులు

గుంటూరు: తన అద్భుత నటనతో మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో చెరగని ముద్ర వేసుకున్నారని పద్మభూషణ్ చిరంజీవి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు తోట ఆంజనేయులు అన్నారు. పాతగుంటూరు రంగా బొమ్మ సెంటర్‌లో కేంద్ర మాజీ మంత్రి, పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎటువంటి గాడ్ ఫాదర్‌లు లేకున్నా సినీ రంగంలో నెంబర్‌వన్ స్థానానికి ఎదిగిని చిరంజీవి జీవితం ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో కోటా వీరయ్య, అన్నం వెంకటరావు, పెల్లూరి వాసు, దాసరి రామకృష్ణ, పూల నాగరాజు, జడ సురేష్, గంగాధర్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

● పాతగుంటూరులో కాపు యువత ఆధ్వర్యంలో జరిగిన చిరంజీవి జన్మదిన వేడుకల్లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కిలారి వెంకట రోశయ్య ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. తన అద్భుతమైన నటనతో ప్రజల్లో చిరంజీవి శాశ్విత స్థానం సంపాదించుకున్నారన్నారు. కార్యక్రమంలో అభిమానులు ఐలా శ్రీనివాసరావు, యిర్రి సాయి, బం డి దుర్గా ప్రసాద్, మస్తాన్, కనకారావు, కిరణ్, మధు, దాసరి అశోక్, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ఎన్నికలో వైసీపీ గెలుపు తథ్యం

● టీడీపీవి దిగజారుడు రాజకీయాలు ● వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రోశయ్య



సమావేశంలో మాట్లాడుతున్న రోశయ్య

గుంటూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించటం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిలారి వెంకట రోశయ్య ధీమా వ్యక్తం చేశారు. అరండల్‌పేటలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తెలుగుదేశం పార్టీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నంద్యాల ఎన్నికల్లో టీడీపీకి బీజేపీ మద్దతు పలకకపోవటం టీడీపీ సిగ్గుమాలిన రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బోండా ఉమా ఎమ్మెల్యే రోజాను దూషిస్తూ మాట్లాడటం హేయమన్నారు. నంద్యాలలో వైసీపీని గెలిపించి ప్రజలు టీడీపీకి గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోటేశ్వరరావు, నాయకులు అంగడి శ్రీనివాసరావు, అశోక్ పాల్గొన్నారు.

స.హ.చట్టంపై విద్యార్థినులకు అవగాహన ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతరావు

గుంటూరు(విద్య): పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కుచట్టం ఉపయోగపడుతుందని, దీనిపై విద్యార్థినులకు అవగాహన ఉండాలని ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షుడు ఈమని హనుమంతరావు అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సమాచార హక్కుచట్టంపై విద్యార్థినులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనేక వివక్షలకు గురవుతున్న మహిళలు దీనిని సమర్థవంతంగా ఉపయోగించుకుని ప్రభుత్వం తమకు కల్పిస్తున్న హక్కుల గురించి తెలుసుకోవచ్చునని వెల్లడించారు. వివిధ శాఖల కార్యకలాపాలను తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, లోపాలు ఈ చట్టం ద్వారా వెలికితీయవచ్చునని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ శశిబాల మాట్లాడుతూ పారదర్శక పాలన కోసం ప్రతి ఒక్కరూ స.హ.చట్టాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టీఐ గౌరవాధ్యక్షుడు వాకా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కారంపూడి ఆనంద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పుల్లారెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల సర్వే పది రోజుల్లో పూర్తి చేయాలి

● అధికారులను ఆదేశించిన కమిషనర్ అనురాధ



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అనూరాధ

గుంటూరు (కార్పొరేషన్): వీధుల్లో వ్యాపారం చేసే వారి సర్వేను పది రోజుల్లో పూర్తి చేయాలని కమిషనర్ చల్లా అనురాధ కన్సల్టెంట్ ప్రతినిధులను మంగళవారం ఆదేశించారు. గతంలో కొంతమేర సర్వే జరిగిందని, కొందరికి ఐడీ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. కౌన్సిల్ సమావేశ మందిరంలో మంగళవారం వెండింగ్ కమిటీ మెంబర్స్, రెడ్డి ఫౌండేషన్ టీం, కార్డ్స్ సంస్థ సభ్యులు, పట్టణ ప్రణాళికాధికారులు, పోలీస్, మెప్మా సిబ్బంది, సీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు హైదరాబాద్‌లో వీధి వ్యాపారులను గుర్తించిన తీరు, వారికి కల్పించిన సౌకర్యాలు, వారి అభివృద్ధికి ఏర్పాటు చేసిన కమిటీలు, సాధించిన వృద్ధి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. గుంటూరులో స్ట్రీట్ వెండర్స్ గుర్తింపు, ఐడీ కార్డుల ఏర్పాటు, బ్యాంకు అకౌంట్స్, ఆర్థిక సహకారం తదితర అంశాలపై జీఎంసీ తరపున ప్రత్యేక సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కమిషనర్ అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గతంలో స్ట్రీట్ వెండర్స్‌పై సర్వే నిర్వహంచామని, మూడువేల మందికి స్ట్రీట్ వెండర్స్ వివరాలను సేకరించటం జరిగిందని, వారిలో 417 మందికి ఐడెంటిటీ కార్డులను మంజూరు చేసి కంప్యూటరీకరించడం జరిగిందని తెలిపారు. అలాగే నగరంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, వివిధ జోన్స్‌ను ఫైనల్ చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పూర్తయిన సర్వే, జోన్ల వివరాలతో మరలా వెండింగ్ కమిటీ వారితో పునః సమీక్షించనున్నట్లు తెలిపారు స్ట్రీట్ వెండర్ కమిటీ ప్రెసిడెంట్ నరసింహారావు మాట్లాడుతూ గతంలో నగరపాలక సంస్థ సర్వే నిర్వహించారని, సర్వే సక్రమంగా జరగలేదని, పక్కాగా సర్వే మరలా నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ రామచంద్రారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఎం.ఏసుదాసు, డాక్టర్స్ రెడ్డి ఫౌండేషన్ టీం లీడర్ మధుసూదనరావు, టీం సభ్యులు, టౌన్ వెడింగ్ కమిటీ సెక్రటరీ ఎస్‌కే బాబు, టూటౌన్ ట్రాఫిక్ పోలీస్ కృష్ణయ్య, డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై అధ్యయనం చేయాలి

● రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజీ



రాజశేఖర్, సుధాకర్‌లను సన్మానిస్తున్న శివాజీ, అవగాహన సంస్థ సభ్యులు

బ్రాడీపేట: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్థిక వేత్తలు అధ్యయనం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజీ అన్నారు. అవగాహన కార్యాలయంలో అవగాహన సంస్థ నిర్వహించిన సభలో ఆర్థిక వేత్తలు డాక్టర్ ఎ.రాజశేఖర్, డాక్టర్ జి.సుధాకర్‌ల పదవీ విరమణ సందర్భంగా అభినందన సభ జరిగింది. సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో విశ్రాంత అర్థశాస్త్ర శాఖోపన్యాసకులు డాక్టర్ ఎల్ఎస్ఎన్ ప్రసాద్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ రైతులు అధిక సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకుంటున్న తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నమోదయిందన్నారు. రైతుల రుణాలు, విత్తనాలు, గిట్టుబాటు ధరలు తదితర అంశాలపై రాజశేఖర్, సుధాకర్ లాంటి ఆర్థిక వేత్తలు ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు తెలియని పరిస్థితిని పాలకులు కల్పిస్తున్నారని, వాస్తవాలు అంకెలతో సహా తెలియజేయాల్సిన బాధ్యత మేధావులపై ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఎ.రాజశేఖర్, డాక్టర్ సుధాకర్‌లు సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులని కొనియాడారు. కార్యక్రమంలో విజ్ఞాన్ వర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.లీలామోహన్, నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సి.సుబ్బారాయుడు, అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శివశంకర్, డాక్టర్ కోటేశ్వరరావు, శివరామకృష్ణయ్య, సుబ్బారెడ్డి తదితరులు ప్రసంగించారు. అనంతరం డాక్టర్ రాజశేఖర్, సుధాకర్‌లను అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.

'ఆరోగ్య యజ్ఞానికి సహకరించాలి'

ఆంధ్రజ్యోతి, గుంటూరు: వివిధ హెల్త్‌స్కీంల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేస్తోన్న ఆరోగ్య యజ్ఞానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజామాష్టారు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రకాశం జిల్లా కందుకూరులో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజామాష్టారు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ వైద్య సేవ ద్వారా దాదాపు 1,040కి పైగా చికిత్సలను అందిస్తోందని, వైద్య సేవ పరిధిలోకి రాని వారు సంవత్సరానికి రూ.1,200 చెల్లించి రూ. 2 లక్షల ఆరోగ్య బీమా పొందవచ్చన్నారు. చంద్రన్న సంచార వైద్యశాలల ద్వారా 76 అధునాతన అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి గ్రామాలకు పంపడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో శిక్షకులు పాపారావు, జై చైతన్య, కృష్ణభరత్, కాకర్ల మల్లికార్జున్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ -	కార్యాలయం
పొన్నూరురోడ్డు	9490618805	2119346
లిబర్టీ ఏరియా	9440812284	2221810
బస్టాండ్‌ఏరియా	9440812285	2224414
నెహ్రూనగర్	9440812292	2221760

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	98854 98345
ఎన్టీఆర్ ట్రస్ట్	2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	92464 48899
లయన్స్ విజన్	98859 09188
సెయింట్ జోసఫ్స్	2322700
పద్మావతి హాస్పిటల్	93941 10333

ఫైర్ స్టేషన్

● తూర్పు:
రామకృష్ణ (ఎస్ఐ) - 9963731857
పశ్చిమ:
వినయ్‌కుమార్(ఎస్ఐ) - 9963731643

రైల్వే సమాచారం

● ఎంక్వైరీ : 139
టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

నీట్ కౌన్సెలింగ్‌లో ఏపీ విద్యార్థులకు అన్యాయం

కేంద్ర మంత్రి నడ్డాకు మెడికోల ఫిర్యాదు

గుంటూరు (మెడికల్): జాతీయ స్థాయిలో జరుగుతున్న నీట్ కౌన్సెలింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైద్య విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, తమకు న్యాయం చేయాలని గుంటూరు వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం జింకానా ఆడిటోరియంలో మెడికోలు ఈ మేరకు కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. నీట్ కౌన్సెలింగ్‌లో జాతీయ స్థాయి వైద్య సంస్థల్లో, డీమ్డ్ మెడికల్ యూనివర్శిటీల్లో ప్రవేశం కల్పించకుండా ఏపీ వైద్య విద్యార్థులపై అనర్హత విధించినట్లు వారు వివరించారు. దీని వల్ల ఇప్పటికే ముగిసిన తొలి విడత కౌన్సెలింగ్‌లో ఏపీకి చెందిన 70 మంది ప్రతిభ గల వైద్య విద్యార్థులు నష్టపోయినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 371 డీ ప్రకారం ప్రతిభ గల విద్యార్థులకు దేశంలో ఏ వైద్య సంస్థలోనైనా ప్రవేశం పొందే అధికారం ఉందని, దీనికి విరుద్ధంగా నీట్ కౌన్సెలింగ్‌లో మాత్రం ఏపీ విద్యార్థులపై అనర్హత వేటు వేస్తున్నట్లు వారు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తానని కేంద్ర మంత్రి నడ్డా విద్యార్థులకు హామీ ఇచ్చారు.



కేంద్ర మంత్రి నడ్డాకు వినతిపత్రం అందజేస్తున్న వైద్య విద్యార్థులు

కార్పొరేషన్ హెల్ప్ లైన్			
అదనప్రకమిషనర్(రెవెన్యూ, ఎడ్యుకేషన్)	9849908386	ఎంహెచ్‌వో -2(పశ్చిమ)....	9177001865
డిప్యూటీ కమిషనర్(శానిటేషన్, ఉపాసెల్)....	9849908364	బయాలజిస్ట్-	9849908366
సూపరింటెండెంట్ ఇంజనీర్	9849908400	మేనేజర్ -	9849908374
సిటీ ప్లానర్	9959666914	ఫిర్యాదుల విభాగం -	
ఎంహెచ్‌వో-1(తూర్పు)	9849908398		0863 -2345103

బస్టాండ్‌లో బ్రెయిలీ లిపి బోర్డులు

● అంధులకు ప్రయోజనకరం ● ఏఎన్‌యూ విద్యార్థుల చొరవ



బస్టాండ్‌లో బ్రెయిలీ లిపి బోర్డులు ఏర్పాటుచేసిన విద్యార్థులను అభినందిస్తున్న ఆర్ఎం

గుంటూరు: ఎన్టీఆర్ బస్టాండ్‌లో అంధుల కోసం బ్రెయిలీ లిపి బోర్డులు అందుబాటులోకి వచ్చాయి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆర్కిటెక్చర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు చొరవ తీసుకుని బ్రెయిలీ లిపి బోర్డులు ఏర్పాటుచేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. నిత్యం వేలాది మందితో రద్దీగా ఉండే ఎన్టీఆర్ బస్టాండ్‌లో అంధులు ఎటు వైపునకు చేరుకోవాలన్నా ఇబ్బందులు పడాల్సిందే. వారి వెంట వచ్చిన సహాయకులు లేదా ఎదుటివారి సహాయంతో వారు రాకపోకలు సాగించాల్సిందే. బ్రెయిలీ లిపిలో చదువుకున్న అంధులకు ఈ తరహా బోర్డులో ఉపయోగపడనున్నాయి. ఏఎన్‌యూకు చెందిన విద్యార్థులు మహేష్, లక్ష్మీనారాయణ, సూర్య, ప్రదీప్ మొత్తం 13మంది విద్యార్థులు బ్రెయిలీ లిపి బోర్డుల ఏర్పాటుకు కృషిచేశారు. ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లో లిపి బోర్డుల సహాయంతో బోర్డులు తయారుచేసి ఎన్టీఆర్ బస్టాండ్‌లో గోడలకు ఏర్పాటుచేశారు. ఆయా బోర్డుల సహాయంతో ఏ ప్లాట్ ఫామ్‌నకు ఎటు వైపునకు వెళ్లాలి, టాయ్‌లెట్‌కు మార్గాలు, బయటకు వెళ్లాల్సిన మార్గాలు వంటివి బ్రెయిలీ లిపిలో ఏర్పాటు చేశారు. తద్వారా అంధులు సులువుగా మార్గాలను చేరుకోనేలా బోర్డులు ఏర్పాటు చేశారు.

మూడు రోజులుగా గుంటూరు బస్టాండ్‌లో ఆయా బోర్డులను అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎంలు వాణిశ్రీ, వెంకటేశ్వరరావు, బస్టాండ్ ఏటీఎం వీవీ సుబ్బారావు, కమర్షియల్ ఏటీఎం రమేష్‌బాబు, విద్యార్థులు ఉన్నారు.

తులసి సీడ్స్ కార్యాలయంలో చిరంజీవి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి అభిమానులకు తినిపిస్తోన్న తులసి రామచంద్రప్రభు, యోగీష్ చంద్ర తదితరులు

గుంటూరు: కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు అరండల్‌పేటలోని తులసి సీడ్స్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి గ్రూపు సంస్థల చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు కేక్‌ను కట్ చేశారు. సినిమా రంగంలో స్వయంకృషితో మెగాస్టార్‌గా రాణించిన చిరంజీవి యువతకు ఆదర్శనీయులన్నారు. అనేక చిత్రాలతో ప్రజల హృదయాల్లో పదిలమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు. సినిమా రంగంలోనే కాకుండా చిరంజీవి చారిటబుల్ ట్రస్టు ద్వారా నేత్రదానం, రక్తదానం కార్యక్రమాలను ప్రోత్సహించారన్నారు. తొమ్మిదేళ్ల విరామం తరువాత కూడా చిరంజీవి నటించిన ఖైదీ నెంబరు 150 చిత్రం ఘన విజయం సాధించటం ఆయన అభిమానులకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో తులసి సీడ్స్ మేనేజింగ్ డైరక్టర్ తులసి యోగీష్‌చంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ తులసి కృష్ణ చైతన్య, జోనల్ మేనేజర్ రఫి, కె.వెంకటేశ్వర్లు, పాలడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్యవిద్యకు పెరిగిన ప్రాధాన్యం: కేంద్రమంత్రి నడ్డా



గుంటూరు (మెడికల్): దేశవ్యాప్తంగా దంత వైద్య కోర్సులకు ప్రాధాన్యం పెరుగుతున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. గుంటూరు రూరల్ మండలం పొత్తూరులోని కేర్ దంత వైద్య కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. కళాశాలలో నూతనంగా నిర్మించిన అబ్దుల్ కలాం గ్రంథాలయాన్ని కేంద్ర మంత్రి ప్రారంభించారు. నూతనంగా నిర్మించ తలపెట్టిన ఆడిటోరియం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. వ్యయ ప్రయాసలు కోర్చి దంత వైద్య కళాశాలను అందుబాట్లోకి తెచ్చిన పాలక మండలి చైర్మన్, కరస్పాండెంట్ డాక్టర్ సయ్యద్ రసూల్‌ను నడ్డా అభినందించారు. త్వరలో ఎండీఎస్ పీజీ కోర్సులను కూడా ప్రారంభించేందుకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు, ఏపీ ఎంఎస్‌ఐడీసీ చైర్మన్ ఆర్.లక్ష్మీపతి, బీజేపీ నాయకులు జమ్ముల శ్యాంకిషోర్, డాక్టర్ సయ్యద్ రసూల్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నల్లూరి సుబ్బనాయుడు, డైరెక్టర్ సమీనా, విజయ భాస్కరరెడ్డి, ఇజ్రాయేల్, ఆలీ, దంత వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేటు సిటీబస్‌ల కార్మికులను ఆదుకోవాలి

మంత్రి అచ్చెన్నాయుడుకు హిదాయత్ వినతి



మంత్రి అచ్చెన్నాయుడుకు సిటీ బస్ కార్మికుల సమస్యలు చెబుతున్న ఎండీ హిదాయత్

గుంటూరు: నగరంలో ప్రైవేటు సిటీ బస్‌ల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎండీ హిదాయత్ రవాణా శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడును కోరారు. మంగళవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రిని కలిసిన హిదాయత్ నగరంలో సిటీ బస్‌ల కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నగరంలో 30 సంవత్సరాలుగా ప్రైవేటు సిటీ బస్సుల మీద డ్రైవర్లుగా, కండక్టర్లుగా, క్లీనర్లుగా, సూపర్‌వైజర్లుగా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్న 150 కుటుంబాలకు చెందిన 700 మంది కార్మికులు ఉన్నారని, ఇటీవల ఆర్టీసీ వారు నగరంలో ఆర్టీసీ బస్సులు నడపడంతో వీరు ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రైవేటు బస్సులను జాతీయం చేసుకుని, కార్మికులను ఆర్టీసీ ఒప్పంద కార్మికులుగా తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని హిదాయత్ కోరారు. స్పందించిన మంత్రి కార్మికులకు ఎటువంటి నష్టం జరుగకుండా త్వరలో తగు చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో గుంటూరు అంజుమన్ సంస్థ అధ్యక్షుడు మొహిద్దీన్, సిటీ బస్ కార్మికుల యూనియన్ నాయకులు బాబు, నరసింహారావు, అన్వర్, శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

కష్టించే తత్వమే విజయానికి తొలిమెట్టు : డాక్టర్ కార్తీక్

గుంటూరు (విద్య): కష్టించే తత్వమే విజయానికి తొలిమెట్టు.. విజయానికి దగ్గరి దారులు (షార్ట్‌కట్ మేథడ్స్) ఉండవు.. వాటిని అన్వేషించడం శుద్ధ దండగని స్టాన్‌ఫర్డ్ వర్సిటీలో ఆచార్యునిగా ఎంపికైన డాక్టర్ మిక్కినేని కార్తీక్ పేర్కొన్నారు. భాష్యం మెయిన్ క్యాంపస్‌లో మంగళవారం సాయంత్రం ఆయన విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. లక్ష్యసాధన కోసం నిరంతరం శక్తి వంచన లేకుండా శ్రమించాలని ఫలితం దానంతట అదే వస్తుందన్నారు. ప్రణాళిక, క్రమశిక్షణ, పట్టుదల విద్యార్థి దశలో ఎంతో ముఖ్యమని చెప్పారు. ఎంతసేపు చదివామని కాకుండా చదివినంత సేపు ఎంత అర్థం అయింది, ఎంత ఏకాగ్రతతో చదివాం అన్నదే ముఖ్యమని చెప్పారు. ప్రతి విద్యార్థిలో శక్తిసామర్థ్యాలు ఉంటాయని వాటిని



గుర్తించి సరైన దిశలో వినియోగించుకున్నప్పుడే అద్భుతాలు సృష్టించగలరని అన్నారు. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ డాక్టర్ కార్తీక్‌ను సత్కరించారు. కార్యక్రమంలో భాష్యం మెడిక్స్ ప్రిన్సిపల్ హరిబాబు, సీఈవో భాష్యం హనుమంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.